


నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.

# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 361 • పేజీలు : 12 • సోమవారం 23 సెప్టెంబరు 2024 • వెల : రూ. 5.00

Published from : Vijayawada| Visakhapatnam |Srikakulam | Rajahmundry|Kurnool|Guntur|Ongole| Nellore Tirupati


## 2025లో క్వాడ్ సదస్సుకు

# సిద్ధంగా భారత్



- బైడెన్‌తో భేటీ అయిన ప్రధాని మోదీ
- అత్యంత శక్తిగా మారిన భారత్: ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీస్
- అమెరికా-భారత్ మధ్య కీలక ఒప్పందం..
- అత్యాధునిక కిల్లర్ డ్రోన్ల సరఫరాకు డీల్..!
- సదస్సులో పాల్గొన్న ఆస్ట్రేలియా పీఎం, జపాన్ ప్రధానమంత్రి..
- న్యూయార్క్‌లోని యూఎ జనరల్ అసెంబ్లీలో ఫ్యూచర్ సదస్సులో కూడా పాల్గొన్న మోదీ
- భారత్‌లో పెట్టుబడుల అంశంపై జరిగిన చర్చ
- ప్రధాని హోదాలో తొమ్మిది సార్లు అమెరికా పర్యటన చేసిన ప్రధాని మోదీ





**న్యూయార్క్, సెప్టెంబరు 22:** భారత ప్రధాని నరేంద్ర మోదీ అమెరికాలో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. మూడు రోజుల పర్యటనలో భాగంగా మోదీ శనివారం తెల్లవారుజామున ఢిల్లీ నుంచి అమెరికాకు పయనమయ్యారు. ఇందులో భాగంగానే తొలి రోజు అమెరికా అధ్యక్షుడు బైడెన్‌తో భేటీ అయ్యారు మోదీ. రెండు దేశాల మధ్య సంబంధాలపై చర్చించారు. మరోవైపు రష్యా-ఉక్రెయిన్ యుద్ధం.. ఇజ్రాయిల్-గాజా యుద్ధంపై కూడా ఇరువురు నేతలు చర్చించారు. అలాగే విల్మింగ్టన్‌లో జరిగిన క్వాడ్ సదస్సుకు మోదీ హాజరయ్యారు. అమెరికా అధ్యక్షుడు బైడెన్‌తో పాటు ఆస్ట్రేలియా పీఎం, జపాన్ ప్రధానమంత్రి మిగతా 7లో

- ప్రమాదం నుంచి తిరుమల వేంకటేశ్వరస్వామే నన్ను కాపాడారు
- ఆగమ సలహాదారుల సూచన మేరకు శాంతి హోమం
- సోమవారం ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు శాంతి హోమం, పంచగవ్యప్రోక్షణ.
- సిట్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటాం
- సీఎం చంద్రబాబు

# పవిత్ర క్షేత్రం అపవిత్రం



**ఉండవల్లి,సెప్టెంబరు 22 (ఆంధ్రపత్రిక):** గత ఐదేళ్లలో వైకాపా నేతలు తిరుమలను రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చేశారని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఉండవల్లిలోని ఆయన నివాసంలో మీడియాతో మాట్లాడారు. "2004లో క్లైమోర్ మైన్స్ దాడి నుంచి తిరుమల వేంకటేశ్వరస్వామే నన్ను కాపాడారు. నాకు వ్యక్తిగతంగానూ తిరుమల శ్రీవారంటే చిన్నప్పటి నుంచి ఎంతో నమ్మకం. ప్రపంచ వ్యాప్తంగా తిరుమలకు ఎంతో విశిష్టత ఉంది. ఇప్పటి వరకు పాలకులెవ్వరూ తిరుమల పవిత్రతను దెబ్బతీసే సాహసం చేయలేదు. ఏడుకొండలను వైఎస్ఆర్.. రెండు కొండలు అంటేనే చాలా పోరాటం చేశా. ఎంతో పవిత్రమైన శ్రీవారి ప్రసాదంలో జంతుకొవ్వు వినియోగించారు. లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేసి మిగతా 7లో

# అనుర కుమార విజయం



7లో

- ప్రకటించిన ఎన్నికల కమిషన్
- ఉత్కంఠగా సాగిన ఓట్ల లెక్కింపు
- శ్రీలంక 9వ అధ్యక్షునిగా అనుర కుమార

## తప్పిన ముప్పు



దేశవ్యాప్తంగా రైళ్ల పేల్చివేతకు కుట్ర
మధ్యప్రదేశ్‌లోని రైల్ ట్రాక్‌పై 10 డిటనేటర్ల గుర్తింపు!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 22:** దేశవ్యాప్తంగా రైళ్ల పేల్చివేత కుట్ర మరోసారి బయటపడింది. మధ్యప్రదేశ్‌లోని సగ్‌పాటా రైల్వేస్టేషన్ దగ్గర ట్రాక్‌పై 10 డిటనేటర్లు లభించడం తీవ్ర కలకలం రేపింది. జమ్ము కశ్మీర్ నుంచి కర్నాటకకు వస్తున్న ఆర్మీ ట్రైన్‌కు పెను ముప్పు తప్పింది. ట్రాక్‌పై మిగతా 7లో

## ప్రధాని మోదీ నాపై కుట్ర పన్నారు

:ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్



**న్యూఢిల్లీ,సెప్టెంబరు 22:** తనను అవినీతిపరుడిగా నిరూపించుకునేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కుట్ర పన్నారని ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ మండిపడ్డారు. ఆదివారం ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో జరిగిన 'జంతాకీ అదాలత్' కార్యక్రమంలో కేజ్రీవాల్ పాల్గొని మాట్లాడారు. "ప్రధాని నరేంద్ర మోదీ మాపై కుట్ర పన్నారు. నన్ను, ఆప్ నేత మనీష్ సిసోడియా అవినీతిపరుడని నిరూపించేందుకు కుట్ర పన్నారు. ఆప్ ప్రతిష్టను దెబ్బతీసేందుకు ప్రయత్నించారు. ముఖ్యమంత్రి మిగతా 7లో

## శత్రుత్వాన్ని మేం కోరుకోవడం లేదు



**శ్రీనగర్,సెప్టెంబరు 22:** జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల తొలి దశ పోలింగ్ భారీ సంఖ్యలో ఓటర్లు పాల్గొనడంపై రక్షణశాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ ప్రశంసలు కురిపించారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత అక్కడ ప్రజాస్వామ్యం వర్ధిల్లడాన్ని చూసి పాకిస్థాన్కు కడుపు మండుతోందన్నారు. పూంచ్లో అసెంబ్లీ ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న ఆయన.. ఆర్టికల్ 370ను మళ్లీ పునరుద్ధరిస్తామని చెబుతూ ఎన్సీ, కాంగ్రెస్, పీడీపీలు తప్పుదోవపట్టిస్తున్నాయని విమర్శించారు. ఈ పార్టీలు పాకిస్థాన్‌కు వంతపాడటాన్ని మానుకోవాలన్నారు. "మొదటిదశ ఎన్నికల్లో 61 శాతానికిపైగా పోలింగ్ నమోదైంది. 30ఏళ్లలో ఇదే గరిష్ఠం. లోక్‌సభ ఎన్నికలతో మిగతా 7లో



వైఎస్ జగన్ ఇంటి ముందు

## బీజేవైఎం ఆందోళన

జగన్ ఇంటిని ముట్టడించేందుకు బీజేవైఎం నేతలు యత్నం
అదుపులోకి తీసుకున్న పోలీసులు

7లో

## తప్పు జరిగి ఉంటే క్షమించం

- పవన్‌కల్యాణ్‌ను కలిసి కల్తీ నెయ్యి అంశంపై చర్చించిన టీటీడీ ఈవో జె.శ్యామలరావు

7లో





## 26న జనసేనలో చేరిక

పవన్ కల్యాణ్‌కు తనపై మొదటి నుంచి మంచి అభిప్రాయం ఉంది
జనసేన బలోపేతానికి కృషి చేస్తా..
బాలినేని శ్రీనివాసరెడ్డి

7లో

## ప్రక్షాళన చేస్తేనే అతనికి ప్రశాంతం



- ఆతనొక జీనియస్!
- ఏ శాఖలో ఉంటే ఆ శాఖను దుమ్ము దులపడం అతనికి అలవాటు!
- టీటీడీ ప్రక్షాళన కోసమే వచ్చిన సిన్సియర్ ఐఏఎస్ ఆఫీసర్ శ్యామలరావు
- ఆలిండియాలో 34వ ర్యాంక్
- మొదటి నుంచి అతను ఫస్ట్ బెంచ్ స్టూడెంట్!

7లో

## చంద్రబాబు నిజాలు బయటపెట్టాలి

ప్రధానికి వైఎస్ జగన్ లేఖ

- (టీటీడీ) పవిత్రతను చంద్రబాబు పాడుచేస్తున్నారు
- రాష్ట్రంలో జరుగుతున్న దౌర్భాగ్య ఘటనలపై దృష్టి సారించాలి
- చంద్రబాబు మాటల వల్ల టీటీడీ ప్రతిష్ఠకు నష్టం
- చంద్రబాబు పచ్చి అబద్ధాలు ప్రచారం చేశారు
- ప్రధానికి లేఖలో విజ్ఞప్తి చేసిన వైఎస్ జగన్



**విజయవాడ,సెప్టెంబరు 22 (ఆంధ్రపత్రిక):** తిరుపతి లడ్డూ వివాదంపై దేశవ్యాప్తంగా దుమారం రేగుతోంది. లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిపారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరోపించారు. దీంతో పొలిటికల్ హాట్ స్పాట్ ఇప్పుడు లడ్డూపై రచ్చ పీక్స్‌కు వెళ్లింది. కల్తీ వివాదం మిగతా 7లో



## విజయం మాదే..

కశ్మీర్‌లో వేర్పాటువాదాన్ని అంతం చేసిన ఘనత మోదీ సర్కార్‌దే
కాంగ్రెస్ ప్రజల హక్కులను లాగేసుకుంది
ఆర్టికల్ 370ని వెనక్కి తీసుకురావాలని చూస్తున్నారు.
ఎన్నికల ర్యాలీలో అమిత్‌షా..

7లో

## మెగాస్టార్ చిరంజీవికి అరుదైన గౌరవం

- గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం
- తొలి నటుడిగా మెగాస్టార్ చిరంజీవి రికార్డ్
- 'పునాదిరాళ్లు' చిత్రంతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ
- 156 చిత్రాలు.. 537 పాటలు.. 24 వేల స్టెప్పులతో రికార్డు
- 9 ఫిలింఫేర్, 3 నంది అవార్డులతోపాటు ఎన్నో ప్రతిష్టాత్మక పురస్కారాలు




**హైదరాబాద్, సెప్టెంబరు 22 (ఆంధ్రపత్రిక):** నాలుగు దశాబ్దాలకుపైగా సినీ ప్రస్థానంలో కోట్లాది అభిమానులను సొంతం చేసుకున్నారు అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి. సినీ పరిశ్రమకు చేసిన సేవలకు గానూ ఇటీవల పద్మవిభూషణ్ అవార్డును సొంతం చేసుకున్న ఆయన తాజాగా మరో విశిష్ట గౌరవాన్ని అందుకున్నారు. గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డ్స్ చోటు దక్కించుకున్నారు. 156 చిత్రాలు.. 537 పాటలు.. 24 వేల స్టెప్పులతో మిగతా 7లో



మంచి చేయాలనే కూటమి

## తాపత్రయం

100 రోజుల పాలన చూసి పలువురు తెదేపాలో చేరికలు
వైకాపా ప్రభుత్వంలో స్థానిక సంస్థల నిధులు దారి మళ్లింపు
పురపాలకశాఖ మంత్రి నారాయణ

7లో

ఒరులేయని యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు

# అమ్మో! మోసగాళ్లు!

సైబర్ నేరాలకు,మోసాలకు అడ్డుఆపు లేకుండా పోతోంది. ప్రతిరోజూ కొత్త కొత్త రూపాలలో ఈ నేరాలు వెలుగుచూస్తున్నాయి. పోలీస్ డ్రెస్ వేసుకొని, పోలీస్టేషన్ ఆఫీస్ బ్యాంక్ గ్రౌండ్‌లో కూర్చొని పోలీసులమని చెబుతూ నేరగాళ్ళు అమాయకులతో ఆడుకుంటున్నారు. మీమీద చాలా కంప్లైంట్స్ ఉన్నాయని, మీ పేరుతో మొబైల్ నెంబర్ తీసుకున్నట్లు సమాచారం వుందని, ఆ నెంబర్ నుంచి నేరమయమైన కమ్యూనికేషన్ ఉందని, మీ ఆధార్ కార్డుతో బ్యాంక్ అకౌంట్ ఉందని, అందులో కోట్లాదిరూపాయల లావాదేవీలు జరిగాయని, మనీ ల్యాండరింగ్ కేసు బుక్ అయిందని, విదేశాల లావాదేవీలు కూడా జరిగాయని, మీరు వెంటనే ముంబయి పోలీస్ స్టేషన్ కు రావాలని, మిమ్మల్ని అరెస్టు చేయాలని, మీరు మాకు సహకరిస్తే, మిమ్మల్ని ఈ మోసం నుంచి కాపాడుతామని చెబుతూ, అమాయకుల నుంచి బ్యాంక్ వివరాలు, ఆధార్ కార్డు వివరాలు తీసుకోవడం మొదలైన చర్యలు ఈ నేరగాళ్ళు చేస్తున్నారు. పోలీసులు వేషాలతో, పోలీసులు కార్యాలయం నుంచి మాట్లాడుతున్నట్లుగా వాట్సాప్‌లో వీడియో కాల్‌లో మాట్లాడుతూ అమాయకులతో ఆడుకుంటున్నారు. పోలీస్ వేషంలో ఉండడంతో, నిజమైన పోలీసులే ఆనుకొని, తమ నిజాయితీని నిరూపించుకొనే దిశగా అమాయకంగా సమాచారం ఇస్తూ సామాన్యులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని, లాటరీ అని, ఇలా ఎన్నో రకాలుగా సైబర్ నేరగాళ్ళు చెలరేగిపోతున్నారు. ఇటువంటి ఫేక్ కాల్స్ ఎదుర్కొంటున్న వాళ్ళలో మేధావులు, చదువుకున్నవాళ్ళు కూడా ఉండడం గమనించదగిన అంశం. జర్నలిస్టులు, డాక్టర్లు, ప్రొఫెసర్లు, ఇంజనీర్లు, సాఫ్ట్ వేర్ ఉన్నత ఉద్యోగులు కూడా ఉన్నారని తెలుస్తోంది.ప్రజల్లో అవగాహన కలిపించే దిశగా పోలీసులు, సైబర్ సాంకేతిక నిపుణులు, సంబంధిత వర్గాలు, మేధావులు, సామాజిక బాధ్యత కలిగిన పౌరులు కృషి చేస్తూనే వున్నారు. కమ్యూనికేషన్ రంగం విస్తృతంగా ప్రజలకు చేరుతోంది. దానికి తగ్గట్టుగా విజ్ఞానం, మెలుకువలు పెరగడం లేదన్నది వాస్తవం. దేశంలోనూ,ప్రపంచ వ్యాప్తంగా ప్రతి రోజూ కొన్ని లక్షల మంది సైబర్ మోసాలకు బలవుతున్నారు. మోసపోతున్నవారిలో నిరక్షరాస్యులే కాదు అక్షరాస్యులు కూడా ఉంటున్నారు.ఆ మధ్య మహారాష్ట్రలో జరిగిన సంఘటన ఈ తీరుకు అద్దం పట్టింది. న్యాయస్థానంలో సూపరింటెండెంటుగా పనిచేసి రిటైరయిన ఓ మహిళ ఏకంగా కోటి రూపాయలకు పైగా పోగొట్టుకుంది. కేవలం సోషల్ మీడియాలో పరిచయాలు, తదనంతర పరిణామాలు ఈ మోసానికి ఆసరాగా నిలిచాయి.బంగారం బహుమతులుగా అందుకోండని యూకే నుంచి వచ్చిన ఫోన్‌కు ఆమె చిక్కుకున్నారు. కస్టమ్స్ పన్ను చెల్లించాలని చెప్పగానే వెంటనే 1.12 కోట్లు ఆమె ట్రాన్స్ఫర్ చేశారు. ఆ తర్వాత ఆ వ్యక్తి నుంచి ఎటువంటి స్పందన లేకపోగా, ఫోన్‌కు కూడా అందకుండా ఉన్న పరిస్థితి ఎదురైంది. మోసపోయానని గ్రహించిన తర్వాత ఆ మహిళ పోలీసులను ఆశ్రయించింది. బహుమతులు వచ్చాయి, పన్ను కట్టాలని ఫోన్ వచ్చినప్పుడే పోలీసులను సంప్రదించి వుంటే? ఆమె నష్టపోయేది కాదు. చేతిలో ఫోన్ ఉంది కదా! అని ముక్కు ముఖం తెలియనివారితో స్నేహం చేయడమే మొదటి తప్పు. మనకు సంబంధించిన సమాచారం అందరితో పంచుకోవడం రెండో తప్పు. బహుమతులకు ఆశపడడం ఇంకో తప్పు. ఇటువంటి ఫోన్స్, మెసేజెస్ వచ్చినప్పుడు ముందుగానే పోలీసుల దృష్టికి తీసుకెళ్ళక పోవడం అంతకు మించిన తప్పు.జరగాల్సిన నష్టం జరిగిన తర్వాత ఎవరినన్నా ఏమీ ప్రయోజనం లేదు.ఇలా ఎన్నో మోసాలు ప్రతిరోజూ జరుగుతూనే ఉన్నాయి. బ్యాంకులు కూడా ఈమెయిల్స్,మెసేజెస్ రూపంలో ప్రతిరోజూ ఖాతాదారులను అప్రమత్తం చేస్తూనే ఉన్నాయి. ఇక లోన్ యాప్‌ల దారుణాలు అన్నీ ఇన్నీ కావు.మెసేజెస్ రావడమే ఆలస్యం వెంటనే క్లిక్ చేసి కొంతమంది దొరికిపోతున్నారు. లక్ష పెట్టుబడితో కేవలం 8నెలల్లోనే 4 కోట్లు సొంతం చేసుకోండని కనిపించిన యాప్ ను చూసి వెంటనే డబ్బులు కట్టేసి ఎంతోమంది మోసపోయిన వార్త ఆ మధ్య బయటకు వచ్చింది. ఆన్ లైన్ ట్రేడింగ్ లో ఆ భారీ మోసం జరిగింది.ఈ మోసం విలువ 100కోట్ల పైనేనని ప్రాథమిక విచారణలో పోలీసులు గుర్తించారు. పూర్తిగా దర్యాప్తు జరిగితే మోసాల చిట్టా మరింత బయటపడుతుంది. ఇలాంటి సంస్థలు దేశ వ్యాప్తంగా పుట్టగొడుగుల్లా పుట్టుకొ స్తున్నాయి. మోసపోయాక లక్షలాది మంది రోడ్డు మీదకు వస్తున్నారు. సాధారణంగా ఆన్ లైన్ ట్రేడింగ్ కు సెబీ గుర్తించిన సాంకేతికతను వినియోగించాలి.ప్రజలవ్వేమీ చూసుకోవడం లేదు. మొదటిది అవగాహన లేకపోవడం, రెండోది అత్యాశ.ఫోన్స్ హ్యాక్ చేస్తూ కోట్లాది రూపాయలు కొట్టేసిన ఉదంతాలు కూడా మనం వింటూనే ఉన్నాం.నకిలీ యాప్స్ తో పాటు నకిలీ పేర్లతో సోషల్ మీడియా వేదికలు కూడా నిర్మించి మోసాలకు తెరతీస్తున్నారు. నకిలీ మెయిల్స్ కూడా సృష్టిస్తున్నారు. వాట్సాప్ స్టేటస్ లు చూసి కొందరు మోసపోతున్నారు. ముఖ్యంగా ప్రజల ఆధార్ కార్డు అనేక విభాగాలతో అనుసంధానమై ఉండడం వల్ల కూడా ఇటువంటి నేరాలకు అవకాశం ఇస్తోందనే విమర్శలు కూడా వస్తున్నాయి. ఆధార్ కార్డును కేంద్ర ప్రభుత్వం తప్పనిసరి చేయడంపై విమర్శలు పెరుగుతున్నాయి. మొత్తంగా చూస్తే సామాన్యుల రక్షణ ప్రశ్నార్థకమవుతోంది. బ్యాంకుల్లో డబ్బులు ఉంచుకోవాలా? లేదా అనే సందేహాలు కూడా ప్రజల్లో వస్తున్నాయి. ఈ సైబర్ మోసాలు ఇన్నిన్ని కాదయా! అని చెప్పవచ్చు. అన్ని వేళలా అప్రమత్తంగా ఉండడం, అత్యాశకు పోకుండా ఉండడం, అందరినీ నమ్మకుండా ఉండడం, ముందుగానే పోలీసులను, సంబంధిత అధికారులను సంప్రదించడం తప్ప వేరు మార్గాలు లేవు. కోట్లాదిగా పెరిగిపోతున్న నకిలీ సైబర్ వ్యవస్థలను పూర్తిగా నియంత్రించే శక్తి ఏ ప్రభుత్వాలకు ఉండదు. స్వయం నియంత్రణ కూడా అవసరం.

## గాంధీ మహాత్ముడు మెచ్చిన తెలుగు రచయిత

# దేవరాజు వేంకటకృష్ణారావు



దేవరాజు వేంకటకృష్ణారావు (సెప్టెంబర్ 23, 1886 – సెప్టెంబర్ 13, 1966) తొలి తెలుగు అపరాధ పరిశోధక నవలా రచయితగా పరిగణింప బడుతున్నాడు. ఆయన తండ్రి వెంకట్రావు పంతులు మృత్యుంజయ నిశ్శంక బహద్దరు జమీందారు వద్ద దీవాన్‌గా పనిచేసేవాడు. ఆయన బహుభాషా కోవిదుడు. పంచభాషా నిఘంటువును రచించాడు. వేంకట కృష్ణారావు తాత వరదయ్య పంతులు సి.పి.బ్రౌన్ వద్ద దుబాసీగా పనిచేసి బ్రౌణ్య నిఘంటువు నిర్మాణంలో పాలుపంచు కున్నాడు. దేవరాజు రవిగా సుపరిచితులు అయి, తండ్రి బాటలోనే పయనించి, 2 నవలలు, 200 పైగా కథలు, 1250 సినిమా సమీక్షలు ఇంకా పలు ఇతర వ్యాసాలూ రాసిన దేవరాజు వేంకట సత్యనారాయణరావు... వేంకట కృష్ణారావు కుమారుడే. గడబిడ దాస్, అర్జెంటు పంతులు, ప్రాడ్వివాకుడు అనే ముద్దుపేర్లతో పిలువబడిన దేవరాజు వేంకట కృష్ణారావు 1886 సెప్టెంబర్ 23 వతేదీ జన్మించాడు. కృష్ణారావు విద్యాభ్యాసం బొబ్బిలి, మద్రాసు పట్టణాలలో జరిగింది. పరవస్తు వెంకట రంగాచార్యులు, వేదం వెంకటరాయ శాస్త్రులు ఆయన గురువులు. వివాహం కారణంగా ఇతనికి ఒరిస్సా రాష్ట్రంలోని బరంపురంతో సంబంధ బాంధవ్యాలు ఏర్పడినాయి. ఆయన వృద్ధాప్యంలో బరంపురం నుండి రాజాంకు తరలి వచ్చాడు. 1960 నుండి మరణించే వరకు ఆయనకు కేంద్ర ప్రభుత్వం గౌరవ భృతిని ఇచ్చి సత్కరించింది. ఆనాటి రోజులలో ఆయన ఇల్లు సాహితీ మూర్తులకు నిలయంగా ఉండేది. గిడుగు రామమూర్తి పంతులు, పంచాగ్నుల ఆదినారాయణ శాస్త్రి, మండపాక పార్వతీశ్వర శాస్త్రి, నేమాని నృసింహశర్మ, బలిజేపల్లి లక్ష్మీకాంతం, పింగళి లక్ష్మీకాంతం వంటి సాహితీమూర్తులతో నిత్య సాహితీ సదస్సులతో కళకళ లాడుతూ వుండేది. ఆయన 1909లో బరంపురంలో ఆంధ్ర భాషాభివ ర్ధినీ సమాజాన్ని స్థాపించాడు. 1910లో వేగుజుక్క ముద్రణాలయాన్ని స్థాపించాడు. 1911లో తాపీ ధర్మారావుతో కలిసి వేగుజుక్క గ్రంథమాలను నెలకొల్పి 1912లో దానిద్వా రా వాడేవీడు అనే అపరాధ పరిశోధక నవలను ప్రకటించాడు. తెలుగులో "వాడేవీడు" మొట్ట మొదటి డిటెక్టివ్ నవలగా ఇప్పటి వరకు గుర్తించబడింది. ఇంకా కృష్ణారావు నేనే (1914), కాలూరాయి (1916) అనే అపరా ధ పరిశోధక నవలలు వ్రాసి గ్రంథమాల ద్వారా ప్రకటిం చాడు. కాలూరాయి నవలలో హెలీకాప్టర్‌ను ఊహించి వ్రాశాడు. అప్పటికి ఇంకా హెలీకాప్టర్ కనుగొనబడక పోవడం గమనార్హం. డిటెక్టివ్ నవలలే కాకుండా జానకీ పరిణయం (తప్పుల తమాషా), సంజయ రాయబారం, శ్రీకృష్ణ రాయబారం, విభ్రమ రాఘవము, శ్రీకృష్ణా భ్యుదయము, మనసు దాని పని, ఒరిస్సా చరిత్ర, పురాణ సంహిత అనే గ్రంథాలను వ్రాశాడు. 1933లో కళాప్రచారక సమితిని స్థాపిం చాడు. 1934లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నాడు. ఇతని ఆధ్వర్యంలో వేగుజుక్క కథావళి (1914–1930), పద సమస్య బోధిని (1937), విశాలాంధ్ర వాణి (1940–1960) అనే పత్రికలు వెలువడ్డాయి. తెలుగులో మొట్టమొదటి క్రాస్‌వర్డ్‌ప జిల్‌ను సృష్టించిన ఘనత కూడా దేవరాజు వేంకట కృష్ణారావుకే దక్కుతుంది. 1933 మార్చి 10,11,12 తేదీలలో బరంపురంలో జరిగిన అభినవాంధ్ర కవిపండిత సభలో అఖండ సత్కా రాన్ని పొందాడు. 1950లో విమర్శకాగ్రేసర అనే బిరుదుతో సత్కరించబడ్డాడు. ఆయన వ్రాసిన శ్రీకృష్ణ రాయ బారం అనే గ్రంథంలోని కొంత భాగాన్ని మహాత్మా గాంధీ ఇంగ్లీషులోని తర్జుమా చేయించుకుని చదివి ఆనందించడమే కాకుండా కృష్ణారావుకు "డియర్ గురూజీ" అంటూ సంబోధిస్తూ గ్రంథాన్ని శ్లాఘిస్తూ ఉత్తరాలు రాయడం విశేషం. కృష్ణారావు 1966, సెప్టెంబరు 13వ తేదీన మరణించాడు.

– రామ కిష్టయ్య సంగన భట్ల

# పి బి శ్రీనివాస్‌కి జయంతి నివాళులు



నీలి మేఘమాలవో...నీలాల తారవో.. నీ సోయగాలతో మది నీ...దోచిపోదువో...ఓ..ఓ..ఓ.. ఈ పాట రఫీ జీ ది ఒక స్టైల్ అయితే తెలుగులో పాడిన స్వరంబికడుబికోమలం. మరెవరు ఆలపించినా....అంత మార్ధవం రాదేమో! ఘంటసాల వారు ఝంజామారుతమైతే....ఈ సుస్వరం మలయ మారుతం. పిల్ల తెమ్మెర వీచినట్లు.. వెల్వెట్ క్లాత్ మీద చెతితో తాకుతున్నట్లు.. .మెత్తగా హాయిగా సాగుతుండేది! ఆ హాయైన స్వరం ప్రతివాది భయంకర శ్రీనివాస్ (పి.బి.శ్రీనివాస్)గారిది. తనువును వదలి తరలే వేళమన మంచే మనకు కాపలా ఎవరికి ఎవరు కాపలా! తనువుకెన్నిగాయాలైనా మాసిపోవునే లాగైనా...మనసుకొక్క గాయమైనా...మాసిపోదు చితిలోనైనా! నందమూరికి ఘంటసాల వారి వాయిస్ స్థిరపడి పోయిన రోజుల్లో ఈ పాటలు కూడా ప్రేక్షకుల మనసు కొల్లగొట్టాయి!నడకేది అన్నా ను. నడిచింది ఒకసారి...అహ...నడుమేది! అన్నాను..నవ్వింది ఒయ్యారి!..అది ఒక ఇదిలే...ఆమెకె తగులే ఈ రొమాంటిక్ గీతంలో అక్కినేని, రాజశ్రీ లలో హావభావలే కాదు. స్వరమాధుర్యం అద్భుతం! ఆ హాయైన స్వరం-ప్రతివాది భయం కర. శ్రీనివాస్ (పి.బి.శ్రీనివాస్) గారిది. సృష్టిలో ప్రతి కంఠం.. .ప్రత్యేకం. ఒకరి స్వరధ్వని మరొకరికి రాదు. ఈ వైచిత్రిని తెలుసుకుంటే ఇంత సంకుచితత్వం రాదు కదా! అప్పుడు ప్రతి ఒక్కరికీ వారి ఐడెంటిటీ ఉండేది.ఒక పాట వినగానే చెప్పెయొచ్చు ఇది ఎవరు పాడారో అని. అదే ఇప్పుడు కరువయ్యింది. అందరూ అనుకరించేవారే! ఏ పాట ఎవరిది అన్నది? మనమిప్పుడు అసలు చెప్పలేము! మాతృభాష తెలుగే ఐనా పి.బి.శ్రీనివాస్ గారు ఎక్కువ గీతాలు కన్నడం లోనే పాడారు. మొత్తం అన్ని భాషలలో కలిపి 3000 పాటలు పాడారట!కలం పేర్లు మారుస్తూ కవితలు, రచనలు చేసే వారు. ఎంత సినీ వ్యామోహమున్నా... స్కూల్ ఫైనల్ అయ్యి...బి.కాం ..డిగ్రీ కూడా సంపాదించారు కాకినాడ పి.ఆర్.కళాశాలలో ఘంటసాల వారు కచేరీకని నరసాపురం వస్తే ఎంతో సంబరంగా కచేరీ అయ్యాక...తరువాతి రోజు వారిని కలిసి...తన పాండిత్యాన్ని ప్రదర్శిస్తే.... ఒపికగా విని...బాగా పాడుతున్నారు...మంచి భవిష్యత్తు ఉంది..అన్నారట! వైణిక విద్వాంసులు ఈమని శంకరశాస్త్రి గారి ద్వారా జెమినీ వాసన్ గారి హిందీ సినిమా-మిస్టర్ సంపత్‌లో మొట్ట మొదట పాడే అవకాశం వచ్చింది 1952లో తెలుగులో మొదటి చాన్స్ 1954లో జాతకఫలం. ఆయన తండ్రి గారికి..పి.బి.ఎస్.ఇలా పాడుతూ...పాడవడం ఇష్టం లేదు! జాతకం చూపిస్తే...మీవాడు ఈ జన్మలో గాయకుడు కాలేదు. ఏదైనా ప్రభుత్వ ఉద్యోగం చూసుకోమనండి అన్నాడట ఆ జ్యోతిష్కుడు! అయినా పట్టు బట్టి..అన్ని భాషలు నేర్చుకుని అన్ని భాషలలో కవితలు అల్లే స్థాయికి ఎదిగి కన్నడ, తమిళ, మళయాళ, హిందీ, తుళు...ఇంకా ఎన్నో భాషలలో పాడినా...ఎక్కువ గీతాలు కన్నడ లోనే. గాత్ర సౌరభం... మాధుర్య గాన సార్వభౌమ (కన్నడిగులుబిఇచ్చారు) బిరుదునిచ్చింది. తమిళనాడు ప్రభుత్వం నుంచి ముఖ్యమంత్రి కరుణానిధి గారి నుంచి కలైమామణి పురస్కారాన్ని అందుకొన్నారు. ఇంకా కర్ణాటక ప్రభుత్వ పురస్కారాన్ని, శ్రీ రాఘవేంద్ర మఠం వారి ప్రతిష్ఠాత్మకమైన సంగీత కళానిధి పురస్కారాన్ని అందుకొని ఆస్థాన విద్వాంసులుగా నియమితులయ్యారు. కంచి జగద్గురు పీఠం నుంచి శ్రీ జయేంద్రసరస్వతుల నుంచి సంగీతరత్న, సంగీత నాథమణి బిరుదాలను స్వీకరించారు.ఆరిజోనా విశ్వవిద్యాలయం నుంచి సంగీత సాహిత్యాలకుఅందించి సేవలకుగాను డాక్టరేట్ గౌరవాన్ని కూడా అందుకొన్నారు. కవిగా ఆంగ్లంలో తెలుగులో ఉర్దూలో ఘజల్స్ సంగీత దర్శకుడిగా... కదిలే గ్రంథాలయంలా... ఎప్పుడూ ఎదో బుక్ చదువుతూనో... చెతిలో పెట్టుకునో చంకనేసుకునో తిరుగుతుండే సాహితీవేత్త...సాహిత్యాభిమాని. మానవుడు చంద్రుని మీద అడుగు పెట్టిన వేళ.. ఆంగ్లంలో మూన్ టు మూన్...అని ఒక కవిత.. మూన్ టు గాడ్ అని మరో కవిత వ్రాసి, స్వరపరిచి.గానం చేసి రికార్డ్ చేసి నీల్ ఆర్మ్ స్ట్రాంగ్ కు, అప్పటి అమెరికా ప్రెసిడెంట్ నిక్సన్ కు పంపితే...తిరిగి ప్రశంసలు పంపించారు వారు! ఆయన ట్రేడ్ మార్క్ ఆయన టోపీ! ఓ మూడున్నర దశాబ్దాల క్రిందట, తిరుమల కెళ్ళి గుండు కొట్టించి ఆ టోపీ పెట్టుకుని గడిపారు. అది ఉంటే ఎంత మందిలో ఉన్నా నన్ను అందరూ సులభంగా గుర్తు పట్టేవారు. అందుకే అలా...కంటిన్యూ చేస్తున్నాను. అనేవారు. ఎన్నో అవార్డులు వచ్చినా ప్రజల హృదయాల్లో నిలిచిపోయిన ఘనత కీ.శే. పి.బి.శ్రీనివాస్ గారిది. ఏప్రిల్-14-2013. పి.బి.శ్రీనివాస్ గారి కోమల మధుర స్వరం మూగబోయింది. అకాడెమీ అవార్డు విన్నర్లు భారత రత్నలు పద్మవిభూషణ్‌ల గాన కోకిలలు జ్ఞాన పీఠాలు విదుషీ మణులు ఎవరైనా సరే పిడికెడై ఈ అర్థం కాని అనంతంలో ఏకమవ్వాల్సిందేగా.

# ఎందరో స్త్రీలను ప్రభావితం చేసిన రచయిత్రి రంగనాయకమ్మ




తెలుగు ఆధునిక అభ్యుదయ సాహిత్యంలో చలం తరువాత తన అభిప్రాయాలను భావాలను నిర్భయంగా వెల్లడించి ఎందరో స్త్రీలను ప్రభావితం చేసి రచయిత్రిగా ఒక చెరగని ముద్రవేసిన ముప్పాళ్ళ రంగనాయకమ్మ ఒక సంచలన సాహితీ మూర్తిగా పేర్కొనవచ్చు. చలం తరవాత తన అభిప్రాయాలను హృదయానికి హత్తుకునేలా రాయగల రచయిత్రి ఆవిడే. వివహవ్యవస్థలో స్త్రీని అన్నిరకాల దోపిడీకి గురి చేసే సంప్రదాయాలపై ధ్వజమెత్తి స్త్రీ వాద ఉద్యమాన్ని ప్రభావితం చేశారు. బలిపీఠం బహుళ ప్రచారం పొందిన తెలుగు నవల. దీనిని రంగనాయకమ్మ రచించారు. ఇది 1962–63 ప్రాంతంలో ఆంధ్రప్రభ వారపత్రికలో ధారావాహికగఅ వచ్చింది. కథా సారాంశం! విశాఖపట్నంలో అనాథలు, అభాగ్యుల సేవకు అంకితమైన "కరుణ సమాజం" అనే సేవాసంస్థ కార్యదర్శి భాస్కరరావు. అట్టడుగు కులంలో పుట్టినా గొప్ప సంస్కారం, సొంత వ్యక్తిత్వం, స్వతమ్త్ర ఆలోచనాశక్తి, సంఘసేవా దీక్షాదక్షతలు గలిగిన వ్యక్తి అతడు. కరుణ సమాజానికి మూలపురుషుడైన మహర్షికి సంఘసేవే సర్వస్వం. అతడికి సంసారం లేదు. భాస్కరరావుకి ఆయనే తండ్రి, గురువు, స్నేహితుడు, ఆప్తుడు అన్నీ. మహర్షి మాటసాయం వలన భాస్కర్ జిల్లా బోర్డులో ఉద్యోగం సంపాదించాడు. తీరిక సమయాల్లో కరుణ సమాజానికి సేవలందిస్తుంటాడు. ప్రైవేటుగా ఇంటర్మీడియట్ పాసై, టైప్ రైటింగ్, షార్ట్ హ్యాండ్, టెలిగ్రఫీలు నేర్చుకున్నాడు. మొదట్లో కమ్యునిష్టు నాయకుల ఉపన్యాసాలు ప్రత్యేకాభిమానంతో వింటూ విప్లవపథం వైపు మొగ్గుతున్న దశలో మహర్షి భాస్కర్ మనసును మార్చి సంఘసేవ దిశగా మళ్లించాడు. కరుణ సమాజాన్ని దర్శించడానికి వచ్చిన పొట్టి శ్రీరాములు భాస్కర్ సేవానిరతిని గమనించి చాలా మెచ్చుకున్నాడు. భాస్కర్ ను అతనికి నచ్చిన అమ్మాయిని వివాహం చేసుకుని అతని భావాలకు, అనుభవాలకు పరిపూర్ణత సంతరించుకోవాల్సిందిగా శ్రీరాములు సలహా ఇస్తారు. మహర్షి కూడా అదే అభిప్రాయంతో భాస్కర్ ని వివాహానికి సుముఖునిగా చేయడానికి ప్రయత్నిస్తారు. ఆ రోజుల్లోనే పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్రం కోసం మద్రాసులో నిరాహారదీక్ష ప్రారంభించారు. భాస్కర్ మద్రాసు వెళ్లి అతనికి దర్శించుకొని అతని ఆశీస్సులు తీసుకొని విశాఖపట్నం తిరిగివస్తాడు. శ్రీరాములు గారు 58 రోజుల దీక్ష మూలంగా కన్నుమూస్తారు. ఆ వార్త తెలిసిన భాస్కర్ చాలా బాధపడతాడు. శ్రీరాములు గారికి ఇచ్చిన మాటను త్వరలో నెరవేర్చాలని మనసులో అనుకుంటాడు. వధువు విషయంలో అతనికి కొన్ని అభిప్రాయాలున్నాయి. వివాహం సంస్కారయుతమైనది కావాలి, వధువు బాలవితంతువో, కులాంతర యువతో అయి ఉండాలి, తనకన్నా నిన్నదై, గుణవతి అయి చదువుకున్నది కావాలి. భవిష్యత్తు జీవితంలో తనకు చేయూతనిచ్చి సహకరించే వ్యక్తి కావాలి. శాకాహారి కావాలి. ఇటువంటి వధువు కోసం అతని అన్వేషణ సాగుతుండగా యాదృచ్ఛికంగా ఓ బర్మా కాందిశీక కుటుంబంలోని యువతి తారతో పరిచయమౌతుంది. అది ప్రేమంగా మారుతుంది. పరస్పరం మనసులు ఇచ్చిపుచ్చుకున్నా ఆ సంగతి వ్యక్తపరిచే సమయం కోసం నిరీక్షిస్తుంటారు. భాస్కర్ కి సన్నిహితుడైన రామనాథం గారి సాయంతో హైదరాబాదు చేనేత సహకార సంస్థలో ఉద్యోగానికి ఎంపిక చేయబడతాడు. తార, భాస్కర్ లిద్దరూ విచారంగా వీడ్కోలు చెప్పుకుని పరస్పరం ఉత్తరాలు రాసుకోవడానికి వాగ్దానం చేసుకుంటారు. భాస్కరరావు హైదరాబాదులో కొత్త ఉద్యోగంలో చేరతాడు. రామనాథం గారి ద్వారా అరుణ అనే బ్రాహ్మణ యువతి బాలవితంతువు పరిచయమౌతుంది. గుండెజబ్బుతో బాధపడుతున్న ఆమె ఎక్కువకాలం జీవించదని డాక్టర్లు చెబుతారు. అమెకి ఒక్కరోజైనా సౌభాగ్యవతిగా తిరగాలని, సుమంగళిగా మరణించాలని విపరీతమైన కాంక్ష. తన గురించి అంతా భాస్కర్ కి చెప్పగా ఆమె కథనం అతడిని కదిలించివేస్తుంది. దుంఖంతో జీరబోయిన ఆమె గొంతు, నీళ్లు నిండిన ఆమె కనులు, దీనాతిదీనమైన ఆమె అర్థింపు- అతని హృదయాన్ని ద్రవించేస్తుంది. ఆమెను పెళ్ళిచేసుకోడానికి దృఢంగా నిర్ణయించుకుంటాడు. తనకోసం నిరీక్షిస్తున్న తారని మనసులోంచి అయిష్టంగా చెరిపేసు కుంటాడు. అరుణకు తన కులం, కుటుంబ నేపథ్యం అంతా చెబుతాడు. అవన్నీ పట్టించుకోనని, భాస్కర్‌ని భర్తగా పొందగలిగే అదృష్టం ఒక్కటే చాలని అంటుంది అరుణ. అరుణ అత్తయ్య జగదాంబ, మామయ్య సీతాపతి శాస్త్రి కులం తక్కువ వాణ్ణి పెళ్ళిచేసుకోవడాన్ని తిరస్కరించినా అన్నీ సహించి ఇల్లు విడిచి వచ్చేస్తుంది. భాస్కర్ ఆమెను డాక్టర్ రాధాపతి ప్రకృతి ఆశ్రమంలో చికిత్స చేయిస్తాడు. అరుణ పిన్ని కూతురు కమల అభ్యుదయ భావాలు గలిగి అరుణ నిర్ణయాన్ని అభినందిస్తుంది. డాక్టర్ రాధాపతి, ఆయన సతీమణి శ్రీదేవి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని చేసిన చికిత్స మూలంగా అరుణ తిరిగి ఆరోగ్యవంతురాలౌతుంది. ఆమె కోరుకున్నట్లుగా అరుణ భాస్కర్ ల వివాహం శాస్త్రోక్తంగా జరిగుతుంది. భాస్కర్ ప్రయాసపడగా అరుణకి ఆఫీసు క్లర్కుగా ఉద్యోగం దొరికింది. ఇద్దరి సంపాదనతో ఏ లోటూ లేకుండా వారి సంసారం జరిగిపో తుంది. అరుణకి కుతురు పుట్టింది.బారసాల విషయంలో ఇద్దరి మధ్య అభిప్రాయ భేదం వస్తుంది. అత్తయ్య నిష్ఠూరంగా మాట్లాడింది. భాస్కర్ అక్క సీతమ్మ తన కొడుకు గోపితో సహా హైదరాబాద్ వస్తుంది. ఆమె తరపువాళ్ల రూపు రేఖలు, మాటతీరు, తినేపద్ధతి వగైరాలన్నీ అరుణకి తీవ్ర అసహ్యాన్ని కలిగిస్తాయి. అదే కారణంగా ఇద్దరి మధ్యా భేదాన్ని కలిగించి కోర్టుకెక్కి విడాకులు పొందుతారు. అరుణ గుండెజబ్బు తిరగబెట్టి, ఉన్న ఉద్యోగం ఊడి జగదాంబ మాటలు అరుణ గుండెకు గుచ్చుకోగా, చేతిలో డబ్బుల్లేక ఒక్కసారి గతాన్ని సింహావలోకనం చేసుకొని పశ్చాత్తాపంతో కుమిలిపోతుంది. చివరగా బిడ్డలిద్దరినీ భాస్కర్‌కి అప్పగించి, క్షమాపన అర్థించి, అతని ఒడిలో తుదిశ్వాస విడుస్తుంది.

**ప్రముఖుల అభిప్రాయాలు:**

కొడవటిగంటి కుటుంబరావు బలిపీఠం నవలని వీరేశలింగంగారి రాజశేఖర చరిత్రము, ఉన్నవ లక్ష్మీనారాయణ పంతులు గారి మాలపల్లి నవలలతో పోల్చి, తెలుగు నవలా సాహిత్యంలో ఇదొక మైలురాయని అన్నారు. కొందరు ప్రముఖ రచయితలు.. ముప్పాళ్ల రంగనాయకమ్మ కొన్ని సజీవ పాత్రల కథలు వక్రించి చిత్రీకరించినది అని అందులో అరుణ మీద ద్వేషం తో మరణించినది రాసినది. అందుకు ప్రతిగా ఆమె ఆత్మ హత్యా చేసుకున్నారని,భాస్కర్ అంత మంచి వాడు కాదు అని అభిప్రాయపడ్డారు. ఆమె అభిప్రాయాలు రచనలు కులమతాలకు శాస్త్ర సంప్రదాయాలను వ్యతిరేకిస్తూ రాసినవే కనుక ఆమె వివాదాస్పద రచయత్రిగానే రాజీపడని ధోరణిలో సాగుతున్నారు. 1962 లో తొలిముద్రణ జరిగిన రంగనాయకమ్మగారి బలి పీఠం ఈరోజు కులాంతర వివాహాల సమస్యలను ఆనాడే స్పృశించింది.

–సేనాధిపత్యం రమేష్

# పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిలో పేరు ప్రతిష్టలు పొందేవారు ధన్యజీవులు

## బత్తుల వెంకట రమేష్ పదవీ విరమణ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డైరెక్టర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ అధికారి డి దేవానంద రెడ్డి








**మచిలీపట్నం, సెప్టెంబర్ 22 (ఆంధ్రపత్రిక):** ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, విద్య ద్వారా ఎందరినో ప్రయోజకుల్ని చేసే రూప శిల్పి ఉపాధ్యాయుడేనని, తాను పదవీ విరమణ చేసినా ప్రజా గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని, రాష్ట్ర ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ డి. దేవానంద రెడ్డి అన్నారు. స్థానిక వేడుక ఫంక్షన్ హాల్ లో ఆదివారం,బందరు మండలం తాళ్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డ్రాయింగ్ ఉపాధ్యాయునిగా పనిచేస్తూ, పదవీ విరమణ చేస్తున్న బత్తుల వెంకట రమేష్ అభినందన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న దేవానంద రెడ్డి మాట్లాడుతూ 39 సంవత్సరములకు పైగా డ్రాయింగ్ ఉపాధ్యాయునిగా విశేష కృషి చేసి తన శిక్షణ ద్వారా ఎందరో నైపు ణ్యవంతమైన విద్యార్థు లను తీర్చిదిద్దిన మాస్టారు తన కళా నైపుణ్యం ద్వారా అందరి మదిలో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. జిల్లా రిసోర్స్ పర్సన్ గా, రాష్ట్ర రిసోర్స్ పర్సన్ గా రమే ష్ విశిష్ట సేవలు అందించారన్నారు. పదవీ విరమణ అనేది మొదటి ఇన్నింగ్ మాత్రమేనని, తన రెండ వ ఇన్నింగులో తనకి ఇష్టమైన రంగంలో మరింతగా పేరు ప్రఖ్యాతులు గడించాలని ఆకాంక్షించారు. జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా మాత్రమే గాక, వివిధ స్వచ్ఛంద సంస్థల నుండి అనేక అవార్డులు స్వీకరించిన రమేష్ అభినందనీయులన్నారు.సినీ నటుడు నటరత్న నందమూరి తారకరామారావు 60 సంవత్సరముల వయసు వరకు, తన నటనా చాతుర్యంతో ప్రజా బాహుళ్య మెప్పు పొందారని, ఎన్నో అవార్డులు స్వీకరించారని, తాను నటించిన ప్రతి పాత్రలోనూ ఒదిగిపోయి అఖండ పేరు ప్రఖ్యాతులు సంపాదించారని, 60 సంవత్సరముల వయసులో, తెలుగు దేశం పార్టీ స్థాపించి, అనతి కాలంలోనే ముఖ్యమంత్రిగా ఎదిగారని గుర్తు చేశారు. రమేష్ మాస్టారు జిల్లా రాష్ట్రస్థాయిలో ఎన్నో అవార్డులు స్వీకరించారని, తన ప్రతిభను ఎందరో విద్యార్థులకు పంచారని అన్నారు. తాను ఏ పాఠశాలలో పనిచేసిన ఆయా ప్రధానోపాధ్యాయులకు, సహాయ సహకారాలు అందించారని అన్నారు. చిత్రలేఖనంపై మక్కువతో స్కూల్ అసిస్టెంట్ గా వీరికి అవకాశం వచ్చినా దానిని వదులుకొని, చిత్రలేఖన ఉపాధ్యాయుడు గానే కొనసాగుతూ చిత్రలేఖనంలోని మెలకువలను ఎందరో విద్యార్థులకు అందించి తీర్చిదిద్దిన సేవాధురీనులు రమేష్ అన్నారు. వీరి శిష్యులు దేశ విదేశాల్లో ఉన్నత స్థానాల్లో నిలవడం అభినందించదగ్గ విషయం అన్నారు. మొట్టమొదటగా పెడన మండలం చెన్నూరు నందు చిత్రలేఖన ఉపాధ్యాయుడిగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించి, అంచెలంచెలుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గూడూరు, కాజ, మల్లవోలుల నందు పనిచేసి ఎందరో ఆణిముత్యాలను తీర్చిదిద్ది చివరగా తాళ్లపాలెం ఉన్నత పాఠశాలలో పదవీ విరమణ చేస్తున్న రమేష్ అభినందనీయులన్నారు. తాను పనిచేసిన ప్రతి చోటా గ్రామస్తుల మన్ననలు పొందారన్నారు.అందరితో ఆప్యాయంగా చెరగని చిరునవ్వుతో ప్రేమతో పలకరించే రమేష్ అందరికీ ఇష్టులే అన్నారు.

రమేష్ పదవీ విరమణ కార్యక్రమానికి అసంఖ్యాకంగా ఉపాధ్యాయులు, అభిమానులు హాజరయ్యారంటే అది వారి పట్ల ఉన్న అభిమానం, గౌరవమేనని అన్నారు. మొట్టమొదటిగా రమేష్, విచ్చేసిన అతిథులకు సన్మానం చేయడం జరిగింది. తర్వాత రమేష్ దంపతులకు, రాష్ట్ర ప్రభుత్వ పరీక్షల నిర్వహణాధికారి దేవానంద రెడ్డి, సీనియర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ, స్టార్ కాలేజ్ డైరెక్టర్ శ్రీరామ్, క్రిష్ణ యూనివర్సిటీ రెక్టర్ డి సూర్య చంద్రరావు, తదితరులు ఘనంగా సన్మానించడం జరిగింది.

తనకు ఎంతో ఆత్మీయంగా ఆప్యాయంగా సన్మానం చేసిన అతిథులకు తోటి ఉపాధ్యాయులకు మిత్రులకు శ్రేయోభిలాషులకు రమేష్ అభినం దనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు గొర్రెపాటి గోపీచంద్, పి.లలిత మోహన్, బందరు డివిజన్ డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ శేఖర్ సింగ్, తాళ్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎం జోత్స్నా దేవి, ఉపాధ్యాయ సిబ్బంది, రమేష్ బంధువులు, స్నేహితులు, పాల్గొన్నారు.

# ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్యా శాఖ , ఐ.టీ.శాఖా మంత్రి వర్యులు నారా లోకేష్‌కి మోమోరాండం



**నూజివీడు, సెప్టెంబర్ 21 (ఆంధ్రపత్రిక ) :** గత ప్రభుత్వ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 2019- 24 పాలన కాలంలో ఎస్ సి, ఎస్ టీ కార్పొరేషన్ లోన్లు ఎత్తివేసి, దళిత, గిరిజనులకు రావలసిన సబ్సిడీ రాయితీలు ఇవ్వకుండా.., గత ప్రభుత్వం లో దళిత, గిరిజన యువ పారిశ్రామిక వేత్తలకు చేసిన మోసాన్ని విద్యాశాఖా ఐ.టీ.శాఖా మంత్రి వర్యులు .నారా లోకేష్ బాబుని, నూజి వీడు ఎమ్ ఎల్ ఏ రాష్ట్ర మంత్రి వర్యులు కోలుసు పార్థ సారథి నాయకత్వంలో, ఆయన చొరవతో 'సత్తా నాగేశ్వరరావు' కలిసి గత ప్రభుత్వం చేసిన మోసం వలన సుమారు 13 వేల దళిత, గిరిజన కుటుంబాలు రోడ్డున పడ్డాయని వివరించడం జరిగింది. గత ప్రభుత్వం "YSR బడుగు వికాసం" అనే పథకం ద్వారా రూ.800 కోట్లు రూపాయిలు సబ్సిడీ రాయితీలు అందిస్తామని చెప్పి, గడచిన 3 సంవత్సరాలలో ఒక్క రుపాయి కూడా ఇవ్వకపోవడం, మంజూరు చేయకపోవడం అనేది చాలా పెద్ద మోసం అని, అన్యాయమని, ఇలాంటి మోసం భారతదేశం చరిత్రలో ఏ రాష్ట్రంలో కూడా జరగలేదని చెప్పడం జరిగింది.. సదరు లబ్దిదారులు కు సబ్సిడీ రాయితీలు రాకపోవడం వలన ఆ ఆర్థిక భారాన్ని మోయలేక, వ్యాపారాలు నడుపుకోలేక, నెలవారీ బ్యాంక్ EMI లు కట్టుకోలేక, ఏం చెయ్యాలో తెలియని అగమ్యగోచర పరిస్థితిలో ఆ కుటుంబాలు వారు ఉన్నారనీ వివరించడం జరిగింది.ఆర్థిక భారం మోయలేక చావు, బ్రతుకుల మధ్య కొట్టు మిట్టాడుతున్న ఆ కుటుంబాల విషయం నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. ఇది తమరు, తమ ప్రభుత్వం మానవత్వంతో ఆలోచించాల్సిన సమయం, ప్రభుత్వ సహాయం కొరకు ఎదురుచూస్తున్న ఆ దళిత, గిరిజన కుటుంబాలకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని, రాబోయే రోజులలో సదరు సబ్సిడీ రాయితీలు క్రింద బడ్జెట్ కేటాయింపులు మంజూరు కొరకు ప్రణా ళికలు చేయాలని విద్యా శాఖ , ఐ.టీ. శాఖా మంత్రి వర్యులు .నారా లోకేష్ బాబుని కలిసి, ఎస్సీ/ఎస్టీ లకు గత ప్రభుత్వంలో జరిగిన అ న్యాయం గురించి పూర్తిగా వివరించి, మోమోరాండం ఇవ్వడం జరి గింది.అదే విధంగా రాబోయే రోజులలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి కూడా తీసుకువెళ్ళి వారికి న్యాయం జరిగే వరకు పోరాడుతానని తెలియ జేస్తున్నాను. ఇది న్యాయమైన పోరాటం కాబట్టి మీ వంతుగా ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాల వారు, దళిత, గిరిజన సంఘాల నాయకులు కూడా మీ సహాయ, సహకారాలు అందించమని కోరుకుంటున్నాను.

# ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజాదరణ

## కృష్ణా జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ



**పెదకరగ్రహారం (బందరు మండలం), సెప్టెంబర్ 21 (ఆంధ్రపత్రిక ) :** బందరు మండలం పెద్దకరగ్రహారం,చిన్నకరగ్రహారం పంచాయతీలల్లో జరిగిన 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో పాల్గొన్న కృష్ణా జిల్లా తెలుగురైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు కుంచె నాని, క్లస్టర్ ఇంచార్జి తలారి సోమశేఖర్లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యి 100 రోజులు అయిన సందర్భంగా ఈ 100 రోజులలో ప్రభుత్వ పాలన ప్రజల మన్నలను పొందిందన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక మెగా డీఎస్సీ, పెన్షన్ నగదు పెంపు, అన్నా క్యాంటీన్ పునరుద్దరణ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు,వరద విపత్తులో ప్రజలకు కొండంత అండగా ఉండటం లాంటివి కూటమి ప్రభుత్వంలో చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం దిగజార్చిన వ్యవస్థలను కూడా సరైన దారిలో పెట్టి ప్రజలకు జవాబుదారితనంగా ఉంటామన్నారు.ప్రభుత్వ పాలనపై ప్రజలు పూర్తి సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారప్రభుత్వం చేపట్టిన పథకాల కరపత్రాలను స్టికర్లను ఇంటింటికి అందచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులు బత్తిన నాగరాజు,పరసా వడ్డీకాసులు,తోట భాస్కరరావు, నాగుల్ మీరా, సంధ్యారాణి,కొనకళ్ళ నాగరాజు,పంచకర్ల శివాజీ, బొర్రా రాము, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బిజేపి సభ్యత్వ నమోదుకు ప్రజా స్పందన



**బాపట్ల, సెప్టెంబర్ 22 (ఆంధ్రపత్రిక) :** బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ఆదివారం చెరుకుపల్లి మండలం గుళ్ళపల్లి లో జరిగింది. సభ్యత్వం కోసం పలువురు ప్రజలు ముందుకు వచ్చి సభ్యత్వం పొందారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు రాష్ట్ర ఓబిసి మోర్చా అధ్యక్షులు రొంగిరాల గోపి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సభ్యత్వ ఇన్చార్జి రాంపల్లి జగన్నాథ శాస్త్రి , ఆలా చంద్ర శేఖర్ యాదవ్- స్టేట్ ఆఫీస్ ఇంచార్జి లీగల్ సెల్ స్టేట్ కో కన్వీనర్, బాపట్ల జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు కొక్కిలిగడ్డ శ్రీనివాసరాజు, పొన్నపల్లి సత్యనారాయణ, ఉల్లంగుంట శివరామకృష్ణ, ఊడ్గా శ్రీలక్ష్మి తదితరులు మరియు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరద బాధితుల సహాయార్థం మంత్రికి విరాళాల వెల్లువ

## మంత్రి పార్ధసారథి పర్యటనలో పలువురు విరాళాల చెక్కులను అందించారు



**నూజివీడు, సెప్టెంబర్, 22 (ఆంధ్రపత్రిక ):** నూజివీడు లో శనివారం 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన మంత్రికి పలువురు వరద బాధితుల సహాయానికి గాను ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళాలు అందించారు. నూజివీడు పట్టణంలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి 25 వేల రూపాయల చెక్కును మంత్రి పార్థసారథి కి అందించారు. నూజివీడు నియోజకవర్గంలోని ప్రైవేట్ పాఠశాలల తరపున ప్రైవేట్ టీచర్స్, స్టూడెంట్స్ 10 లక్షల 34 వేల 529 రూపాయల విరాళం చెక్కును మంత్రి కి అందజేశారు. ఈ సందర్భంగా విపత్తు సమయంలో మానవత్వంతో స్పందించి సామాజిక బాధ్యతతో విరాళం అందజేసిన డ్వాక్రా సంఘాల సభ్యులను, ప్రైవేట్ పాఠశాలల టీచర్స్, స్టూడెంట్స్ ను మంత్రి అభినందించారు.

# ప్రపంచంలో గతంలో అత్యధిక మరణాలు మత విద్వేషాలతోనే !

## - వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి




**గుంటూరు,సెప్టెంబర్ 21 (ఆంధ్రపత్రిక ) :** ప్రపంచంలో గతంలో అత్యధిక మరణాలు మత విద్వాషాలతోనే జరిగాయని మతసామరస్యాన్ని పెంపొందించడం ద్వారానే ప్రపంచంలో శాంతిని పెంపొందించగలమని జన చైతన్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి తెలిపారు.ప్రపంచంలో పలు దేశాలలో హింస జరుగుతున్నప్పటికీ భారతదేశంలో శాంతి పూరిత వాతావరణం నెలకొని ఉండటం మత సామరస్యానికి నిదర్శనం అని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి తెలిపారు.ప్రపంచ శాంతి దినోత్సవం సందర్భంగా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక జన చైతన్య వేదిక హాల్ లో ఈనెల 21వ తేదీ రాత్రి జరిగిన మత సామరస్య కార్యక్రమంలో వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రపంచాన శాంతి యొక్క ఆవశ్యకతను ప్రతి ఒక్కరు గుర్తిం చాలని కోరారు. శాంతి సంస్కృతిని పెంపొందించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అన్నారు 40 కోట్ల మంది హిందూ ఇతరులు భారతదేశంలో ఉన్న లౌకుక రాజ్యాంగ కొనసాగటం మంచి పరిణామం ఉన్నారు.మతం అంటే అభిప్రాయమని, భిన్న మతాలు భిన్న అభిప్రాయాలకు సంకేతమని ఆధ్యాత్మికవేత్త పి చలపతి రావు తెలిపారు. ప్రజలు ఒకరి అభిప్రాయాలను మరొకరు గౌరవించుకుంటూ సామరస్యంగా జీవించాలని హిత వు పలికారు.మహాభారత యుద్ధానంతరం భగవద్గీత ఆధారంగా శాంతిస్థాపన జరిగిందని వారు పేర్కొన్నారు. ప్రథమ సహస్రా బ్దిలో ఆదిశంకరులు ఉద్భవించి అఖండ భారతాన్ని స్థాపించ గలిగార న్నారు. ఆధునిక కాలంలో కూడా ఇదే జ్ఞానం ప్రపంచ దేశాల శాంత పూరిత వాతావరణానికి దోహదపడుతుందన్నారు. బ్రదర్ రాజన్న మాట్లా డుతూ ఈ ప్రపంచమంతా విభేదాల చేత, కక్షల చేత ఒకరంటే మరొకరికి పడకుండా చీకటి కోరల్లో చిక్కుకోగా ఏసుక్రీస్తు ఈ లోకమునకు వచ్చి ప్రేమ, క్షమా గుణ మార్గాలను చూపి సర్వలోకమునకు శాంతి కరమై యున్నాడని, ఈ లోకములో ఉన్న ప్రజలందరూ శాంతిని అనుసరించి జీవిం చాలని ప్రభువు తెలియజేశాడు న్నారు. క్రీస్తు తనకు తాను కరిగి పోయి వెలుగును అందించాం న్నారు.ఇస్లామీ ధార్మిక ప్రసంగీ కులు మిర్జా గఫ్ఫార్ బేగ్ ప్రసంగిస్తూ ఇస్లాం అంటే శాంతి అని అర్థమని, నిజమైన ముస్లిం తన చేతల ద్వారా, వాక్కుల ద్వారా ఇతరులకు నష్టాన్ని కలిగించకుండా శాంతియుత జీవనాన్ని గడుపుతారని తెలిపారు. ధనార్థన ధ్యేయంగా పనిచేయటం వలన అశాంతి పెరుగుతుంద న్నారు. అన్ని మతాలలోనూ శాంతి దూతలు ప్రపంచ శాంతికై పాటుబడ్డారని పేర్కొన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని ప్రజ లందరూ సామరస్యంతో మెలగాలని కోరారు. హుస్నా బి మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రజలు కట్టుబడి ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో మానవత చైర్మన్ పావులూరి రమేష్, ప్రెసిడెంట్ కొమ్మాలపాటి శ్రీనివాసరావు, సెక్రెటరీ కె సతీష్, ట్రెజరర్ టీవీ సాయిరాం, ఎన్ సాంబశివ రావు, టి. ధనుంజయ రెడ్డి, సిహెచ్ శివాజీ, గురవ రెడ్డి, సుధాకర్, తిరుపతి రెడ్డి, శ్రీనివాస రెడ్డి, పద్మలత, ఉన్న సామ్రాజ్యం, చిన సుబ్బారావు, సదాశివ రావు, లక్ష్మీనారాయణ, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమలో ఊపందుకున్న బిజెపి సభ్యత్వం

## ఎన్టీఆర్ జిల్లా బిజెపి కోశాధికారి అవ్వారు బుల్లబ్బాయి



**విజయవాడ పశ్చిమ, సెప్టెంబర్ 22, (ఆంధ్రపత్రిక) :** బిజెపి సభ్యత్వ నమోదుకు ప్రజల నుంచి విశేష స్పందన లభించడం ఆనందంగా వుందని, పశ్చిమ నియోజకవర్గంలో బిజెపి సభ్యత్వ నమోదు ఊపందుకొందని బిజెపి ఎన్టీఆర్ జిల్లా కోశాధికారి అవ్వారు బుల్లబ్బాయి చెప్పారు. ఆదివారం విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని 46 డివిజన్‌లోని ఫైర్ స్టేషన్ దగ్గర అవ్వారు బుల్లబ్బాయి ఆధ్వర్యంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అవ్వారు బుల్లబ్బాయి మాట్లాడుతు దేశవ్యాప్తంగా బిజెపి పట్ల ప్రజలు ఎంతగానో ఆకర్షితులవుతున్నారని అన్నారు. రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం చక్కగా పరిపాలన చేస్తోందన్నారు.ఈ కార్యక్రమం బీజేపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, పశ్చిమ నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలు మేరకు జరుగుచున్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా స్టేట్ నాయకులు బిఎస్‌కె పట్నాయక్, జిల్లా సెక్రటరీ వేరుకొండ ఉమాకాంత్ ,దుర్గాప్రసాద్ ,పిళ్ళా పవన్, మరడాన జేజిబాబు, బెవర మురళి కృష్ణ సత్యసాయి ప్రసాద్ పాల్గొన్నారు.

# నేడు మోదేపల్లిలో జరిగే ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి మంత్రి గొట్టిపాటి రాక

**అద్దంకి సెప్టెంబర్ 22(ఆంధ్రపత్రిక):** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది దీనిలో భాగంగా మండలంలో మోదేపల్లి సచివాలయం నందు జరిగే ఇది మంచి ప్రభుత్వం ప్రజావేదికకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వస్తున్నారని ఎంపీడీవో దేవసేన కుమార్ తెలిపారు కావున మండల స్థాయి అధికారులు సచివాలయ సిబ్బంది మీడియా మిత్రులు తదితరులు హాజరు కావాలని కోరినారు.

# రఘురామ కృష్ణమరాజు బహిరంగ క్షమాపణ చెప్పాలి



**నూజివీడు, సెప్టెంబర్ 23(ఆంధ్రపత్రిక ):** నూజివీడు పట్టణంలోని శ్రీనివాస మహల్ సెంటర్ లో మాల యోధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఆదివారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాలయోధుల సంక్షేమ సంఘం కోర్ కమిటీ సభ్యులు చేపత్తిన కోటేశ్వరరావు (మున్నా) మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో అందరి ప్రశంసలు పొందిన భారత రాజ్యాంగాన్ని రచించి, పడుకు బలహీన వర్గాల జీవితాలలో వెలుగులు నింపిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వ్యవహరించిన ఉండి శాసనసభ్యులు రఘురామ కృష్ణమరాజు చర్యలను అన్ని వర్గాల ప్రజలు ఖండించాలన్నారు. కాళ్ల మండలం ఏలూరుపాడు గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తో ఉన్న ఫ్లెక్సీ బ్యానర్ ను చించి వేయడమే కాక, అతని అనుచరులు ఈలలు వేసి చప్పట్లు చరుస్తూ గోల చేసి గేలిచేయడం దారుణమైన చర్యగా పేర్కొన్నారు. ఇలాంటి చర్యలలో రఘురామకృష్ణమరాజు అహంకార స్వభావం బహిర్గతం అయ్యిందన్నారు. తక్షణమే రఘురామకృష్ణమరాజు శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందుకోసం రాష్ట్ర గవర్నర్ ను కలసి వినతి పత్రం అందించనున్నట్లు తెలిపారు. రఘురామకృష్ణమరాజు తన అహంకార పూరిత చర్య పట్ల సిగ్గుపడుతూ బహిరంగ క్షమాపణ చెప్పకపోతే, వారి నివాసాన్ని ముట్టడించి ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. అనంతరం నూజివీడు పట్టణ పోలీసు స్టేషన్ లో రఘురామకృష్ణమరాజు పై చర్యలు చేపట్టాలని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మాల యోధుల సంక్షేమ సంఘం కోర్ కమిటీ సభ్యులు రుద్రపాటి ప్రసాద్, సత్త నాగేశ్వరరావు, పిల్లా చరణ్, బుర్రె సుధాకర్, తులిమిల్లి ఇజ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.


# ప్రకటన

నా క్లయింట్లు, 1)తిరుమలరాజు హనుమంతరాజు గారి కుమారుడు తిరుమలరాజు సత్యనారాయణ రాజు మరియు వీరి భార్య 2)తిరుమలరాజు సుజాత గార్ల సంజాయిషీ మేరకు యిందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

కంభంపాటి అక్కాజీరావు గారు వారి స్వార్జితముగా ది.19.9.1956న శ్రీ విజయవాడ సబ్ రిజిస్ట్రార్ వారి కార్యాలయంలో 1వ పుస్తకం, 825 వాల్యూం, 406 ల 409 పుటలలో విక్రయ దస్తావేజు నెం.2890/1956రు రీత్యా షెడ్యూలు దాఖలాస్థిని క్రయం పొందియున్నారనియు, సదరు కంభంపాటి అక్కాజీరావు షెడ్యూలు దాఖలాస్థి గురించి ఎలాంటి లిఖిత పూర్వకమైన ఏర్పాటు చేయక స్వర్గస్తులైనారనియు దర్మిలా అక్కాజీరావు వారి తల్లి-అనంత లక్ష్మి ది.3.4.1984న మరియు వారి భార్య-సూర్యకాంతమ్మ ది.2.12.2003 న స్వర్గస్థులైన దర్మిలా వార్ల మరణానంతరం హిందూ వారసత్వ చట్ట రీత్యా అప్పటికి ఉన్నటువంటి వారి వారసులైన అనగా కంభంపాటి అక్కాజీరావు వారి సంతతి-ఇరువురు కుమారులు, ఇరువురు కుమార్తెలు అనగా 1)దుర్గా లక్ష్మీనరసింహ ప్రసాద్, 2)ఆదినారాయణ మెహర్ బాలాజీ, 3)వేమూరి శశిప్రభ మరియు 4)గోనెళ్ళ వెంకట పద్మావతి అనే అలివేలు వార్ల జాయింటు స్వాధీనహక్కుభుక్తములలో షెడ్యూలు దాఖలాస్థి అనుభవిస్తూ, దర్మిలా కంభంపాటి అక్కాజీరావు గారి కుమారుడైన-దుర్గా లక్ష్మీనరసింహ ప్రసాద్ గారు ది.21.11.1997న, వీరి భార్య-వెంకట లక్ష్మీ గారు ది.15.10.2003న ఇంటెస్టేట్‌గా స్వర్గస్థులైన పిదప, వీరి యిరువురి మరణానంతరం వీరి ఏకైక వారసుడైన-వెంకట శివ సంతోష్ కుమార్ గారు షెడ్యూలు దాఖలాస్థిని వారసత్వ హక్కుభుక్తములతో అనుభవిస్తూ, దర్మిలా స్వర్గీయ కంభంపాటి అక్కాజీరావు గారి మిగిలిన వారసులు - 1)ఆదినారాయణ మెహర్ బాలాజీ, 2)వేమూరి శశిప్రభ, 3)గోనెళ్ళ వెంకట పద్మావతి అనే అలివేలు మరియు 4)వెంకట శివ సంతోష్ కుమార్ గారల స్వాధీనహక్కుభుక్తములతో షెడ్యూలు దాఖలాస్థిని అనుభవించుచూ, వారలు జాయింటుగా ది.2.9.2006న శ్రీ విజయవాడ జిల్లా రిజిస్ట్రార్ వారి కార్యాలయంలో 1వ పుస్తకం, దస్తావేజు నెం.12055/2006రు రీత్యా షెడ్యూలు దాఖలాస్థిని నా క్లయింట్లకు విక్రయించినారు.

కావున స్వర్గీయ కంభంపాటి అక్కాజీరావు గారికి పై తెలిపిన వారసులు తప్ప ఇంకెవరైనా ముఖ్యవారసులు అయ్యి ఉండి సదరు షెడ్యూలు ఆస్థిపై వారసత్వ రీత్యా హక్కు కలిగి ఉన్నచో ఈ ప్రకటన తేదీ లగాయితు 07 రోజుల వ్యవధి లోపుగా తగు సాక్షాధార పత్రముల కాపీలతో లిఖిత పూర్వకముగా రిజిష్టరు పోస్టులో తిరుగు చీటీతో సహా ఈ దిగువ చిరునామాకు తెలియజేయవలసినది. సదరు గడువు తేదీలోగా చట్ట ప్రకారము చెల్లదగు యెటువంటి అభ్యంతరములుగానీ, క్లయిములుగానీ, రాని యెడల షెడ్యూలు ఆస్థిని నిర్వివాద ఆస్థిగా పరిగణించబడుతుంది. ఆ దర్మిలా వచ్చు యెట్టి అభ్యంతరములుగానీ, క్లయిములుగానీ, నా క్లయింటునుగానీ, షెడ్యూలు ఆస్థినిగానీ, చట్టపరంగా బైండు చేయజాలవనియు, నా క్లయింట్లు షెడ్యూలు ఆస్థిపై బ్యాంకు ఋణములు పొందుటకు, సదరు హామీహక్కులకు భంగము చేయజాలవనియు యిందుమూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు:(పై తెలిపిన రిజిష్టరు విక్రయ దస్తావేజు నెం.12055/2006) విజయవాడ జిల్లా రిజిస్ట్రారు, గాంధీనగర్, రామారావు వీధి లోని ఆస్థికి రెవెన్యూ వార్డు నెం.8, బ్లాకు నెం.30, యన్.టి.యస్.నెం.902/1, న్యూ అసెస్‌మెంట్ నెం.108038, డోరు నెం.26-9-19రు, దాఖలా, హద్దులు:

తూర్పు : పసుమర్తి పూర్ణచంద్రరావు గారి ఆస్థి -అ.30-0లు

దక్షిణం : వేమూరి రామకృష్ణ గారి ఆస్థి అ.65-6లు

పడమర : రామారావు వీధి అనే మున్సిపల్ రోడ్డు-అ.30-0లు

ఉత్తరం : గరికపాటి శివశంకర ప్రసాద్, కృష్ణమోహనశాస్త్రి వగైరాల ఆస్థి-అ.65-6లు

ఈ హద్దుల మధ్యగల చ.గ.218-66లు నివేశన స్థలము అందలి కట్టడములు, యావత్ యీజ్‌మెంట్ హక్కులతో సహా.

తేది:22-09-2024

స్థలము:విజయవాడ

ఆకునూరి హరిబాబు, న్యాయవాది, డోర్ నెం.43-106/1-49ఎ,
ఎ.ఎస్.రాజు రోడ్, ఇందిరానాయక్ నగర్,విజయవాడ-520 015.

# నేడే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) నిర్వహిస్తాం

## జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం, సెప్టెంబర్ 22( ఆంధ్రపత్రిక):** ఈ నెల 23వ తేదీ సోమ వారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రె స్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలి పారు.జిల్లా కేంద్రం తో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, ముని సిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమం జరుగు తుందని, ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలను కోరారు.

# రాష్ట్ర స్థాయి అండర్ 13 బ్యాట్మింటన్ డబుల్స్ విజేతలుగా అనురూప్ నోయల్ అజయ్





**కొరిశపాడు, సెప్టెంబర్ 22 ( ఆంధ్రపత్రిక ):** రాష్ట్రస్థాయి అండర్ 13 బ్యాట్మెంటన్ విజేతలుగా కొరిశపాడుకు గుడిమిట్ల అనురూప్ నోయల్ విజయవాడ చెందిన అజయ్. గెలుపొందారు ఆదివారం విజయవాడ లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో పొన్నూరు టీమ్ దొప్పలపూడి సంతోష్ గౌతమ్ ల పై విజయం సాధించి విజేతలుగా నిలిచారు.పొన్నూరు టీమ్ దొప్పలపూడి సంతోష్, గౌతమ్ లు రెండవ స్థానంలో నిలిచారు . అందరు 13 సింగిల్స్ విన్నర్ గారాజమండ్రికి చెందిన నిషాంత్, రన్నర్ గా కొరిశపాడు అనురూప్ నోయల్ గెలుపొందారు.సింగిల్స్, డబుల్స్ లలో పతకాలు సాధించిన గుడిమిట్ల అనురూప్ నోయల్ ను బాడ్మింటన్ కోచ్, లు సెలెక్టర్ లు అభినందించారు.అనురూప్ నోయల్ తండ్రి శ్రీమన్నారాయణ భట్టిప్రోలు మండలం లో వెలుగు డిఆర్ డిఏ సంస్థ లో అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ గా పనిచేస్తున్నారు.

# కుంటముక్కలలో ఇది మంచి ప్రభుత్వ



**మైలవరం, సెప్టెంబర్ 22 (ఆంధ్రపత్రిక):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి.కొండూరు మండలం కుంటముక్కల గ్రామంలో మైల చూ వరం శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పిలుపుమేరకు అందరి మంచి కోరుతూ రాష్ట్ర ప్రగతికి పాటుపడుతూ, ప్రజలతో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని వందరోజుల పాలనపై కరపత్రాలు పంచి ఇంటింటికి స్టిక్కర్లు వేసి100 రోజులు పరిపాలన మరియు ప్రస్తుత సమస్యలు ప్రజల అభిప్రాయాలు తెలుసుకొని యాప్ లో నమోదు చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో జి కొండూరు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి లంక రామకృష్ణ వరప్రసాద్, సుగవాసి శ్రీహరి, లంక నాగేశ్వరరావు, మనం నాగేశ్వరరావు, గోళ్ళ శ్రీనివాసరావు, గంట రాజేష్, ,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం

## ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్



**పెడన ,సెప్టెంబర్ 22 (ఆంధ్రపత్రిక):**రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు, అవసరాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని పెడన శాసన సభ్యులు కాగిత కృష్ణప్రసాద్ అన్నారు.ఆదివారం పెడన పట్టణంలో మార్కెట్ యార్డు వద్ద నిర్వహిస్తున్న ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్ అధ్యక్షత వహించడం జరిగింది. కార్యక్రమంలో శాసనసభ్యులు మాట్లాడుతూ 40 సంవత్సరాలు సుదీర్ఘ రాజకీయ చరిత్ర గల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాలుగో సారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి రాష్ట్రాన్ని సంక్షేమ అభివృద్ధి పథంలోకి తీసుకు వెళుతున్నారు. "ఇది మంచి ప్రభుత్వం " ఎందుకంటే సంక్షోభంలోనూ సంక్షేమం అందించి, అభివృద్ధికి రెక్కలు తొడిగి, మొదటి 100 రోజుల్లోనే 'ఇది మంచి ప్రభుత్వం " అని ప్రజల చేత అనిపించు కుంటోంది అని కృష్ణ ప్రసాద్ అన్నారు ఈ కూటమి ప్రభుత్వం. ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు వివరాలు తెలియజేసే కరపత్రాల పంపిణీ, స్టిక్కర్లు అంటించే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.మాటలకే పరిమితం కాకుండా ఇచ్చిన ప్రతీ హామీ నెరవేర్చే దిశగా అడుగులు వేస్తూ ప్రజా సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నామన్నారు. అందులో భాగంగా మెగా డీఎస్సీతో 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీని చేపట్టి నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతుందని అన్నారు. పేదల కోసం రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 5 రూపాయలతోనే ఆకలి తీర్చే 175 అన్న క్యాంటీన్లను, ప్రజలకు నిద్ర లేకుండా చేసిన "ల్యాండ్ టైటిలింగ్యాక్ట్"ను రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పిస్తూ, పింఛన్లు ఒకేసారి రూ.3000 నుంచి రూ.4 వేలు ఇవ్వడం ఒకటైతే... మొదటి నెల ఒక్కొక్కరికీ రూ.7000లు చొప్పున ఒకేరోజు 65.18 లక్షల మందికి ఇంటింటికీ వెళ్లి రూ.4,408 కోట్లు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.దేశంలోనే ఒక తిరుగులేని సంక్షేమ చరిత్ర అన్నారు.

అంతే కాకుండా ప్రతి నెలా ఒకటో తారీఖునే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నారు. రూ.1674.47 కోట్ల ధాన్యం కొనుగోలు బకాయిలను చెల్లించి అన్నదాతను ఆదుకున్నారు.స్థానిక సంస్థలకు రూ.1452 కోట్లు ఇచ్చి పంచాయతీలకు ప్రాణం పోశారన్నారు.ఈ కార్యక్రమంలో మహాకూటమి నాయకులు కార్యకర్తలు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు క్షేత్రస్థాయి సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## పోస్టర్‌ని ఆవిష్కరించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్



**కొరిశపాడు ,సెప్టెంబర్ 22( ఆంధ్రపత్రిక):** రైతుల క్షేత్ర సమస్యలను తక్షణమే పరిష్కరించి చేసి వారి సందేహాలను నివృత్తి చేయాలని గొట్టిపాటి రవి కుమార్ వ్యవసాయ అధికారులకు సూచన చేశారు వ్యవసాయాన్ని లాభసాటిగా చేకూర్చడమే లక్ష్యంగా పొలం పిలుస్తోంది కార్యక్రమం అని విద్యుత్ శాఖ మంత్రివర్యులు రవికుమార్ అన్నారు.అద్దంకి నియోజక వర్గ వ్యవసాయాధికారులు పొలం పిలుస్తోంది పోస్టర్ ను ఆవిష్కరింపజేసారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి మంగళ మరియు బుధవారాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తారని, ముందుగా వ్యవసాయ మరియు అనుబంధశాఖలైన పశు సంవర్ధక శాఖ,ఉద్యాన శాఖ,మార్కెటింగ్ శాఖ,మరియు శాస్త్రవేత్తలు కలిసి పంట పొలాలను పరిశీలించి తదుపరి గ్రామ సభ నిర్వహించి వారి సమస్యలు పరిష్కరిస్తారని ,ఉదయం 8.30 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ఒక గ్రామం మరియు మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు రెండో గ్రామంలో కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు.కార్యక్రమం లో అద్దంకి, మార్టూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ధనరాజ్, శ్రీనివాస రావు,వ్యవసాయాధికారులు కొర్రపాటి వెంకటకృష్ణ సుబ్బారెడ్డి శ్రీనివాస రావు, ఎస్.వి. పి.కుమారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తోంది

## సమాచార శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి

**ముసునూరు మండలంలో రూ.81 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపనలు చేసిన మంత్రి పార్ధసారథి - ముసునూరు మండలంలోని పలు గ్రామాలలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి**



**నూజివీడు సెప్టెంబర్, 22 :(ఆంధ్రపత్రిక):** ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. ముసునూరు మండలం గుళ్ళపూడి వలసపల్లి గ్రామంలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్లి 100 రోజుల్లో ఎన్ .డి. ఏ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను తెలియజేసి, అక్కడ ప్రజల సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ముసునూరు మండలంలో ఆదివారం 81 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి పార్థసారథి శంఖుస్థాపనలు చేశారు. ముసునూరు మండలం గుళ్ళపూడి గ్రామంలో 30 లక్షల రూపాయలతో నిర్మించే సి, సి, రోడ్లు, మరియు వలసపల్లి గ్రామంలో రూ.21 లక్షలు, ముసునూరు గ్రామంలో రూ.30 లక్షలతో నిర్మించే సి, సి, రోడ్లు నిర్మాణ పనులకు మంత్రి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి పార్థసారథి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని, ప్రమాణస్వీకారం అయినవెంటనే 3 వేల రూపాయలు పెన్షన్ ను 4 వేల రూపాయలకు పెంచడమే కాక 3 నెలల బకాయిలను కలిపి అందించామన్నారు. పేదల ఆకలిని తీర్చేందుకు 5 రూపాయలకే నాణ్యమైన ఆహారం అందించేందుకు అన్నా క్యాంటిన్లను ప్రారంభించామన్నారు. 16 వేల 700 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ ని ప్రకటించారని, దీపావళి నుండి ఉచిత గ్యాస్ సిలెండర్ల పంపిణీ చేస్తామని, మహిళలకు త్వరలో ఉచిత బస్సు ప్రయాణం పథకంను అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలో అభివృద్ధిని పట్టాలెక్కించడానికి విజన్ గల నాయకుడు నారా చంద్రబాబునాయుడు ఒక్కడే అని నమ్మి ప్రజలు రికార్డు స్థాయిలో సీట్లు అందించారన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా తనను కలిసి సమస్యలను తెలిపిన ప్రజలను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతు నూజివీడు నియోజకవర్గంలో ఎక్కడా త్రాగునీరు సమస్య లేకుండా చూస్తానని, అవసరమైన ప్రదేశాలలో బోర్లు ఏర్పాటు చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. నూజివీడు నియోజకవర్గంలో గతంలో మూతపడిన పరిశ్రమలను త్వరలో పునప్రారంభించి తద్వారా మరింత మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు మంత్రి తెలిపారు. గుళ్ళపూడి ,గుడిపాడు గ్రామాలలో పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొని రాగా వెంటనే సమస్యలు పరిష్కరించమని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. గుళ్లపూడిలో త్రాగునీటి, సమస్య, డ్రైనేజీ సమస్య, సి, సి, రోడ్ల సమస్య ఏళ్ల తరబడి ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించిన మంత్రికి గ్రామస్తులు తమ హర్షాన్ని ఆనందాన్ని వ్యక్తం చేశారు. గుడిపాడులో వీధి దీపాలు, విద్యుత్,స్తంభాలు, మరియు రోడ్లు, మురుగునీటి దీర్ఘకాలిక సమస్యలను తక్షణమే పరిష్కరిం చాలని సంబంధిత అధికారులుకు మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తెలుగుదేశం జనసేన, బి, జె, పి, కూటమి నాయకులు ,గద్దె, రఘు,ఎమ్, బుజ్జియ, ఎమ్, సురేంద్ర, సి ఎచ్, దామోదరరావు,ఎన్, సత్యన్నారాయణ, ఎ, సీతారామరాజు, మరియు తహశీల్దార్, మండల అభివృద్ధి అధికారి, పంచాయతీరాజ్ అధికారులు,విద్యుత్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ విభాగం ,క్యాంపు సమస్థ ఆధ్వర్యంలో మీకు తెలుసా ఎయిడ్స్ నివారణ అవగాహన

## ఐ సి టి సి గవర్నమెంట్ హాస్పిటల్



**చిలకలూరిపేట సెప్టెంబర్ 22 (ఆంధ్రపత్రిక):** పట్టణం లో ఉన్న సుగాలి కాలనీలోని మహిళలు కు మరియు లింగం గుంట్ల లో ఉన్న విలాన్ స్పిన్నింగ్ మిల్ ఉన్న కార్మికులు కొరకు ఎయిడ్స్ వ్యాధి, సుఖ రోగాలు పై, టీబీ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ , క్యాంపు స్వచ్ఛంద సంస్థ మరియు గవర్నమెంట్ హాస్పిటల్ లోని ఐసీటీసీ వారి ఆధ్వర్యంలో మీకు తెలుసా ఐ ఈ సి కాంపైనింగ్ హెచ్.ఐ.వి/ఎయిడ్స్ అవగాహన కార్యక్రమంకు ముఖ్య అతిథిగా గవర్నమెంట్ హాస్పిటల్ లో పని చేయుచున్న ICTC, కౌన్సిలర్స్ కాకుమాను హనుమంతరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి,కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017,ART మందులు, APSACS app ,టోల్ ఫ్రీ నెంబర్ 1097 ఆయన తెలిపారు. ఈ సందర్భంగా క్యాంపు ప్రాజెక్టు మేనేజర్ రోహిణి , గోపాల్ రెడ్డి, కంపెనీ వైస్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ సంస్థ చేస్తున్నా కార్యక్రమంలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలోఆశ వర్కర్స్ అవుట్ రిచ్ వర్కర్స్, స్వాతి శామీమ్ ,లక్ష్మి, పెద్దబ్బాయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ధిక లావాదేవీలు సూర్యలంకలో హత్యకు కారణం



**బాపట్ల సెప్టెంబర్ 22 (ఆంధ్రపత్రిక):** ఆర్థిక లావాదేవీల కారణంగానే సూర్యలంక లో ఏసు బాబు హత్యకు కారణం అని బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు తెలిపారు.ఆదివారం రూరల్ పోలీస్ స్టేషన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సూర్యలంక గ్రామ శివారు చప్టా సమీపం లో బాపట్ల -సూర్యలంక రోడ్ పక్కన నిద్ర గన్నేరు చెట్టు వద్ద జరిగిన హత్య కేసును పోలీసులు చేదించినట్లు వెల్లడించారు.కేసు ఛేదనలో కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ తుషార్ దూడి అభినందించారు.సెప్టెంబర్ 16 న హతుడు బాచు ఏసుబాబు భార్య అమ్ములు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ముద్దాయి కొక్కిలిగడ్డ చంద్రశేఖర్ ను అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు.మృతుడు బాపట్ల చుట్టుపక్కల గ్రామాలలో ఫైనాన్సు వ్యాపారం చేస్తున్నట్లు, సుమారు ఒక నెల క్రితం ఆదర్శనగర్ గ్రామానికి చెందిన కొక్కిలిగడ్డ చంద్ర శేఖర్.... చిన్ను అనే వ్యక్తి మృతిని వద్ద గుమస్తా గా పనికి చేరినట్లు, వారం రోజుల నుండి ముద్దాయి కొక్కిలిగడ్డ చంద్ర శేఖర్ ఫైనాన్సు డబ్బులు వసూలు చేసి లెక్కలు సరిగా చెప్పకుండా, వేదిస్తున్నట్లు, అదే విషయం ని మృతుడు తన భార్యకి చెపాడు.16 వ తేది కొక్కిలిగడ్డ చంద్ర శేఖర్ ఫైనాన్సు డబ్బులు వసూలు చేయ దానికి రమ్మని ఫోన్ చేసి పిలవగా, మృతుడు తన భార్య కి తెలియపరిచి కొక్కిలిగడ్డ చంద్రశేఖర్ దగ్గరకి వెళ్ళినట్లు, తరువాత సుమారు 5.50 గంటలకు గోవర్ధన్ అనే వ్యక్తి మృతుడు భార్యకి ఫోన్ చేసి, మృతుడు మెడ పైన గాయం తో బండి పైన సూర్యలంక గ్రామంనకు వచ్చి, దోమ వెంకటరావు అనే అతని కిరణా షాప్ వద్ద పడిపోయి తనని కొక్కిలిగడ్డ చంద్రశేఖర్ అనే వ్యక్తి ఫైనాన్సు డబ్బులు విషయంలో గొడవపడి చంపాలనే ఉద్దేశం తో కత్తి తో పొడిచినట్లు తెలిపి చనిపోయినట్లు చెప్పినట్లు అన్నారు. బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ దూడి, బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సూర్యలంక గ్రామ శివారు చప్టా సమీపం లో బాపట్ల సూర్యలంక రోడ్ పక్కన గల నిద్ర గన్నేరు చెట్టు వద్ద జరిగిన హత్య గురించి తెలుసుకున్న వెంటనే స్వయంగా నేర స్థలమును సందర్శించి, కుణ్ణంగా పరిశీలించారు.

హత్య కేసును త్వరితగతిన ఛేదించుట కొరకు ఎస్పీ అడిషనల్ ఎస్పీ టి.పి. విఠలేశ్వర్ ఆధ్వర్యంలో, బాపట్ల డిఎస్పీ జి . రామాంజనేయులు, బాపట్ల రూరల్ సిఐ కే . గంగాధర్, 5 మంది పోలీస్ సిబ్బందిలతో ప్రత్యేక బృందంను ఏర్పాటు చేసినారు.

ఎస్పీ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ ఆద్వర్యంలో, బాపట్ల డిఎస్పీ పర్యవేక్షణలో యువకుని హత్య కేసు దర్యాప్తు సాగించిన బాపట్ల రూరల్ సీఐ కే గంగాధర్ మృతుడు కుటుంబ సభ్యులు, ఇతర సాక్షులు చెప్పిన సమాచారం ఆధారంగా, నేర స్థలమును పరిశీలించి, భౌతిక సాక్ష్యాధారాలను పరిగణలోకి తీసుకొని, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సెప్టెంబర్ 22 వ తేదిన సాయంత్రం 5.30 గంటలకు మధ్యవర్తుల సమక్షంలో నిందితుడిని పందెంకోడి రెస్టారెంట్ సమీపం లో బాపట్ల సూర్యలంక రోడ్ వద్ద బాపట్ల రూరల్ సీఐ కే గంగాధర్ వారి సిబ్బంది సహాయం తో అరెస్టు చేశారు.కేసు ఛేదనలో విశిష్ట కృషి చేసిన అడిషనల్ ఎస్పీ టి.పి. విఠలేశ్వర్ , బాపట్ల, డిఎస్పీ జి రామాంజనేయులు , బాపట్ల రూరల్ సిఐ కే . గంగాధర్ లను, బాపట్ల రూరల్ స్టాఫ్ లను ఎస్పీ అభినందించినారు.

# అంధకారంలో ఇతికంపాడు రోడ్డు



**పొన్నూరు , సెప్టెంబర్ 22 (ఆంధ్రపత్రిక) :** పొన్నూరు ప్రధాన ఇటికరాడు రోడ్డులో చీకటి పడితే అంధకారంలో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. వీధిదపాలు వెలగటం లేదని , పలు మార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేదన్నారు. వర్షాలు పడి రోడ్లన్నీ బురదమయంగా మారి పాము పుట్ర చేరుతున్నాయని చెప్పారు. చిన్నారులు వృద్ధులు ఈ మార్గంలో నిత్యం సంచరిస్తారు. ఏదైనా జరగరానిది. జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారు అని ప్రశ్నిస్తున్నారు.దీపాలు ఏర్పాటు చేయకుండా తాత్సారం చేస్తున్న విద్యుత్ శాఖ అధికారులపై ప్రజలు మండిపడుతున్నారు. వెంటనే ఉన్నత అధికారులు, నాయకులు స్పందించాలని కోరుకుంటున్నాను.

# జన విజ్ఞాన వేదిక చెకుముకి సంబరాలు

## జవహర్ నవోదయ పూర్వపు ప్రిన్సిపాల్ సిహెచ్ ప్రభాకరరెడ్డి



**చిలకలూరిపేట, సెప్టెంబర్ 22 (ఆంధ్రపత్రిక):** శాస్త్రీయ దృక్పథం, శాస్త్రీయ ఆలోచనలు విద్యార్థి దశలోనే బాలలకు అలవాటు చేయాలనే సంకల్పంతో జనవిజ్ఞాన వేదిక ప్రతియేటా చెకుముకి సంబరాలు నిర్వహిస్తుందని జవహర్ నవోదయ పూర్వపు ప్రిన్సిపాల్ సిహెచ్ ప్రభాకరరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక సాధినేని చౌదరయ్య పాఠశాలలో నిర్వహించిన జనవిజ్ఞాన వేదిక డివిజన్ సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. మరో అతిథి, జెవివి గౌరవ అధ్యక్షులు పి.వి. సుబ్బారావు మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీన,అక్టోబర్ 1 న నిర్వహించే పాఠశాల స్థాయి, మండల స్థాయి చెకుముకి సంబరాలను విజయవంతం చేయాలని పాఠశాల ఉపాధ్యాయులను కోరారు. అనంతరం జెవివి భవిషత్ కార్యక్రమాలు చర్చించారు. అలాగే ఇందుకు సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెవివి రాష్ట్ర కార్యదర్శి దార్ల బుజ్జిబాబు, ఉపాధ్యక్షులు కె.రామ మోహనరావు, సమతా అధ్యక్షురాలు టి.కుమారి, జిల్లా గౌరవ అధ్యక్షులు చుక్కా విన్సెంట్ పాల్, రిటైర్డ్ ఎక్సైజ్ సి.ఐ. గోరంట్ల నారాయణ, న్యాయవాది మాదాసు భాను ప్రసాద్, ధూళిపాళ్ల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో చదవటం మాకిష్టం కార్యక్రమం



**సంతమాగులూరు, సెప్టెంబర్ 22 (ఆంధ్రపత్రిక):** మండలంలోని గ్రంథాలయం శాఖ నందు ఆదివారం చదవటం మాకు ఇష్టం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ శాఖ గ్రంథ పాలకుడు విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయ విశిష్టత గురించి విద్యార్థులకు వివరించి ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో 13 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# బల్లికురవలో ఎరువుల కొరత లేదు



**బల్లికురవ, సెప్టెంబర్ 22 (ఆంధ్రపత్రిక):**బల్లికుర మండల రైతులు ఎరువుల గురించి భయపడాల్సిన అవసరం లేదని మండల వ్యవసాయ అధికారి కుమారి తెలిపారు. ఇప్పటికే బల్లికురవలో 120 టన్నుల యూరియా, వంద టన్నుల కాంప్లెక్స్, సింగిల్ సూపర్ పాస్ పెట్ , డిఏపి, అందుబాటులో ఉన్నాయన్నారు. అవసరాన్ని బట్టి రైతు సేవా కేంద్రాలకు డిఏపి, యూరియా తెప్పిస్తామని రైతులు ఆందోళన పడద్దని కుమారి అన్నారు.బాపట్ల జిల్లా బల్లికురవలోని గ్రామోర్, ఫర్టిలైజర్స్ షాపులను మండల వ్యవసాయ అధికారి కుమారి పరిశీలించారు. ఎరువులు, పురుగు మందులు కొన్న రైతులకు బిల్లు, ప్రభుత్వ నిర్ణయించిన రేట్లకు ఎరువులు, పురుగు మందులు అందించాలని షాపు యాజమానులను ఆదేశించారు. అధిక రేట్లకు విక్రయిస్తే లైసెన్స్ రద్దు చేస్తామని షాప్ యాజమానూలకు మండల వ్యవసాయ అధికారి కుమారి తెలియజేశారు.

# మద్యం మత్తులో మహిళ పట్ల అసభ్య ప్రవర్తన



**బల్లికురవ, సెప్టెంబర్ 22 (ఆంధ్ర పత్రిక):** బల్లికురవ మండలంలోని కొనిదేన గ్రామానికి చెందిన ఓ మహిళపై అసభ్యంగా ప్రవర్తించిన షేక్ అనీషా, పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జీవి చౌదరి తెలిపారు. ఎస్సై చౌదరి తెలిపిన వివరాల మేరకు.. ఈనెల 8వ తేదీన ఒంటరిగా ఉన్న మహిళపై ఆటోడ్రైవర్ మద్యం సేవించి ఇంట్లోకి వెళ్లి అసభ్యంగా ప్రవర్తించాడు. దీనిపై మహిళ ఆదివారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, ఎస్సై జీవి చౌదరి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ముంపు బాధితులు

# ప్రతి ఒక్కరికీ న్యాయం

- ఏ ఒక్కరూ మిగిలిపోకుండా వివరాల నమోదు
- ఎవరూ ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- జిల్లా కలెక్టర్ డా. జి.సృజన





**విజయవాడ, సెప్టెంబర్ 22 (ఆంధ్రపత్రిక) :** వరద ప్రభావిత ప్రాంతాల్లోని ముంపు బాధితులు ప్రతి ఒక్కరికీ రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేస్తుందని.. ఎవరూ ఎలాంటి ఆందోళన చెందాల్సిన



అవసరం లేదని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన స్పష్టం చేశారు. విజయవాడ అర్బన్ పరిధిలో 32 వార్డులు, 179 సచివాలయాల పరిధిలో ఎన్యూమరేషన్ ప్రక్రియను పూర్తిచేయడం జరిగింది. అయితే ఏ ఒక్క కుటుంబమూ ఎన్యూమరేట్ కాకుండా మిగిలిపోకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం సచివాలయాల్లో జాబితాలు ప్రదర్శించి, ఇంకా ఎవరైనా మిగిలియుంటే వారిని కూడా జాబితాలో చేర్చేందుకు చర్యలు తీసుకుంది. ఈ నేపథ్యంలో కలెక్టర్ సృజన ఆదివారం అజిత్ సింగ్ నగర్, ఆంధ్రప్రభ కాలనీ 259 వార్డు సచివాలయాన్ని సందర్శించి అనంతరం రాజరాజేశ్వరిపేటలో పర్యటించారు. పలు అవకాశాలు ఇచ్చినప్పటికీ ఇంకా ఎవరైనా ఎన్యూమరేట్ కాకుండా మిగిలిపోతే వారి వివరాలను కూడా యాప్‌లో నమోదు చేసి జాబితాలో చేర్చే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సృజన మాట్లాడుతూ అత్యంత పారదర్శకంగా నష్ట వివరాల నమోదు చేయడ జరిగిందని.. అయితే ప్రభుత్వం మరో అవకాశం కల్పించిందని, సచివాలయాల్లో ఆదివారం జాబితాలను ప్రదర్శించినట్లు తెలిపారు. చాలామంది జాబితాలో పేరు ఉందా.. లేదా? అని తెలుసుకునేందుకు సచివాలయాలకు వస్తున్నట్లు వివరించారు. ఎవరూ ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, నష్టపోయిన చివరి కుటుంబం వరకు పరిహారాన్ని అందించాలనేది ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. మ్యాపింగ్ జరగకపోయినా నివాసం ఉంటున్నట్లు ఏ ఆధారం చూపినా వివరాలు నమోదు చేయడం జరుగుతుందన్నారు. అంతేగానీ నోటిమాటగా ఇక్కడ ఉంటున్నాం, ఉంటున్నారు అని చెబితే సరిపోదని.. ఇలా చెప్పిన వారిని కూడా నమోదుచేస్తే నిజమైన లబ్ధిదారులకు నష్టం జరుగుతుందని వివరించారు. సోమవారం సాయంత్రం నాటికి ప్రక్రియను పూర్తిచేయడం జరుగుతుందని.. ముంపు బాధిత కుటుంబాలకు ఈ నెల 25న పరిహారం అందించడం జరుగుతుందని కలెక్టర్ సృజన తెలిపారు.



(ఆంధ్రపత్రిక) సుప్రసిద్ధ సినీ సంగీత దర్శకులు, ప్రజా గాయకులు బి. గోపాలం ఇరవైవ వర్ధంతి సందర్భంగా మంగళగిరి సాహితీ కళావేదిక, ప్రజా నాట్యమండలి, అరసం సంయుక్తంగా ఆదివారం నిర్వహించిన సభలో ఆయన చిత్రపటానికి పూలదండ వేసి నివాళులు అర్పిస్తున్న పోట్లాబత్తుని లక్ష్మణరావు, గుత్తికొండ ధనుంజయ, నన్నపనేని నాగేశ్వరరావు, గని, గోలి సీతారామయ్య, బొల్లిముంత కృష్ణ, కంచర్ల కాశయ్య ప్రభృతులు




(ఆంధ్రపత్రిక) అఖిల భారత యువజన సమాఖ్య (ఎ.ఐ.వై.ఎఫ్) శిక్షణ శిబిరం విజయవాడలో ఆదివారం ముగింపు సందర్భంగా ప్రసంగిస్తున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ. వేదికపై నక్కి లెనిన్ బాబు, రాజేంద్ర, ఈశ్వరయ్య, దోనేపూడి శంకర్, కాగితాల రాజశేఖర్ ప్రభృతులు.

## ఈ నెల 26 నుంచి మింత్రా బిగ్ ఫ్యాషన్ ఫెస్టివల్




**విజయవాడ, సెప్టెంబర్ 22 (ఆంధ్రపత్రిక) :** అందరూ ఎంతో ఆసక్తిగా వేచి చూస్తున్న బిగ్ ఫ్యాషన్ ఫెస్టివల్ (బిఎఫ్ఎఫ్) తేదీలను మింత్రా ప్రకటించింది. ఈ 26 సెప్టెంబరు 2024న ప్రారంభం అవుతున్న బీఎఫ్ఎఫ్ ఎడిషన్‌కు బోట్ టైటిల్ స్పాన్సర్‌గా ఉంది. ఈ ఉత్సవం సుమారు 3.4 మిలియన్ స్టైల్స్‌ను వినియోగదారులకు అందుబాటులోకి తీసుకు వస్తోంది. ఈ ఉత్సవాల్లో దేశీయ, అంతర్జాతీయ, స్వదేశీ విభాగాలలో 9700 కన్నా ఎక్కువ ప్రముఖ బ్రాండ్‌లు పాల్గొంటాయి. మింత్రా ఇన్సైడర్స్, మింత్రా లాయల్టీ ప్రోగ్రామ్ సభ్యులు 24 గంటల ముందుగానే, ఈ నెల 25వ తేదీన బిగ్ ఫ్యాషన్ ఫెస్టివల్‌కి ముందస్తు యాక్సెస్ పొందుతారు.

## కల్తీ నెయ్యి వాడటం

# క్షమించరానీ నేరం

**విజయవాడ, సెప్టెంబర్ 22 (ఆంధ్రపత్రిక) :** కలియుగ ప్రత్యక్ష దైవం మరియు తెలుగు రాష్ట్రాలే కాకుండా భారతదేశం మరియు యావత్ ప్రపంచంలో హిందువులు తమ ఆరాధ్య దైవంగా పూజించే తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రసాదం ప్రపంచవ్యాప్తంగా పేరొందిన లడ్డూలు కల్తీ నెయ్యి వాడటం క్షమించరానీ నేరమని దీనిపై చట్ట పరమైనచర్య తీసుకోవాలని రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన కోర్ కమిటీ సభ్యుడు మరియు తెలుగుదేశం పార్టీ క్రియాశీల కార్యకర్త ప్రకాష్ నందిరాజు ఈరోజు తన కార్యాలయంలో జరిగిన పత్రికా సమావేశంలో కోరారు. బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ కో ఆర్డినేటర్ పెండ్యాల సుబ్బారావు మాట్లాడుతూ కేవలం తిరుపతిలోనే కాకుండా అనేక దేవాలయాల్లో ఇటువంటి కల్తీ నెయ్యిని వాడి ఉంటారని వాటిపై కూడా చర్య తీసుకోవాలని కోరారు. ఆర్బిఎస్ రాష్ట్ర మహిళా కార్యదర్శి మరియు తెలుగుదేశం పార్టీ క్రియాశీల సభ్యురాలు కల్పన మాట్లాడుతూ కేవలం ప్రసాదాలను కాకుండా దేవాలయాల్లో వాడే దీపారాధన కూడా కల్తీ నెయ్యి మరియు నువ్వుల నూనె లను వాడారని దానిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలుగుదేశం కార్యకర్త మరియు ఆర్ బి ఎస్ నందిగామ నియోజకవర్గ యువజన అధ్యక్షుడు రాజా హనుమంతరావు మాట్లాడుతూ గత వై యస్ ఆర్ సి పి ప్రభుత్వం లో రాష్ట్రంలోనే అనేక దేవాలయాలపై దాడులు చేయడమే కాకుండా దేవుడి సొమ్మును కూడా దోచుకున్నారని తద్వారా ఇటువంటి సంఘటనలు జరిగాయని వాటిని ఖండిస్తున్నామని మరియు వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అంతే కాకుండా సిబిఐ ఎంక్వయిరీ వెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిరణ్, లక్ష్మి, మూర్తి ,శర్మ ,శ్రీనివాసరావు, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 23వ తేదీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా

# వినతుల స్వీకరణ కార్యక్రమం

### జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

**విజయవాడ, సెప్టెంబర్ 22 (ఆంధ్రపత్రిక) :** సెప్టెంబర్ 23వ తేదీ సోమవారం కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి. సృజన ఒక ప్రకటనలో తెలిపారు ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) ద్వారా చేపట్టనున్నట్టు తెలిపారు. లికలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం వరకులిప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. జిల్లా కేంద్రంతో పాటు, డివిజన్, మండల కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ డా.జి.సృజన ఆ ప్రకటనలో కోరారు.

## బీమా ప్రీమియంపై జీఎస్టీ ఉపసంహరించాలి




**విజయవాడ, సెప్టెంబర్ 22 (ఆంధ్రపత్రిక) :** బీమా, ఆరోగ్య బీమా ప్రీమియంలపై కేంద్ర ప్రభుత్వం విధిస్తున్న 18 శాతం జీఎస్టీని వెంటనే ఉపసంహరించాలని సౌత్ సెంట్రల్ జోన్ ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి టి.వి.ఎన్.ఎస్. రవీంద్రనాథ్ డిమాండ్ చేశారు. ఆరోగ్య బీమా ప్రీమియంపై జీఎస్టీ విధించటం వల్ల కోట్లాది మంది బీమా సౌకర్యాన్ని పొందలేకపోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని ఎత్తివేయని పక్షంలో ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఆదివారం నగరంలోని ఎంబీవీకే భవన్ నందు సౌత్ సెంట్రల్ జోన్ ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ 56వ మహాసభ జరిగింది. ఈ సభలో పలు రాష్ట్రాల నుంచి సుమారు 500 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి టి.వి.ఎన్.ఎస్. రవీంద్రనాథ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బీమా రంగాన్ని మరింత శక్తివంతం చేస్తే జీడీపీలో ప్రీమియం వాటా పెరుగుతుందని సూచించారు. దేశ ఆర్థికరంగంలో అత్యధిక ఆస్తులు కలిగిన సంస్థ అయిన ఎల్ఐసితో పాటు రైల్వే, టెలికాం, పోస్టల్ వంటి ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని సూచించారు. రాష్ట్రంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థగానున్న విశాఖపట్నం ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఫెడరేషన్ అధ్యక్షుడు పి. సతీష్ మాట్లాడుతూ ఎల్ఐసి పరిరక్షణ, రిక్రూట్మెంట్, నూతన పెన్షన్ స్కీమ్ రద్దు వంటి సమస్యలతో పాటు.. అనేక ఇతర పెండింగ్ సమస్యలను చర్చించి వాటిపై తగిన భవిష్యత్ కార్యాచరణను డివిజన్ మహాసభలో రూపొందించామన్నారు. ఈ సభలో డివిజన్ అధ్యక్షులు జె. సుధాకర్, ప్రధాన కార్యదర్శి జి. కిషోర్ కుమార్, ఎల్.ఐ.సి సీనియర్ డివిజన్ మేనేజర్ జి. సుధాకర్ బాబు, వివిధ ఉద్యోగ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## బలహీన వర్గాల రక్షణ కోసం ఆంధ్రప్రదేశ్ మనీ లెండింగ్ యాక్ట్,

# 2017 పునరుద్ధరణ మరియు అమలుకు విజ్ఞాపన

**విజయవాడ, సెప్టెంబర్ 22 (ఆంధ్రపత్రిక)** :మానవ అక్రమ రవాణా నుండి రక్షించబడిన మరియు వ్యాపార లైంగిక దోపిడీ బాధితుల/ సెక్స్ వర్కర్ల కు ప్రాతినిధ్యం వహించే రాష్ట్ర-స్థాయి ఫోరమ్ "విముక్తి" తరపున, తమరికి తెలియజేయునది ఏమనగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఈ రోజు భారతదేశంలోనే అత్యధిక సంఖ్యలో సెక్స్ వర్కర్లు 1.33 లక్షల మంది (భారత ప్రభుత్వ ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఇటీవల నిర్వహించిన అధ్యయనం ప్రకారం) ఉన్న రాష్ట్రంగా గుర్తించబడింది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి డేటా ప్రకారం, ఉమ్మడి కృష్ణా జిల్లాలో 15 వేల మంది సెక్స్ వర్కర్లు ఉండగా ఒక్క విజయవాడ కార్పొరేషన్‌లోనే దాదాపు 8 వేల మంది ఉన్నారు. ముఖ్యంగా కోవిడ్ అనంతర సవాళ్ల నేపథ్యంలో మేము తీవ్రమైన కష్టాలను ఎదుర్కొంటున్నాము మరియు ఇటీవలి వరదలు అగ్నికి ఆజ్యం పోసినట్లుగా మా జీవితాలను ప్రభావితం చేశాయి. తత్ఫలితంగా, మేము అత్యంత వినాశకరమైన సామాజిక-ఆర్థిక పరిస్థితుల కారణంగా మా విముక్తి సభ్యులలో చాలా మంది రుణాల కోసం ప్రైవేట్ వడ్డీ వ్యాపారులపై (మనీ లెండర్లపై) ఆధారపడవలసి వచ్చింది. దురదృష్టవశాత్తూ, ఇది భయంకరమైన వేధింపులకు, దోపిడీకి దారితీసింది మరియు నియంత్రణ లేని, క్రమబద్ధీకరించని ఈ వడ్డీ వ్యాపారులు వసూలు చేసే అధిక వడ్డీ రేట్ల కారణంగా మేము తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నాము. మరో విషయం తమరి దృష్టికి తీసుకురావడమేమనగా, మీరు యునైటెడ్ ఆంధ్ర ప్రదేశ్ కి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, కాల్ మనీ సమస్య విపరీతంగా పెరిగిపోయి, ఇది చాలా మంది మహిళలను దారుణంగా వేధింపులకు, దోపిడీకి గురిచేయడమే కాక ఎంతోమందిని వ్యాపార లైంగిక దోపిడీ కోసం అక్రమరవాణా చేయబడడం జరిగింది. ఈ నేపథ్యంలో, మీ గౌరవనీయమైన ప్రభుత్వం కాల్ మనీకి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా ఆంధ్రప్రదేశ్ రుణదాతల చట్టం, 1934 ను రద్దు చేస్తూ ఆంధ్రప్రదేశ్ మనీ లెండర్స్ యాక్ట్, 2017 ను అసెంబ్లీ లో ఆమోదించి, రాష్ట్రపతి ఆమోదం కోసం కేంద్ర ప్రభుత్వానికి సమర్పించింది. కానీ, తదుపరి ప్రభుత్వం ప్రతిపాదిత చట్టాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసి, దాని అమలు కోసం అవసరమైన చర్యలు తీసుకోకుండా



అర్థాంతరంగా వదిలేసింది. ఫలితంగా ఈ చట్టం ఇప్పటికీ అమలుకు నోచుకోలేదు. ఈ నెల మొదటి వారంలో విజయవాడ మరియు చుట్టుపక్కల ప్రాంతాల్లో ఇటీవలి ఆకస్మిక వరదలు మానవ అక్రమ రవాణా మరియు వ్యాపార లైంగిక దోపిడీ భాదితుల పై సామాజిక-ఆర్థిక మరియు ఆరోగ్య పరంగా తీవ్రమైన ప్రభావాన్ని చూపి వారి జీవితాలను మరింత నాశనం చేశాయి. మా దయనీయ పరిస్థితుల కారణంగా ఎటువంటి చట్టపరమైన విధానాలు మరియు జవాబుదారీతనం లేకుండా నిర్వహించే వారి అనైతిక పద్ధతులకు లోబడి ఉన్న ప్రైవేట్ మనీ లెండర్ల నుండి రుణాలు తీసుకోవాల్సి వచ్చింది. ఈ వడ్డీ వ్యాపారులు వడ్డీ రేట్లను చాలా ఎక్కువగా వసూలు చేస్తున్నారు, తిరిగి చెల్లించడం తరచుగా అసలు తీసుకున్న మొత్తం కంటే ఎక్కువగా ఉంటుంది, చాలా మందిని ఇది తీవ్రమైన రుణ ఉచ్చులలోకి నెట్టివేస్తుంది. ఈ చట్టపరమైన లొసుగులు ముఖ్యంగా వ్యాపార లైంగిక దోపిడీ బాధితులకు తీవ్ర బాధను కలిగిస్తోంది. ఈ కారణంగా వారిని మరింత దయనీయ స్థితివైపు నడిపిస్తోంది. ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకుని, తమరు దయచేసి ఆంధ్రప్రదేశ్ మనీ లెండింగ్ యాక్ట్, 2017 ని వెంటనే తిరిగి పునరుద్ధరించాలని, అమలు చేయాలని కోరుతున్నాం. ఆయా చట్టాల్లో ఈ క్రింది సవరణలను చేర్చాలని మనవి:

1. ప్రైవేట్ రుణదాతలను తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించడం మరియు వారికి క్రమం తప్పకుండా ఆడిట్లు జరపడం. 2. రుణాలపై వడ్డీ రేట్లను పరిమితికి చేర్చడం. 3. రుణదారులకు చట్టపరమైన రక్షణ కల్పించడం. 4. చట్టవిరుద్ధ రుణదారులకు చట్టపరమైన చర్యలు. 5. రుణదారులపై వేధింపులు చేసిన వారిపై కఠిన చర్యలు. ఈ విషయానికి సంబంధించిన అంశాలు అత్యవసరమైనవి. ఈ సమస్య అత్యవసర పరిస్థితిగా ఉన్నదని ఇంతకుమించి చెప్పలేము. ఇప్పటికే ఉన్న ఆర్థిక సవాళ్లకు తోడు, విజయవాడలో ఇటీవల సంభవించిన వరదలు మా సభ్యుల పరిస్థితిని మరింత దిగజార్చాయి, అనేక మందిని నిరాశ్రయులుగా మార్చి, వారిని మరింత అప్పుల చక్రంలోకి నెట్టివేస్తున్నాయి. తక్షణ చట్టపరమైన రక్షణలు లేకుండా ఉంటే, వేలాది మంది భాదితుల ప్రాణాలు మరియు జీవనాధారాలు ప్రమాదంలో పడే అవకాశం ఉంది. అంతేకాక, సమాజంలోని అత్యంత సున్నితమైన వర్గాలకు నేరుగా ఆర్థిక సహాయాన్ని అందించేందుకు అన్ కండిషనల్ క్యాష్ ట్రాన్స్‌ఫర్స్ ప్రారంభించాలన్న అభ్యర్థనను కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని మేము కోరుతున్నాము. ఇది కేవలం తక్షణ ఉపశమనాన్ని అందించడమే కాకుండా, వ్యక్తులు తమ ప్రాథమిక అవసరాలను తీర్చుకునేందుకు శక్తినిచ్చి, దోపిడీ, రుణ చక్రాల నుండి బయట పడటానికి సహాయపడుతుంది. ఇతర ప్రాంతాల నుండి వచ్చిన సాక్ష్యాల ఆధారంగా అన్ కండిషనల్ క్యాష్ ట్రాన్స్‌ఫర్స్ పేదరికాన్ని తగ్గించడంలో మరియు ఆర్థిక స్థిరత్వాన్ని ప్రోత్సహించడంలో ప్రభావవంతమైన సాధనం అని చూపిస్తున్నాయి. మీ గౌరవనీయ నాయకత్వం కింద రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ మనీ లెండింగ్ యాక్ట్, 2017ని త్వరగా అమలు చేసి, వంటి చర్యలను అమలు చేస్తుందని, అప్పు మరియు దోపిడీ చక్రాలలో చిక్కుకున్న వారి బాధలను తగ్గించడంలో సహాయపడుతుందని మేము గాఢంగా ఆశిస్తున్నాము. ఈ చట్టం అమలుకు అవసరమైన చర్చలు, సహకారాలు లేదా సంప్రదింపుల కోసం మేము అందుబాటులో ఉన్నాము. ఈ విషయాన్ని ఒక అత్యవసర పరిస్థితి గా పరిగణిస్తూ తగిన చర్యలు చేపడతారని నమ్ముతూ, తమరి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో అత్యంత సున్నితమైన మరియు బలహీనమైన వర్గాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని తగిన చర్యలు తీసుకుంటుందని విశ్వసిస్తున్నాము.

## టీటీడీకి గోవిందస్వామి భక్త సమాజం కూరల వితరణ



**విజయవాడ సెప్టెంబర్ 22 (ఆంధ్రపత్రిక) :** గోవిందస్వామి భక్త సమాజం సింగపూర్ సంస్థ ప్రతినిధులు విజయవాడ నుండి తిరుమల తిరుపతి దేవస్థానానికి వితరణగా పంపించే కూరగాయల లారీని ఆంధ్రప్రదేశ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వైవి ఈశ్వరరావు ఆదివారం ఉదయం జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. తొలుత లారీకి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఏటా తిరుమలకు 4 లారీల కూరగాయలు



పంపుతున్నామని, 186 వ లారీ పది టన్నుల కూరగాయలతో తిరుమలకు విజయవాడ నుంచి బయల్దేరిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర లారీ యాజమానుల సంఘం కోశాధికారి నా దెండ్ల కృష్ణ, సంస్థ ప్రతినిధులు చలసాని శ్రీనివాస్, ఏనుగుల గాంధీ,శ్రీ గుమ్మడి నరసింహారావు, శ్రీవెంకటేశ్వరస్వామి భక్తసమాజం సభ్యులు పాల్గొన్నారు.

# ప్రకృతి పరిరక్షణకై పరిశుభ్రతకు ప్రతిఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలి

## ఎన్.సి.సి గ్రూపు హెడ్ క్వార్టర్స్ గుంటూరు గ్రూప్ కమాండర్ కల్నల్ ఎస్.ఎం చంద్రశేఖర్





**గుంటూరు , సెప్టెంబర్ 22( ఆంధ్రపత్రిక ):** పరిశుభ్రమైన భారతదేశాన్ని రూపొందించేందుకు పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ ప్రతి ఒక్కరు పని చేయాలని ఎన్.సి.సి గ్రూపు హెడ్ క్వార్టర్స్ గుంటూరు గ్రూప్ కమాండర్ కల్నల్ ఎస్.ఎం చంద్రశేఖర్, 25 ఆంధ్ర బెటాలియన్ ఎన్.సి.సి. కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ సిఎస్ సిద్దు అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం స్థానిక కృష్ణ నగర్ లోని 25 ఆంధ్ర బెటాలియన్ కార్యాలయం నుండి గుంటూరు నగరంలోని వివిధ కాలేజీలకు సంబంధించిన 25 ఆంధ్ర బెటాలియన్ ఎన్.సి.సి క్యాడేట్స్ తో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రూప్ కమాండర్ కల్నల్ ఎస్.ఎం చంద్రశేఖర్, 25 ఆంధ్ర బెటాలియన్ ఎన్.సి.సి. కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ సిఎస్ సిద్దు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని ముఖ్యంగా పాఠశాలలు, రైల్వే స్టేషన్ లు, బస్టాండ్ సెంటర్ లు ప్రభుత్వ కార్యాలయాల వద్ద పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత నివ్వాలన్నారు. రాబోయే భవిష్యత్తు తరాలకు మంచి ప్రకృతిని ఇవ్వాలని, మంచి సమాజం నిర్మిద్దామని ఆయన సూచించారు. భారత దేశాన్ని పచ్చగా చేయడానికి ప్రధానమంత్రి మోడీ ప్రారంభించిన స్వచ్ఛ భారత్ మిషన్ 2026 సంవత్సరం వరకు కొనసాగుతుందన్నారు. ప్లాస్టిక్ వస్తువులు భూమిలో కలవడానికి 400 సంవత్సరాలు సమయం పడుతుందనే విషయాన్ని ప్రజలు గుర్తించాలని సూచించారు. ప్లాస్టిక్ వాడకాన్ని క్రమేపి పూర్తిగా తగ్గించాలన్నారు. పర్యావరణానికి హాని కలిగించే వాటిని ప్రతి ఒక్కరు గుర్తించి, వాటి వినియోగం మానాలని ప్రజలకు విస్తృతమైన అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వస్తువుల వినియోగం మనుషులకు ఎంతో నష్టం కలిగిస్తుందన్నారు.

క్యాన్సర్ వ్యాధికి కారకాలుగా మారుతాయన్నారు. ప్రజల ఆయుష్షు పెరగాలంటే ప్రకృతి సహకరించేలా పర్యావరణం పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ముఖ్యంగా ప్రకృతిని ప్రేమిస్తే ప్రకృతి ప్రజలను ప్రేమిస్తుందని ప్రకృతికి విఘాతం కలిగిస్తే ప్రకృతి ఉగ్రరూపానికి మానవుడు తట్టుకునే పరిస్థితి ఉండదు అన్నారు. ప్రతి ఒక్కరు కూడా ప్రకృతిని పరిరక్షిస్తూ పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 25 ఆంధ్ర బెటాలియన్ లెఫ్టినెంట్ కల్నల్ దీపక్ కుమార్ శర్మ, ఎన్.సి.సి గ్రూపు హెడ్ క్వార్టర్స్ లెఫ్టినెంట్ కల్నల్ మనోజ్ కుమార్, లెఫ్టినెంట్ కల్నల్ దీపక్ సింగ్.పి, 25 ఆంధ్ర బెటాలియన్ సుబేదార్ మేజర్ విజయ్ మోహితే, మరియు పి.ఐ స్టాఫ్ (ఆర్మీ సిబ్బంది) తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను బాధితుల సర్వే పక్కాగా చేశాము



**బాపట్ల,సెప్టెంబర్ 22( ఆంధ్రపత్రిక ):** ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరద విపత్తునకు జలదిగ్బంధంలో చిక్కుకున్న కుటుంబాలన్నింటిని పక్కాగా సర్వే చేశామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. వరద విపత్తునకు గురైన ఆయా జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర రెవిన్యూ శాఖ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్ పి సిసోడియ ఆదివారం వీక్షణ సమావేశం నిర్వహించారు. బాపట్ల జిల్లాలో నష్టం జరిగిన పరిస్థితులను ఆయన అడిగి తెలుసుకున్నారు. సచివాలయాల వద్ద అర్హుల జాబితా నోటీసు బోర్డులో ప్రచురించాలన్నారు. సర్వేలో నమోదు కాని వారు తమ సమస్యలపై ఫిర్యాదులు చేసుకోవడానికి సచివాలయంలో లాగిన్ ఇస్తామని చెప్పారు. కృష్ణానది పరివాహక ప్రాంతమైన బాపట్ల జిల్లాలోని 24 లంక గ్రామాల ప్రజలకు పూర్తిగా నష్టం వాటిల్లిందని సిసోడియాకు జిల్లా కలెక్టర్ వెంకట మురళి వివరించారు. ఆ గ్రామాలన్నీ జలదిగ్బంధంలో ఉండగా తదుపరి సహాయక చర్యలు చేపట్టామన్నారు. సర్వే బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటించి పక్కాగా సర్వే నిర్వహించాయన్నారు. 499 మంది లబ్ధిదారుల ఈకేవైసీ ప్రక్రియ మిగిలిపోయిందన్నారు. సాంకేతిక సమస్యలు తలెత్తడంతో 200 మంది వివరాలు సర్వే యాప్ లోనే సూపర్వైజర్ లాగిన్ లో ఉండిపోయాయని చెప్పారు. మరో 250 మంది వివరాలకు సర్వే చేసిన వారి ఐడి నెంబర్ చూపడం లేదన్నారు. 490 చిన్న చిన్న సమస్యలు తలెత్తయని వాటి పరిష్కారానికి అనుమతి ఇవ్వాలన్నారు. వరద నష్టపరిహారానికి అర్హులైన వారి జాబితా సచివాలయాల వద్ద ప్రకటిస్తామన్నారు. సామాజిక తనిఖీ ప్రక్రియ జరుగుతుందన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే లంక గ్రామాలలోని ప్రజలు ఫిర్యాదులు చేసుకోవడానికి సచివాలయాలకు లాగిన్ కేటాయించాలన్నారు. ప్రజలు ఎవరైనా ఆన్ లైన్ లో తమ పేర్లు చూసుకోవడానికి పబ్లిక్ డొమైన్ లో వివరాలను నిక్షిప్తం చేస్తామన్నారు.ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, జల వనరులు, వ్యవసాయ, మత్స్యశాఖ అధికారులు మల్లికార్జున, రామకృష్ణ, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## రెస్టారెంట్లు లాడ్జిలు, రిసార్ట్సుల నిర్వాహకులు బాధ్యతగా ఉండాలి




**బాపట్ల, సెప్టెంబర్ 22 (ఆంధ్రపత్రిక) :** జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఐపీఎస్ ఆదేశాలతో జిల్లా పోలీస్ అధికారులు వారి పరిధిలోని రెస్టారెంట్లు, డాబాలు, హోటల్లు, లాడ్జ్ లు, రిసార్ట్స్ లలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలను గుర్తించి అడ్డుకట్ట వేయడమే ముఖ్య ఉద్దేశంతో ఈ తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సమయంలో అనుమానాస్పద వ్యక్తుల వివరాలు సేకరించి వారి గుర్తింపు పత్రాలు పరిశీలించారు.ఎస్పి మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేసేందుకు, నేరస్థులను గుర్తించేందుకు, అక్రమ మద్యం విక్రయాలను నిరోధించేందుకు, అనుమతి లేని ప్రదేశాలలో మద్యం సేవించి ఇతరులకు ఇబ్బందికరంగా వ్యవహరించే వారిపై చర్యలు తీసుకునేందుకు రాత్రి జిల్లా లోని రెస్టారెంట్లు, డాబాలు, హోటల్లు, లాడ్జ్ లు, రిసార్ట్స్ లను పోలీసు అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు .ఫ్యామిలీ రెస్టారెంట్లు, డాబాలు, హోటల్లు నిర్వాహకులు అక్రమంగా మద్యం నిల్వ చేసిన, విక్రయించిన, మద్యం సేవించడానికి అవకాశం కల్పించిన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. హోటల్లు, లాడ్జ్ లు, రిసార్ట్స్ లలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకోకుండా వాటి నిర్వహకులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. బస చేసే వారి యొక్క పూర్తి వివరాలను రిజిస్టర్ లో సక్రమంగా నమోదు చేసుకోవాలన్నారు. వారు ఏ కారణంచేత వచ్చి ఉంటున్నారు. ఎన్ని రోజులు ఉంటారు. ఎక్కడి నుండి వచ్చారు. అను వివరాలు తెలుసుకొని గుర్తింపు పత్రాలు పరిశీలించాలన్నారు. బస చేసిన వారి కదలికల పై అనుమానం తలెత్తిన, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకునే అవకాశం ఉన్నా సంబంధిత పోలీస్ అధికారులకు వెంటనే సమాచారం అందించాలని నిర్వాహకులకు సూచించారు. నిర్వాహకులు ఎవరైనా ఆ సాంఘిక కార్యకలాపాలను ప్రోత్సహిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.జిల్లాలో శాంతి భద్రతలకు ఎటు వంటి విఘాతం కలగకుండా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసు కుంటుం దన్నారు. శాంతి భద్రతలను పరిరక్షించేందుకు ఈ తరహా తనిఖీలు నిరంతరంగా కొనసాగుతాయన్నారు. తనిఖీలు నిర్వహించే సమయంలో ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# గిన్నీస్ బుక్‌లో చిరంజీవికి స్థానం దక్కటం తెలుగు ప్రజలందరికీ గర్వకారణం

## రాష్ట్ర చిరంజీవి యువత నాయకులు, జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి




**గుంటూరు , సెప్టెంబర్ 22( ఆంధ్రపత్రిక ):** భారతదేశ చలన చిత్ర పరిశ్రమలో డాన్సుల విభాగంలో ప్రపంచ రికార్డు సాధించిన తొలి నటుడు పద్మవిభూషణ్, డాక్టర్ చిరంజీవి దేశం గర్వించదగ్గ మహానటుడని రాష్ట్ర చిరంజీవి యువత నాయకులు, జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. డాన్సుల విభాగంలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చిరంజీవికి స్థానం దక్కటం పట్ల అయన ఆదివారం హర్షం వ్యక్తం చేశారు. తన 150 సినిమాల్లో డాన్సులతో పసి పిల్లల దగ్గర నుంచి పండు ముసలి వాళ్ళ వరకు అలరించిన ఒకే ఒక నటుడు చిరంజీవంటూ కొనియాడారు. దక్షిణ భారతదేశంలో చిరంజీవి సాధించిన రికార్డులు, పొందిన అవార్డులు మరే నటుడు సాధించలేదని భవిష్యత్ లో ఎవరూ కూడా సాధించలేరంటూ వ్యాఖ్యానించారు. 3 నంది , 9 ఫిలింఫేర్ అవార్డులతో పాటూ రఘుపతి వెంకయ్యనాయుడు, పద్మభూషణ్, పద్మవిభూషణ్ వంటి దేశం అత్యున్నత పురస్కారాలు చిరంజీవిని వెతుక్కుంటూ వచ్చాయన్నారు. అతి తొందరలోనే భారతరత్న కూడా చిరంజీవిని వరిస్తుదంటూ బాష్యం చెప్పారు. తెలుగుజాతికి దొరికిన ఆణిముత్యం చిరంజీవని ఆయనకు ప్రజల ఆశీస్సులు భగవంతుని ఆశీర్వాదాలు సదా ఉండాలని ఆళ్ళ హరి అభిలాషించారు.

# గుంటూరు అశోక్‌నగర్‌లో సిప్ అబాకస్ నూతన బ్రాంచ్ ప్రారంభోత్సవం



**గుంటూరు , సెప్టెంబర్ 22 ( ఆంధ్రపత్రిక ):** విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించాలని సిప్ అబాకస్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ హెడ్ గోపాలకృష్ణ పేర్కొన్నారు.

ఆదివారం స్థానిక అశోక్ నగర్ 4/3 లో నూతనంగా ఏర్పాటు చేసిన సిప్ అబాకస్ ఇంటర్నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం నూతన బ్రాంచ్ ప్రారంభోత్సవం జరిగి ంది. ఈ సందర్భంగా గుంటూరు నగరంలో 1 నుండీ 7 వ తర గతి చదువుతున్న ప్రైవేట్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు కల రింగ్ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మీడి యాతో మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకత వారిలో ఉన్న కాన్సన్ట్రేషన్ లెవెల్స్ ను పెంపొందించుకోవడానికి మరియు విజువల్ మెమరీ, ఐక్యూ లెవెల్స్ ను పెంపొందించుకోవడానికి ఎంతో దోహదపడుతుందని అన్నారు. గణిత ంలో మంచి ప్రావీణ్యత సాధించేందుకు, విద్యార్థుల యొక్క జ్ఞాప క శక్తిని మరియు ఏకాగ్రతను పెంపొందించేందుకు అతి సులువైన పద్ధతులలో అబాకస్ పై శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ముఖ్య ంగా సిప్ అబాకస్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం అని ప్రపంచ వ్యాప్తంగా 12 దేశాల్లో ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, యూఎస్ఏ, యూఏఈ వంటి ప్రముఖ దేశాలతో పాటు భారత దేశంలో 23 రాష్ట్రాలలో 950 బ్రాంచీలు కలిగి 375 పట్టణ ప్రాంతాలలో 5000 మంది మహిళ ఉపాధ్యాయులచే ప్రత్యేక బోధనా పద్ధతి లో విద్యార్థిని విద్యార్థులకు అబాకస్ పై శిక్షణ అందిస్తున్నట్లు తెలియజేశారు.

గుంటూరులో నూతనంగా అశోక్ నగర్ లో నూతన బ్రాంచ్ ను ప్రారంభించడం జరిగిందని ఈ బ్రాంచ్ నందు అత్యంత నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులచే అబకాస్ పై శిక్షణ అందిస్తున్నట్లు వారు తెలియజేశారు. ఈ సందర్భంగా కలర్ కాంపిటీషన్ లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులతో పాటు సర్టిఫికెట్ ను అందించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు హెడ్ మిల్కీ, మల్లికార్జున రావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# వరద బాధితులను ఆదుకున్న కస్టమ్స్, జీఎస్టీ అధికారులు

## 12 లక్షల విలువైన నాలుగు లారీల వస్తు సామాగ్రి పంపిణీ




**గుంటూరు , సెప్టెంబర్ 22 ( ఆంధ్రపత్రిక ):** వరద.ప్రభావిత ప్రాంతాల్లో రెండు రోజులు పాటు నిరంతర సేవలు అందించి, ముంపు నుండి బాధితులను కాపాడిన కస్టమ్స్,జి.ఎస్.టి అధికారులు ఇప్పుడు అదే బాధితులకు అండగా నిలుస్తూ, సాయం చేసేందుకు ముందుకు వచ్చారు. కేంద్ర కస్టమ్స్, జి.ఎస్.టి కమిషనర్ సాధు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఆశాఖ అధికారులు ఆదివారం విజయవాడలోని పలు ముంపు ప్రాంతాలలోని బాధితులకు నాలుగు లారీల సరుకును వస్తు, వస్త్ర రూపేణా అందచేసారు.

ఆటోనగర్ కస్టమ్స్ రాష్ట్ర కార్యాలయం వద్ద రిలీఫ్ కిట్లతో కూడిన నాలుగు వాహనాలకు కస్టమ్స్, జీఎస్టీ కమిషనర్ సాధు నరసింహారెడ్డి ఆదివారం జెండా ఊపి, ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ వరద బాధితులకు సాయం అందించేందుకు' బాక్స్ ఆఫ్ కైండ్ నెస్, అనే కార్యక్రమం ద్వారా ఎనిమిది రోజుల పాటు ఎ.పి లోని పలు కస్టమ్స్, జీఎస్టీ శాఖా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సహాయ శిబిరాల ద్వారా ఎన్నోనో విలువైన వస్తు సామాగ్రి, నిత్యావసర సరుకులు, పలు రకాల వస్త్రాలు సేకరించామన్నారు. ఈ సేవలో బాధితుల కోసం పన్నెండు లక్షల విలువైన, పద్నాలుగు వందల రిలీఫ్ కిట్ లు రూపొందించబడ్డాయని, వీటిని విజయవాడలోని కండ్రిక, వైయస్ఆర్ కాలనీ, వాంబే కాలనీ, రాజీవ్ నగర్ ప్రాంతాలలోని పేద కుటుంబాలకు అందచేస్తున్నట్లు తెలిపారు. బాధిత కుటుంబాలను తమ సిబ్బంది ద్వారా ముందుగానే గుర్తించి, వారికి ముందుగా టోకెన్లు ఇవ్వడం వల్ల పంపిణీ సజావుగా జరుగుతుందన్నారు. స్వచ్ఛా భారత్ మిషన్ పదవ వార్షికోత్సవం లో ముంపు బాధితులకు స్వచ్ఛతమైన సేవలందించగలిగే తమ లక్ష్యం నెరవేరిందన్నారు. బాధితులకు సాయం అందించేందుకు తమ ఉద్యోగులు చేయూతనివ్వడం అభినందనీయమన్నారు.

వస్తు పంపిణీ కార్యక్రమంలో ఐ ఆర్ ఎస్ అధికారులు కాకర్ల ప్రశాంత్ కుమార్, బి.లక్ష్మినారాయణ, బి.రవికుమార్, ఎం.నాగరాజు, జి.సీతారామరాజు జీఎస్టీ సూపరింటెండెంట్లు గాదె శ్రీనివాసరెడ్డి, ఈశ్వర్, చిట్టె వేంకటేశ్వరరావు, శ్రీకాంత్, సురేష్, కాకర్ల , శాఖమూరి,ప్రశాంత్ తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఎన్డీయే ప్రభుత్వ పాలనపై జలీల్‌ఖాన్ ప్రచారం



**విజయవాడ పశ్చిమ, సెప్టెంబర్ 22, (ఆంధ్రపత్రిక) :** రాష్ట్రంలోని ఎన్డీయేకూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తోందని టిడిపి మాజీ శాసనసభ్యులు జలీల్ ఖాన్ అన్నారు. రాష్ట్రంలో టిడిపి ఆధ్వర్యంలోని జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తయిన సందర్భంగా విజయవాడ రాజరాజేశ్వరి పేటలో ఆదివారం పర్యటించారు. ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి వందరోజుల పాలనలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా జలీల్‌ఖాన్ మాట్లాడుతు సంక్షోభంలోనూ సంక్షేమం అందించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు విజయవంతమయ్యారన్నారు. పవన్ కళ్యాణ్ ఫ్యాక్టర్, బిజెపి పై సానుకూలత, చంద్రబాబుపై ప్రజల్లో నమ్మకం ఏర్పడడంతో కూటమి ప్రభుత్వానికి ప్రజలు అనూహ్యమైన విజయాన్ని ఇచ్చారన్నారు. రాజధాని అమరావతి మొదలు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని జలీల్ ఖాన్ తెలిపారు. కార్యక్రమంలో కూటమి నేతలు సున్నా కృష్ణ, రౌతు వాసు, ఆది, పులిచేరి రమేష్, లింగం శివప్రసాద్, వాసు, గాయత్రి ,వసుంధర, నజియా , మల్లెపు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# దుర్భేసుల మీరావలి ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం



**విజయవాడ పశ్చిమ, సెప్టెంబర్ 22, (ఆంధ్రపత్రిక) :**భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం 45 వ డివిజన్ పరిధిలోని సితార సెంటర్లో సభ్యత్వ నమోదు ఇంచార్జ్ దుర్భేసుల మీరావలి ఆధ్వర్యంలో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని బిజెపి సభ్యత్వాన్ని నమోదు చేసుకోవడం జరిగింది. ఈసందర్భంగా బిజెపి నాయకులు దుర్భేసుల హుస్సేన్ మాట్లాడుతు బిజెపి పట్ల ప్రజల్లో మంచి ఆదరణ కనబడుతోందని చెప్పారు. ఈ కార్యక్రమం ఇంకా మూడు రోజులపాటు జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధికార ప్రతినిధి గన్నవరపు శ్రీనివాసరావు , బిజెపి నాయకులు దొడ్ల రాజా తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పాలనలో తిరుమల శ్రీవారికి అపచారం

## 45వ డివిజన్ జనసేన అధ్యక్షురాలు బొమ్ము గోవింద లక్ష్మి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ



**విజయవాడ పశ్చిమ, సెప్టెంబర్ 22,( ఆంధ్రపత్రిక ):** గత జగన్ ప్రభుత్వ పాలనలో తిరుమల శ్రీవారికి ఘోరమైన అపచారం జరిగిందని 45వ డివిజన్ జనసేన అధ్యక్షురాలు బొమ్ము గోవింద లక్ష్మి ఘాటుగా విమర్శించారు. ఆదివారం సాయంత్రం తిరుమల తిరుపతి దేవస్థానాన్ని అపవిత్రం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ 45వ డివిజన్లోని శ్రీ కోవిల్ అపార్ట్మెంట్స్ నుంచి కబేలా సెంటర్ మీదుగా సితార సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గోవింద లక్ష్మీ మాట్లాడుతూ తిరుమల శ్రీవారికి ద్రోహం చేసిన గత ప్రభుత్వంలోని ఏ అధికారిని అయినా సరే కఠినంగా శిక్షించాలని కోరారు. తిరుమల శ్రీవారి ప్రసాదాలను అపవిత్రం చేసిన వారిని ఎంతటి వారైనా శ్రీ వెంకటేశ్వర స్వామి వారు క్షమించబోరని హెచ్చరించారు. ఇది దేశద్రోహం కన్నా మహా పాపమని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకోవిల్ అపార్ట్మెంట్ ప్రెసిడెంట్ హరిబాబు, సెక్రటరీ మోతుకూరి వెంకట రామకృష్ణ ,తదితర కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

# నేడు ఒంగోలులో జరిగే స్త్రీ- పురుష సమానత్వం పై అవగాహన సదస్సును జయప్రదం చేయండి

## దార్ల కోటేశ్వరరావు - రీజినల్ కో-ఆర్డినేటర్ డి బి ఆర్ సి

DBRC

దళిత బహుజన వనరుల కేంద్రం

**కొరిశపాడు సెప్టెంబర్ 22 ( ఆంధ్రపత్రిక):** లింగ,సమానత్వం మానవ హక్కని మహిళలు తమ భయాన్ని వీడి గౌరవంగా, స్వేచ్ఛగా జీవించేందుకు అర్హులని డిబి ఆర్ సి రీజినల్ కో ఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు తెలిపారు.లింగ సమానత్వాన్ని పెంచి, పేదరికం తగ్గించేందుకు సాధికారత పొందిన మహిళలు దోహదపడటానికి కాకుండా తదుపరి తరానికి అవకాశాలను మెరుగుపరుస్తారని జగమెరిగిన సత్యమని కోటేశ్వరరావు తెలిపారు అయితే పలు రంగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించిన మహిళలకు సైతం సమానత్వం దక్కడం లేదు. అందులో భాగంగా స్త్రీ -పురుష సమానత్వం పై అవగాహన సదస్సు.నేడు అనగా23-09-24 వ తేదీన ఒంగోలులోని రైల్ పేట లోని సినార్డ్ కార్యాలయం నందు జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులగా కె.మాధురి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి.వసుందర డిఆర్ డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.రామాంజనేయులు సి డబ్ల్యూ సి చైర్మన్ జ్యోతి సుప్రియ సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ కె శ్యామ్ సునీల్ ప్రోగ్రాం ఆఫీసర్ జన శిక్షణ సంస్థ అల్లరి దేవకుమార్ డిబిఆర్సి డైరెక్టర్ ఎమ్ హేమలత మాన్ టరింగ్ ట్రైనింగ్ కో ఆర్డినేటర్ డిబిఆర్ సి పాల్గొంటారని డి బి ఆర్ సి రీజినల్ కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు తెలిపారు .

# 2025లో క్వాడ్ సదస్సుకు సిద్ధంగా భారత్

(మొదటిపేజీ తరువాయి)

ఈ సదస్సులో పాల్గొన్నారు. ఇండో- పసిఫిక్ దేశాలు పరస్పర సహకారంతో అభివృద్ధిలో, అన్ని రంగాల్లో ముందుకెళ్లాలని మోదీ ఆకాంక్షించారు. ఇండో- పసిఫిక్ రీజియన్‌లో క్యాన్సర్ టెస్టింగ్ కోసం 7.5 మిలియన్ డాలర్ల సాయం ప్రకటించారు మోదీ. అయితే.. హిందూ మహాసముద్రంలో నాయకత్వ పాత్ర పోషించినందుకు ప్రధాని మోదీ, భారతదేశాన్ని క్వాడ్ లీడర్స్ అభినందించారు. జపాన్ ప్రధాని కిషిడా ప్రధాని మోదీని అభినందిస్తూ, వాయిస్ ఆఫ్ గ్లోబల్ సౌత్ సమ్మిట్‌ల నిర్వహణకు ఆయన చేసిన చొరవను ప్రస్తావించడంతోపాటు.. మద్దతు ప్రకటించారు. ప్రధాని మోదీ హయాంలో హిందూ మహాసముద్రంలో భారతదేశం ప్రధాన శక్తి అని ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీస్ చెప్పారు. హిందూ మహాసముద్రంలో భారతదేశం అనుభవం, నాయకత్వం నుండి అమెరికా నేర్చుకోవలసిన విషయాలు ఉన్నాయని బైడెన్ ఈ సందర్భంగా చెప్పినట్లు తెలుస్తోంది.. క్వాడ్‌ను ప్రపంచ శక్తిగా అభివర్ణించిన ప్రధాని మోదీ.. భాగస్వామిగా ఉండటం, సహకరించడానికి ఎల్లప్పుడూ సిద్ధమని చెప్పారు. బైడెన్‌తో జరిగిన భేటీ తర్వాత భారత్‌లో సర్వైకల్ క్యాన్సర్ చికిత్స విధానంపై మాట్లాడారు ప్రధాని మోదీ. భారత్‌లో సర్వైకల్ క్యాన్సర్‌కి ట్రీట్‌మెంట్ విజయవంతంగా కొనసాగుతోందన్నారు మోదీ. మందులను తక్కువ ధరకు అందించేందుకు తాము ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. సర్వైకల్ క్యాన్సర్ చికిత్స విధానాన్ని ఇతర దేశాలకు తెలియజేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని మోదీ ఈ సందర్భంగా తెలిపారు. 2025లో క్వాడ్ సదస్సు నిర్వహించేందుకు భారత్ సిద్ధంగా ఉందని చెప్పుకొచ్చారు. ఇక న్యూయార్క్‌లోని యూఏ జనరల్ అసెంబ్లీలో ఫ్యూచర్ సదస్సులో కూడా మోదీ పాల్గొననున్నారు. అదే విధంగా పలువురు వ్యాపారవేత్తలో మోదీ సమావేశమవుతారు. ఈ సందర్భంగా భారత్‌లో పెట్టుబడుల అంశంపై చర్చించే అవకాశాలు ఉన్నాయి. ఇదిలా



ఉంటే ప్రధాని హోదాలో మోదీ అమెరికా పర్యటన వెళ్లడం ఇది తొమ్మిదో సారి కావడం విశేషం. ఇప్పటి వరకు తొమ్మిది మంది భారత ప్రధానులు అధికారికంగా అమెరికా పర్యటన వెళ్లారు. ఇక క్వాడ్ సమావేశంలో మోదీ మాట్లాడుతూ.. ఇండో- పసిఫిక్ దేశాలు పరస్పర సహకారంతో అభివృద్ధిలో, అన్ని రంగాల్లో ముందుకెళ్లాలని మోదీ ఆకాంక్షించారు. హిందూ మహాసముద్రంలో నాయకత్వ పాత్ర పోషించినందుకు ప్రధాని మోదీ, భారతదేశాన్ని క్వాడ్ లీడర్స్ అభినందించారు. జపాన్ ప్రధాని కిషిడా ప్రధాని మోదీని అభినందిస్తూ, వాయిస్ ఆఫ్ గ్లోబల్ సౌత్ సమ్మిట్‌ల నిర్వహణకు ఆయన చేసిన చొరవను ప్రస్తావించడంతోపాటు.. మద్దతు ప్రకటించారు. ప్రధాని మోదీ హయాంలో హిందూ మహాసముద్రంలో భారతదేశం ప్రధాన శక్తి అని ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీస్ చెప్పారు. హిందూ మహాసముద్రంలో భారతదేశం అనుభవం, నాయకత్వం నుంచి అమెరికా నేర్చుకోవాల్సిన విషయాలు ఉన్నాయని బైడెన్ ఈ సందర్భంగా చెప్పినట్లు తెలుస్తోంది. క్వాడ్‌ను ప్రపంచ శక్తిగా అభివర్ణించిన ప్రధాని మోదీ.. భాగస్వామిగా ఉండటం, సహకరించడానికి ఎల్లప్పుడూ సిద్ధమని చెప్పారు. భారత్-అమెరికా మధ్య రక్షణ, వాణిజ్య బంధం బలపడుతోంది. ఈ క్రమంలోనే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన కిల్లర్ డ్రోన్లను అమెరికా నుంచి భారత్ కొనుగోలు చేయనుంది. ఈ ఒప్పందాన్ని ప్రధాని నరేంద్ర మోదీ, అధ్యక్షుడు జో బిడెన్ ఖరారు చేశారు. మరోవైపు భారత్, అమెరికా మధ్య రక్షణ, వాణిజ్య బంధం బలపడుతోంది. ఈ క్రమంలోనే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన కిల్లర్ డ్రోన్లను అమెరికా నుంచి భారత్ కొనుగోలు చేయనుంది. ఈ ఒప్పందాన్ని ప్రధాని నరేంద్ర మోదీ, అధ్యక్షుడు జో బిడెన్ ఖరారు చేశారు. భారతదేశం అమెరికా నుండి 31 ఎంక్యూ-9బి (16 స్కై గార్డియన్, 15 సీ గార్డియన్) రిమోట్‌గా పైలట్ చేసే విమాన డ్రోన్లను కొనుగోలు చేయబోతోంది. ఈ డ్రోన్ల ధర దాదాపు 3 బిలియన్ డాలర్లు. గత ఏడాది జూన్‌లో, రక్షణ మంత్రిత్వ శాఖ అమెరికా నుండి గాలి నుండి ఉపరితల క్షిపణులు, లేజర్-గైడెడ్ బాంబులతో కూడిన 31 ఎంక్యూ-9బి స్కై గార్డియన్, సీ గార్డియన్ సాయుధ డ్రోన్లను కొనుగోలు చేయడానికి ఆమోదించింది. భారత్-అమెరికా డిఫెన్స్ ఇండస్ట్రియల్ కోఆపరేషన్ రోడ్‌మ్యాప్‌ను మోదీ, బిడెన్ ప్రశంసించారు. ఈ రోడ్‌మ్యాప్ కింద, భారీ పరికరాలు, జెట్ ఇంజిన్లు, మందుగుండు సామగ్రి, గ్రౌండ్ మొబిలిటీ సిస్టమ్‌ల వంటి ఆయుధాల తయారీని చేర్చారు. ఈ ముఖ్యమైన సహకారంలో, లిక్విడ్ రోబోటిక్స్, భారత సముద్ర రక్షణ ఇంజనీరింగ్, సముద్ర భద్రతను పెంపొందించడానికి మానవరహిత ఉపరితల వాహనాల ఉత్పత్తికి కూడా ప్రాధాన్యత ఇవ్వనుంది. ఈ సమావేశంలో, యుఎస్-ఇండియా సిఇఒ ఫోరమ్‌కు కో-ఛైర్‌గా ఉన్న రెండు కంపెనీలు లాక్‌హీడ్ మార్టిన్ మరియు టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ మధ్య సి-130జె సూపర్ హెర్క్యులస్ ఎయిర్‌క్రాఫ్ట్‌పై టీమ్ ఒప్పందాన్ని ఇరువురు నేతలు అభినందించారు.

# తప్పు జరిగి ఉంటే క్షమించం

- టీటీడీపై శ్వేతపత్రం విడుదల చేయాలి
- తిరుమల లడ్డూను మహా ప్రసాదంగా భావిస్తాం-పవన్
- ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్

**అమరావతి,సెప్టెంబరు 22 (ఆంధ్రపత్రిక):** వైకాపా పాలనలో ఆలయాలు ధ్వంసమయ్యాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విమర్శించారు. తిరుమల లడ్డూ కల్తీ ఘటనను నిరసిస్తూ ఆయన ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టారు. గుంటూరు జిల్లా నంబూరులోని దశావతార వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దీక్ష ప్రారంభించారు. 11 రోజుల పాటు ఆయన దీక్ష కొనసాగించనున్నారు. అనంతరం తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్నారు. దీక్ష చేపట్టిన అనంతరం పవన్ కల్యాణ్ మాట్లాడారు. గత ప్రభుత్వంలో రథాలు తగులబెట్టారని.. ఆలయాలను అపవిత్రం చేశారని విమర్శించారు. రాముడి విగ్రహంలో తల తొలగిస్తే ఆనాడు పోరాడామన్నారు. ఏ మతమైనా మనోభావా లు దెబ్బతినకూడదన్నారు. ప్రసాదాల కల్తీ, నాణ్యత లేమి గురించి గతంలోనే చెప్పామని పవన్ గుర్తుచేశారు. ఈ సందర్భంగా జగన్ తీరుపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల లడ్డూను మహా ప్రసాదంగా భావిస్తా మన్నారు. గత ప్రభుత్వం సంస్కరణల పేరుతో అనేక మార్పులు చేసింది. వైకాపా హయాంలో అన్ని వ్యవస్థలు దెబ్బతిన్నాయన్నారు. తప్పు జరిగి ఉంటే క్షమించేదు లేదు అన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో నిన్న మధ్యాహ్నం క్యాంపు కార్యాలయంలో సమావేశమైన టీటీడీ ఈవో జె.శ్యామలరావు. గత పాలక మండలి హయాంలో తిరుమల పవిత్ర ప్రసాదం లడ్డు తయారీలో కల్తీ నెయ్యి వినియోగించిన అంశంపై వివరాలు తెలియచేశారు.

# వైఎస్ జగన్ ఇంటి ముందు బీజేవైఎం ఆందోళన

**విజయవాడ,సెప్టెంబరు 22 (ఆంధ్రపత్రిక):** తాడేపల్లిలోని జగన్ ఇంటిని తాకింది. అత్యంత పవిత్రంగా భావించే శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని గత వైసీపీ ప్రభుత్వం అపవిత్రం చేసిందంటూ తాడేపల్లిలోని జగన్ ఇంటిని ముట్టడించేందుకు బీజేవైఎం నేతలు యత్నించారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. జగన్ ఇంటి దగ్గర బందోబస్తు పెంచారు. శ్రీవారి ప్రసాదంపై ప్రభుత్వంది ముమ్మాటికి అసత్య ప్రచారమే అంటూ నిప్పులు చెరుగుతున్నారు వైసీపీ నేతలు. జగన్ ప్రతిష్టను దెబ్బతీసేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని మండిపడుతున్నారు. సీఎం స్థాయి మరిచి చంద్రబాబు ప్రవర్తిస్తున్నారంటూ అంబటి ఆగ్రహం వ్యక్తం చేస్తే రాజకీయాల కోసం దేవుడిని వాడుకుంటున్నారంటూ భూమన భగ్గుమన్నారు. మొత్తంగా గతకొన్ని రోజులుగా లడ్డూపై నడుస్తున్న పొలిటికల్ ఫైట్ పీక్స్‌కి వెళ్లింది.

# ప్రధాని మోదీ నాపై కుట్ర పన్నారు

(మొదటిపేజీ తరువాయి)

కుర్చీపై దాహం లేకపోవడం వల్లే రాజీనామా చేశా. డబ్బు సంపాదించడానికి కాదు రాజకీయాల్లో వచ్చింది. దేశ రాజకీయాలను మార్చేందుకు వచ్చాను. మేము జాతీయవాదులుము, దేశభక్తులమని ఆర్‌ఎస్‌ఎస్ వాళ్లు అంటున్నారు. మోహన్ భగవత్ గారికి నేను గౌరవంగా ఐదు ప్రశ్నలు అడగాలనుకుంటున్నా. మోదీ పార్టీలను విచ్ఛిన్నం చేయడం, నేతలను ప్రలోభపెట్టడం, ఈడీ, సీబీఐలతో బెదిరించడం ద్వారా దేశవ్యాప్తంగా ప్రభుత్వాలను పడగొట్టడం సరైనదేనా?. మోదీ బీజేపీలో అత్యంత అవినీతి నాయకులను చేర్చుకున్నారు. వారిని అవినీతిపరులని ఆయనే స్వయంగా పిలిచారు. అలాంటి రాజకీయాలను మీరు అంగీకరిస్తారా?. ఆర్‌ఎస్‌ఎస్ నుంచి బీజేపీ పుట్టింది. బీజేపీ దారితప్పకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఆర్‌ఎస్‌ఎస్‌పై ఉంది. మోదీ తప్పుడు పనులు చేయకుండా మీరు ఎప్పుడైనా ఆపారా? బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా లోక్‌సభ ఎన్నికల సమయంలో తనకు ఆర్‌ఎస్‌ఎస్ అవసరం లేదని అన్నారు. బీజేపీ అంతగా ఎదిగిపోయిందా? మాతృసంస్థపై తన అసహనాన్ని ప్రదర్శించాడు. ఆయన చేసిన వ్యాఖ్యలు మీకు బాధ కలగలేదా? 75 ఏళ్ల తర్వాత నేతలు రిటైర్ అవుతారని మీరే చట్టం చేశారు. ఈ రూల్ ప్రధాని మోదీకి వర్తించదని కేంద్రమంత్రి అమిత్ షా చెబుతున్నారు. పార్టీ నేత అద్వానీకి వర్తించిన రూల్.. మోదీకి ఎందుకు వర్తించదు"అని అన్నారు.

# పవిత్ర క్షేత్రం అపవిత్రం

(మొదటిపేజీ తరువాయి)

ప్రజల మనోభావాలు దెబ్బ తీశారు. వైకాపా ప్రభుత్వం శ్రీవారిని కూడా వదల్లేదు. ఎందరికో స్ఫూర్తిదాయకమైన పవిత్ర క్షేత్రంలో ఐదేళ్లుగా అపవిత్ర కార్యక్రమాలు జరిగాయి. స్వామి మహత్యం ఉంది కాబట్టే ఎంతో మంది లడ్డూని కాపీ చేయాలనుకున్నా చేయలేకపోయారు. అంతటి విశిష్టత ఉన్న లడ్డూ తయారీకి వాడే పదార్థాలకు రివర్స్ టెండరింగ్ పెట్టి నాణ్యత దెబ్బ తీశారు. నాసిరకం వారికి గేట్లు తెరిచినట్లుగా రివర్స్ టెండరింగ్ నిబంధనలు మార్చేశారు. ఫలితంగా ప్రధాన సంస్థలు ఏపీ టెండర్లో పాల్గొనలేకపోయాయి. రూ.320కి కిలో ఆవునెయ్యి వస్తుందా? ఇష్టానుసారం వీఐపీ టికెట్లు అమ్ముకోవడం సహా కొండపై వ్యాపారాలు చేశారు. అన్యమతస్తులను తితిదే ఛైర్మన్ చేశారు. తప్పు చేసిన అందరి అకౌంట్లు ఎప్పటికప్పుడు స్వామి వారు సెటిల్ చేస్తారు. అది ఆయన మహత్యం" అని చంద్రబాబు అన్నారు. చేసిన తప్పుని సమర్థించుకుంటూ ప్రధానికి లేఖ రాయటానికి జగన్‌కు ఎంత ధైర్యమని చంద్రబాబు ధ్వజమెత్తారు. రాజకీయ ముసుగులో వచ్చిన నేరస్థుడు కాబట్టే జగన్‌ను ఎస్కోబార్ అన్నానని గుర్తు చేశారు. ఎంతో అపచారం చేసి సమర్థించుకుంటున్నారు. నిన్నటి నుంచి ఒక్కొక్క స్టేట్మెంట్ చూస్తుంటే కడుపు రగిలిపోయి ఆవేశం వస్తోందని మండిపడ్డారు. ముఖ్యమంత్రిగా ఉన్నంతవరకు మతసామరస్యాన్ని కాపాడడం తన బాధ్యత అని స్పష్టం చేశారు. భక్తుల మనోభావాలు దెబ్బ తినే విధంగా చేసిన అపచారాలన్నీ కప్పిపుచ్చుకుంటూ ఎదురు దాడి చేస్తే ఎలా అని ప్రశ్నించారు. వైకాపా ప్రభుత్వ హయాంలో 3.75 లక్షల వీఐపీ టిక్కెట్లు ఇచ్చుకున్నారని తెలిపారు. "తిరుమలలో ఆగస్టు 15న జరిగిన తప్పునకు ఇప్పటికే యాగం చేశారు. తితిదే ఆగమ సలహామండలి శాంతి హోమం నిర్వహించాలని నిర్ణయించింది. సోమవారం ఉదయం 6గంటల నుంచి 10 గంటల వరకు శాంతి హోమం, పంచగవ్యప్రోక్షణ చేస్తారు" అని చంద్రబాబు వివరించారు. తిరుమల ప్రక్షాళనకు దేవుడు తనకొక అవకాశం ఇచ్చారని.. శ్యామలరావుకి చెప్పి, అందుకనుగుణంగా పనిచేయాలని ఈవోగా నియమించినట్లు వివరించారు. లడ్డూ నాణ్యతపై అనుమానంతోనే 4 ట్యాంకర్లలో నెయ్యి శాంపిల్స్‌ని ఎన్డీడీబీకి పంపామని.. ల్యాబ్లో పరీక్షల తర్వాత ఎస్ వేల్యూల్లో భారీ వ్యత్యాసాలు వెలుగు చూశాయని వెల్లడించారు. వెంటనే ఈవో సదరు సంస్థలకు నోటీసులు ఇచ్చి, బ్లాక్ లిస్టో పెట్టారని, తదుపరి చర్యలకు నిపుణుల కమిటీ కూడా వేసి మళ్లీ టెండర్లు పిలిచారన్నారు. అక్రమాలపై ఐజీ, అపైస్థాయి అధికారితో సిట్ ఏర్పాటు చేస్తామని, సిట్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని చంద్రబాబు స్పష్టం చేశారు. స్వామి వారి పవిత్రతను ఎవరూ మలినం చేయలేరని, మొత్తం ప్రక్షాళన చేసి తిరుమలకు పూర్వ వైభవం తీసుకువస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.

# 26న జనసేనలో చేరిక

**ఒంగోలు,సెప్టెంబరు 22 (ఆంధ్రపత్రిక):** మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ఈనెల 26వ తేదీన జనసేన పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు తనపై మొదటి నుంచి మంచి అభిప్రాయం ఉందని, అందుకే జనసేన పార్టీలో చేరుతున్నట్లు చెప్పారు. వైకాపాలో ఉన్న ఇబ్బందుల కారణంగా పార్టీ మారాల్సి వచ్చిందని బాలినేని తెలిపారు. జనసేన పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. మరోవైపు ఒంగోలు తెదేపా ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ తనపై చేస్తున్న వ్యాఖ్యలు సరికాదన్నారు. ఆ ఆరోపణలపై విచారణ జరిపించాలని సీఎం చంద్రబాబుకు లేఖ రాసినట్లు చెప్పారు. తెదేపా ఎమ్మెల్యే వ్యవహార శైలిపై పవన్‌కుఫిర్యాదు చేస్తానన్నారు.

# తప్పు జరిగి ఉంటే క్షమించం

**అమరావతి,సెప్టెంబరు 22 (ఆంధ్రపత్రిక):** వైకాపా పాలనలో ఆలయాలు ధ్వంసమయ్యాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విమర్శించారు. తిరుమల లడ్డూ కల్తీ ఘటనను నిరసిస్తూ ఆయన ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టారు. గుంటూరు జిల్లా నంబూరులోని దశావతార వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దీక్ష ప్రారంభించారు. 11 రోజుల పాటు ఆయన దీక్ష కొనసాగించనున్నారు. అనంతరం తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్నారు. దీక్ష చేపట్టిన అనంతరం పవన్ కల్యాణ్ మాట్లాడారు. గత ప్రభుత్వంలో రథాలు తగులబెట్టారని.. ఆలయాలను అపవిత్రం చేశారని విమర్శించారు. రాముడి విగ్రహంలో తల తొలగిస్తే ఆనాడు పోరాడామన్నారు. ఏ మతమైనా మనోభావా లు దెబ్బతినకూడదన్నారు. ప్రసాదాల కల్తీ, నాణ్యత లేమి గురించి గతంలోనే చెప్పామని పవన్ గుర్తుచేశారు. ఈ సందర్భంగా జగన్ తీరుపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల లడ్డూను మహా ప్రసాదంగా భావిస్తా మన్నారు. గత ప్రభుత్వం సంస్కరణల పేరుతో అనేక మార్పులు చేసింది. వైకాపా హయాంలో అన్ని వ్యవస్థలు దెబ్బతిన్నాయన్నారు.తప్పు జరిగి ఉంటే క్షమించేదు లేదు అన్నారు.

# శత్రుత్వాన్ని మేం కోరుకోవడం లేదు

(మొదటిపేజీ తరువాయి)

(58శాతం) పోలిస్తే నమోదు ఎక్కువ. దేశ అభ్యున్నతి కోసమే ఈ ఆర్టికల్ రద్దు చేశారన్న సందేశం ప్రపంచానికి చేరింది. ఇక్కడ ప్రజాస్వామ్య పతాకాన్ని ఎగరవేయడం చూసి పాకిస్థాన్ కడుపు మండుతోంది. పొరుగున అన్ని దేశాలతో సత్సంబంధాలను కోరుకుంటున్నందున పాక్‌తో శత్రుత్వాన్ని మేం కోరుకోవడం లేదు. తన అంతర్గత సమస్యల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు భారత్‌పై పాకిస్థాన్ అక్కసు వెళ్లగక్కుతూనే ఉంది" అని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు.

# మంచి చేయాలనే కూటమి తాపత్రయం

**నెల్లూరు,సెప్టెంబరు 22 (ఆంధ్రపత్రిక):** సీఎం చంద్రబాబు 100 రోజుల పాలన చూసి పలువురు తెదేపాలో చేరుతున్నారని పురపాలకశాఖ మంత్రి నారాయణ అన్నారు. జిల్లాలోని బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ ఛైర్పర్సన్ మోర్ల సుప్రజ వైకాపాను వీడి తెలుగుదేశంలో చేరారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి.. కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఛైర్పర్సన్‌తో పాటు మరో ఏడుగురు వైకాపా కౌన్సిలర్లు తెదేపాలో చేరారు. తెలుగుదేశం పార్టీ విధానాలు నచ్చి, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ అభివృద్ధి కోసం తాము తెదేపాలో చేరామని ఈ సందర్భంగా వారు ప్రకటించారు. అందరికి సహకారంతో బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి తెలిపారు. గత వైకాపా ప్రభుత్వం స్థానిక సంస్థల నిధులను దారి మళ్లించడంతో అభివృద్ధి జరగలేదని మంత్రి నారాయణ అన్నారు. నిధుల లేమితో అభివృద్ధికి నోచుకోని నగర పంచాయతీకి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.1.42 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేలా మరిన్ని నిధులు విడుదల చేసేందుకు కృషి చేస్తామని ప్రకటించారు. గెలిపించిన ప్రజలకు మంచి చేయాలనే తెదేపాలో చేరుతున్నారన్నారు. స్థానిక సంస్థలకు కేంద్రం ఇచ్చే నిధులను జగన్ రాబట్టలేకపోయారని నారాయణ విమర్శించారు.

# ప్రక్షాళన చేస్తేనే అతనికి ప్రశాంతం

**విజయవాడ, సెప్టెంబరు 22 (ఆంధ్రపత్రిక):** అతనేదో ధర్మారెడ్డి టైపు కాదు. ఆతనొక జీనియస్! ఏ శాఖలో ఉంటే ఆ శాఖను దుమ్ము దులపడం అతనికి అలవాటు! ప్రక్షాళన చేస్తేనే అతనికి ప్రశాంతం! అతడే జె.శ్యామలరావు, ఐఏఎస్ ప్రస్తుతం టీటీడీ దుమ్ము దులిపాడు. కల్తీ బయట పెట్టాడు. ఇప్పుడు ప్రపంచంలోని శ్రీవారి భక్తుల్లో చర్చ ఆరంభమైంది. ఎప్పుడెప్పుడు కల్తీ జరిగింది. ఆ రోజుల్లో తాము వెళ్ళామా? ప్రసాదం తిన్నామా? ఇంత ఘోరమా? అని ఆందోళన చెందుతున్నారు. శ్యామలరావు 1997 ఐఏఎస్ బ్యాచ్! అంతకు ముందు ఆల్ ఇండియా రేడియోలో ఉద్యోగ ప్రస్థానం! కొన్నాళ్ళు సౌత్ సెంట్రల్ రైల్వేలో చేశారు. 1997లో ఐఏఎస్‌కు ఎంపికయ్యారు. ఆలిండియాలో 34వ ర్యాంక్. మొదటి నుంచి అతను ఫస్ట్ బెంచ్ స్టూడెంట్! అన్నింట్లోను మెరిట్ విద్యార్థి ఇంటర్ అయ్యాక ఎంసెట్‌లో 29వ ర్యాంక్! కాకినాడ జేఎన్టీయూలో బి.టెక్ పూర్తి చేసి ముంబై ఐఐటి లో ఎం.టెక్. చదివారు. క్యాంపస్ సెలక్షన్‌లో బిపిసిఎల్‌లో కొన్నాళ్ళు ఉద్యోగం చేసి ప్రభుత్వ సర్వీస్‌లోకి వచ్చారు. ఐఏఎస్ తొలి పోస్టింగ్ అసోమ్. తరువాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు వైజాగ్ కలెక్టర్‌గా మొదటి అడుగు కలెక్టర్‌గా వైజాగ్‌ను ప్రక్షాళన చేశారు. జెనరిక్ మెడిసిన్‌పై అవగాహన పెంచడంలో ఉద్యమమే చేశారు. జీవనధార ఇంజెక్షన్ మూడు లక్షలు నుంచి 70 వేలు తగ్గించడంలోనూ అయనదే కీలక పాత్ర! అప్పట్లో జీవన ధార అని నామకరణం చేశారు. ఇప్పుడది ఆయుష్‌గా పేరు మార్చుకుంది. తరువాత హైదరాబాద్ బదిలీ అయ్యారు! ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖలో వున్నప్పుడు అది వేరే విషయం! మెట్రో వాటర్ బోర్డ్ మేనేజింగ్ డైరెక్టర్ గా ఎన్నో సంస్కరణలు చేపట్టి తన ఉనికిని చాటుకున్నారు.

కొన్నాళ్ళు కమర్షియల్ ట్యాక్స్ కమిషనర్‌గా కొరడా ఝళిపించారు. విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా వున్న ఆయన్ని టీటీడీ ప్రక్షాళన కోసమే పంపించారు. విద్యా శాఖలో వున్నప్పుడు రిమోట్ ఏరియాలో స్కూల్ అటెండెన్స్ పెంచడానికి విశేష కృషి చేశారు. బయోమెట్రిక్ సిస్టమ్ రావడంలోనూ ఆయన ఆలోచన వుంది. అంతకు ముందు హోమ్ శాఖలోనూ పని చేశారు. గత ప్రభుత్వ హయాంలో టీటీడీ పై అనేక ఆరోపణలు వెల్లువెత్తాయి. వీర భక్తులు కూడా విమర్శలు ఎక్కుపెట్టారు! అందుకే అతడ్ని టీటీడీ ఈఓగా నియమించారు ముఖ్యమంత్రి చంద్రబాబు ఎప్పుడు లేనంతగా వివిధ రాష్ట్రాలకు చెందిన పెత్తందార్లు టీటీడీ బోర్డు సభ్యులు అయ్యారు. టోకెన్ల నుంచి ప్రసాదాల వరకు గందరగోళంగా మారింది! ఆ ప్రక్షాళన కోసమే సిన్సియర్ ఆఫీసర్ శ్యామలరావుకు టీటీడీ పగ్గాలు అప్పజెప్పారు. కేవలం చేరిన నెల రోజుల్లోనే నెయ్యి కల్తీ ని పట్టుకున్నారు! పరీక్షలు నిర్వహించి రెండు నెలల్లోనే నిగ్గు తేల్చారు! ఇంకెన్ని బయటకు తీస్తారో చూడాలి. కొవ్వు కల్తీ నిజమే అయితే ఇన్నాళ్లు ఎందుకు ఆగుతారు. సీబీఐకి అప్పగించవచ్చుగా అని చాలామంది అంటున్నారు. అన్నీ బయటకు వస్తాయి. అన్నీ ప్రక్షాళన జరుగుతాయి. తొందర పడితే గత పాలన పై కక్ష సాధింపు అనొచ్చు! కోట్లాది మంది మనోభావాలు దెబ్బతిన్నాయి కాబట్టి సుమోటోగా కూడా కేసు నమోదు చేయవచ్చు. అన్నీ జరుగుతాయి. కొన్నాళ్ళు వేచి చూడాలి. అంతే.

# అనుర కుమార విజయం

## శ్రీలంక అధ్యక్ష ఎన్నికల్లో అనురకుమార విజయం
## ప్రకటించిన ఎన్నికల కమిషన్

**కొలంబో, సెప్టెంబరు 22:** శ్రీలంక అధ్యక్ష ఎన్నికల ఫలితాలపై ఉత్కంఠ వీడింది. అధ్యక్ష ఎన్నికల్లో అనురకుమార దిసనాయకే విజయం సాధించారు. రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో అనురకుమారకు ఆధిక్యం లభించింది. దీంతో అధ్యక్ష ఎన్నికల్లో ఆయన విజయం సాధించినట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించింది. ఎన్నికల్లో విజయంతో శ్రీలంక 9వ అధ్యక్షునిగా అనురకుమార ప్రమాణస్వీకారం చేయనున్నారు. అధ్యక్ష ఎన్నికల ఓట్ల కౌంటింగ్‌లో మొదటి ప్రాధాన్యత ఓట్లలో ఎవరికీ 50 శాతం ఓట్లు రాకపోవడంతో రెండవ ప్రాధాన్యత ఓట్లు లెక్కించారు.

# మెగాస్టార్ చిరంజీవికి అరుదైన గౌరవం

(మొదటిపేజీ తరువాయి)

అలరించినందుకు ఆయనకు ఈ రికార్డు దక్కింది. ఈ మేరకు గిన్నిస్ బుక్ ప్రతినిధులు, బాలీవుడ్ నటుడు ఆమిర్ ఖాన్ ఈ అవార్డును ప్రదానం చేశారు. ప్రముఖ దర్శకులు రాఘవేంద్రరావు, బి. గోపాల్, కోదండరామిరెడ్డి, గుణశేఖర్, బాబీతోపాటు నిర్మాతలు అల్లు అరవింద్, అశ్వనీదత్, శ్యామ్ ప్రసాద్ రెడ్డి, సురేశ్ బాబు, జెమిని కిరణ్, మైత్రి రవిశంకర్, తమ్మారెడ్డి భరద్వాజ, కేఎస్ రామారావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. చిరంజీవికి అభినందనలు తెలిపారు. చిరుతో తమకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. 'పునాదిరాళ్ళు' చిత్రంతో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టారు చిరంజీవి. కెరీర్ ఆరంభంలో ఎన్నో సవాళ్లు, అవమానాలు ఎదుర్కొని.. స్టార్ హీరోగా ఎదిగారు. వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ తనదైన నటన, డ్యాన్సులతో యువతను ఉర్రూతలూగించారు. బాక్సాఫీస్ రికార్డులు క్రియేట్ చేశారు. 9 ఫిలింఫేర్, 3 నంది అవార్డులతోపాటు ఎన్నో ప్రతిష్ఠాత్మక పురస్కారాలు అందుకున్నారు. సినీ రంగానికి ఆయన చేస్తున్న సేవలు గుర్తించిన ప్రభుత్వం 2006లో ఆయనకు పద్మభూషణ్, 2024లో పద్మవిభూషణ్ అందించి గౌరవించింది. సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం ఆయన 'విశ్వంభర కోసం వర్క్ చేస్తున్నారు. వశిష్ట దర్శకత్వంలో ఇది తెరకెక్కుతోంది.

# తప్పిన ముప్పు

(మొదటిపేజీ తరువాయి)

డిటనేటర్లను గమనించిన లోకో పైలట్ వెంటనే రైలును ఆపేయడంతో ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఎవరికి గాయాలు కాలేదని రైల్వే అధికారులు ప్రకటించారు. మరోవైపు ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్ సమీపంలో మరో ప్రమాదం తప్పింది. ట్రాక్‌పై గ్యాస్ సిలిండర్‌ను చూసిన గూడ్సు రైలు డ్రైవర్ వెంటనే ఆపేశాడు. కాన్పూర్ నుంచి ప్రయాగ్‌రాజ్‌కు ఈ గూడ్స్ రైలు వెళ్తుండగా ప్రమాదం తప్పింది. ఇదిలావుండగా, ఉత్తరప్రదేశ్ నెలరోజుల్లో రెండోసారి ఇలాంటి ఘటన వెలుగు లోకి వచ్చింది. కొద్దిరోజుల క్రితమే బివాని నుంచి ప్రయాగ్‌రాజ్‌కు వెళ్తున్న రైలుకు పెనుప్రమాదం తప్పింది. ట్రాక్‌పై సిలిండర్ ఉండడంతో ట్రైన్‌ను ఆపేశాడు కాళింది ఎక్స్‌ప్రెస్ డ్రైవర్. ఇక ఇటీవల ఉత్తరప్రదేశ్‌లోని రాంపూర్ జిల్లాలో రైలు ప్రమాదానికి పన్నిన కుట్ర భగ్నమైంది. ఉత్తరాఖండ్ సరిహద్దుకు ఆనుకుని ఉన్న బల్వంత్ ఎన్‌క్లేవ్ కాలనీ వెనుక నైనీ జన్ శతాబ్ది ఎక్స్‌ప్రెస్ రైలు ప్రయాణిస్తున్న ట్రాక్‌పై పాత 7 మీటర్ల పొడవైన టెలికాం స్తంభాన్ని ఉంచారు దుండగులు. ఇంతలో డెహ్రాడూన్ (డూన్) ఎక్స్‌ప్రెస్ అక్కడి నుండి వెళుతోంది. రైల్వే ట్రాక్‌పై స్తంభాన్ని చూసిన రైలు లోకో పైలట్ ఎమర్జెన్సీ బ్రేకులు వేయడంతో పెను ప్రమాదం తప్పింది. రైల్వే ట్రాక్‌పై స్తంభం ఉన్నట్టు సమాచారం అందుకున్న జీఆర్పీ, పోలీసు అధికారులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ట్రాక్‌పై ఉన్న పిల్లర్‌ను అధికారులు తొలగించారు. ఆ తర్వాత రైలు ముందుకు సాగింది. అంతకుముందు ఘాజీపూర్‌లో రైల్వే ట్రాక్‌పై పెద్ద చెక్క దిమ్మెను ఉంచారు. ఫ్రీడమ్ ఫైటర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఇంజిన్‌ను ఢీకొట్టింది. అయితే రైలు పట్టాలు తప్పకుండా లోకో పైలట్ కాపాడారు. ఈ వరుస ఘటనలతో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. రైళ్ల పేల్చివేత కుట్రలపై ఎన్ఐఏ దర్యాప్తు చేపట్టింది.

# చంద్రబాబు నిజాలు బయటపెట్టాలి

(మొదటిపేజీ తరువాయి)

రాజకీయాలకు మరింత ఆజ్యం పోసింది. తప్పు చేసిన వాళ్లను ఉపేక్షించే ప్రసక్తేలేదంటోంది ప్రభుత్వం. మరోవైపు లడ్డూ వివాదంపై లాజికల్‌గా కౌంటర్ ఇచ్చే ప్రయత్నంచేస్తోంది వైసీపీ. మరోవైపు వైఎస్సార్‌సీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పవిత్రతను దెబ్బతీసేందుకు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ప్రయత్నిస్తున్నారని ఈ లేఖలో ఆరోపించారు. అంతేకాదు చంద్రబాబును గట్టిగా మందలించాలని, అసలు నిజాలు బయట పెట్టాలని ప్రధానికి విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్న దౌర్భాగ్య ఘటనలపై దృష్టి సారించేందుకు ఈ లేఖ రాస్తున్నానని, తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రత, సమగ్రత, ప్రతిష్టకు కోలుకోలేని నష్టం వాటిల్లిందని ప్రధానికి రాసిన లేఖలో పేర్కొన్నారు. వేంకటేశ్వరుడికి భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది హిందూ భక్తులు ఉన్నారని, ఈ సున్నితమైన పరిస్థితిని జాగ్రత్తగా నిర్వహించకపోతే, ఈ అబద్ధం చాలా హాని కలిగిస్తుందని జగన్ ఆందోళన వ్యక్తం చేశారు.

టీటీడీ పనితీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పచ్చి అబద్ధాలు ప్రచారం చేశారని వైఎస్ జగన్ మండిపడ్డారు, తిరుమల ఆలయంలో ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి ఉందని, నెయ్యిలో జంతువుల కొవ్వు ఉందని, దానికి బదులు తిరుమల జంతు కొవ్వును వాడారని ఆరోపించారు. లడ్డూల తయారీలో ఈ ప్రసాదం కోట్లాది మంది హిందువుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని జగన్ గుర్తు చేశారు. టీటీడీ పవిత్రతను పునరుద్ధరించాలని లేఖలో కోరిన జగన్, సున్నితమైన అంశాన్ని జాగ్రత్తగా హ్యాండిల్ చేయకపోతే చాలా తీవ్రమైన, విస్తృత పరిణామాలుంటాయన్నారు. కొత్త ప్రభుత్వం పనితీరుపై ప్రజల్లో వ్యతిరేకత ఉందన్న జగన్, ఇచ్చిన హామీలు నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం బడ్జెట్‌ను కూడా పెట్టలేకపోయిందని పేర్కొన్నారు. చంద్రబాబు సమర్థతపై ప్రజల్లో నమ్మకం పోయిందని జగన్ ధ్వజమెత్తారు. వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే.. తిరుమల విషయంలో పచ్చి అబద్ధాలు చెప్తున్నారని జగన్ ఆరోపించారు. 6 నెలలకు ఓసారి ఈ-టెండరింగ్ ద్వారానే నెయ్యి కొనుగోళ్లు జరుగుతాయని, నెయ్యి కొనుగోళ్లపై దశాబ్దాలుగా ఇలాగే జరుగుతోందన్నారు. ప్రమాణాలకు తగ్గట్టు నెయ్యి లేకపోతే.. ట్యాంకర్లను వెనక్కి పంపడం గతంలో చాలాసార్లు జరిగిందని ప్రధాని మోదీకి రాసిన లేఖల్ జగన్ పేర్కొన్నారు. తిరుపతి ప్రసాదంలో ఉపయోగించే నెయ్యిలో జంతువుల కొవ్వు ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరోపించారు. దీనికి సంబంధించి ల్యాబ్ రిపోర్టును కూడా విడుదల చేశారు. ఆ తర్వాత రాజకీయంగా వివాదం రేగింది.

# విజయం మాదే..

**జమ్ముకశ్మీర్, సెప్టెంబరు 22:** జమ్ముకశ్మీర్‌లో రెండో విడత ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. రాజోరితో పాటు తానామండి, నౌషెరా సభలో పాల్గొన్నారు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా. కశ్మీర్‌లో వేర్పాటువాదాన్ని అంతం చేసిన ఘనత మోదీ సర్కార్‌దే అన్నారు. స్థానిక సంస్థలను విజయవంతంగా నిర్వహించినట్టు చెప్పారు. కాంగ్రెస్-ఎన్‌సీ కూటమిపై మండిపడ్డారు అమిత్‌షా. జమ్మూకశ్మీర్‌లోని నౌషేరాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రసంగించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. జమ్మూకశ్మీర్‌లో ఈ రెండు పార్టీల ప్రభుత్వం ఏర్పడదని జోస్యం చెప్పారు. జమ్మూ కాశ్మీర్‌లో కాంగ్రెస్ హక్కులను లాగేసుకుందని ఆరోపించిన అమిత్ షా.. కశ్మీర్ ప్రజలకు 70 ఏళ్లుగా హక్కులు రాలేదన్నారు. ఆర్టికల్ 370ని వెనక్కి తీసుకురావాలని ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయని విరుచుకుపడ్డారు. జమ్మూ కాశ్మీర్‌లో నేడు మన త్రివర్ణ పతాకం సగర్వంగా ఎగురుతున్నదని, అయితే కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్ వాళ్లు మాత్రం షేక్ అబ్దుల్లా జెండాను తిరిగి తీసుకురావాలని కోరుకుంటున్నారని షా ఆరోపించారు. ఫరూక్ సాహెబ్, మీకు కావలసినంత బలాన్ని ఉపయోగించండి. కానీ ఇప్పుడు మన త్రివర్ణ పతాకం మాత్రమే కాశ్మీర్‌లో రెపరెపలాడుతుందని అమిత్ షా స్పష్టం చేశారు. బుల్లెట్లకు బుల్లెట్లతో సమాధానం చెబుతామన్నారు అమిత్ షా. మోదీ ప్రభుత్వం ఉగ్రవాదాన్ని నరకంలో పాతిపెట్టిందని గుర్తు చేశారు. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని అంతమొందించే వరకు పాకిస్థాన్‌తో మాట్లాడబోమని కేంద్ర హోంమంత్రి స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని అంతమొందించిన తర్వాతే పాకిస్థాన్‌తో చర్చలు జరుపుతామన్నారు. నియంత్రణ రేఖపై వాణిజ్యాన్ని పునరుద్ధరించాలని, రాళ్లదాడి చేసిన వారిని విడుదల చేయాలని ప్రతిపక్షాలు కోరుతున్నాయి. జమ్మూ కాశ్మీర్‌లో ఏ ఉగ్రవాది స్వేచ్ఛగా సంచరించరని అమిత్ షా హామీ ఇచ్చారు. జమ్మూకశ్మీర్‌లో 30 ఏళుగా ఉగ్రవాదం కొనసాగుతోందన్నారు. జమ్మూకశ్మీర్‌లో 30 ఏళ్లలో 3 వేల రోజులు కర్ఫ్యూ ఉంది. 40 వేల మంది చనిపోయారు. ఫరూఖ్ సాహెబ్, ఆ రోజుల్లో ఎక్కడ ఉన్నారు? కాశ్మీర్ కాలిపోతున్నప్పుడు, ఫరూక్ సాహెబ్ లండన్‌లో హాలిడేని ఎంజాయ్ చేస్తున్నాడు. మోదీజీ వచ్చాక సెలెక్టివ్‌గా ఉగ్రవాదులను అంతమొందించామంటూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. పహారీ, గుర్జార్ బకర్వాల్, దళిత, వాల్మీకి, ఓబీసీ వర్గాలకు ఇచ్చిన రిజర్వేషన్లపై పునరాలోచిస్తామని కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్ చెప్పాయని షా చెప్పారు. రాహుల్ గాంధీ అమెరికా వెళ్లి రిజర్వేషన్లు రద్దు గురించి మాట్లాడుతున్నారు. ఇప్పుడు వారు అభివృద్ధి చెందారు. వారికి ఇక రిజర్వేషన్ అవసరం లేదంటున్నారు రాహుల్ బాబా, ఎట్టి పరిస్థితుల్లోనూ రిజర్వేషన్లు తొలగించనివ్వమని అమిత్ షా తేల్చి చెప్పారు. కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్, పిడిపి పహారీ సోదర సోదరీమణుల నుండి 70 ఏళ్లుగా రిజర్వేషన్ హక్కును కాలరాసాయని అమిత్ షా మండిపడ్డారు.

# అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస రావు





**ఎ. కొండూరు సెప్టెంబర్ 22 (ఆంధ్రపత్రిక):** అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని తిరువూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆదివారం ఎ. కొండూరు గ్రామపంచాయతీ లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించి ఇంటింటికి వెళ్లి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను అంటించి కరపత్రాలను అందజేశారు అలానే స్వచ్ఛత స్వచ్ఛహీ కార్యక్రమంలో భాగంగా ఎ. కొండూరులో అంతర్గత రహదారిలో ఉన్న డ్రైనేజీ కాలువను ఆయనే స్వయంగా పార పట్టుకొని శుభ్రపరిచారు. అనంతరం ఎ. కొండూరు సచివాలయంలో ఈవో పి ఆర్ డి ఇన్చార్జ్ ఎంపీడీవో శ్రీకృష్ణ పరమాత్మ అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎ. కొండూరు మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి తనవంతుగా మండలాన్ని దత్తత తీసుకోవడం జరిగిందని ఈ ప్రాంతంలో ప్రతి సమస్యపై తనకు పూర్తిస్థాయిలో అవగాహన ఉందని ప్రతి గిరిజన తండాలో సీసీ రోడ్లు డ్రైన్లు త్వరితగతిన నిర్మాణ పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకోనున్నట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ 5 కోట్లు మంజూరు చేసిందని ఆయన పేర్కొన్నారు. వచ్చే ఏప్రిల్ నెల నాటికి పూర్తిస్థాయిలో శుద్ధమైన కృష్ణా జలాలను ప్రతి ఇంటికి కుళాయిల ద్వారా అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన తెలియజేశారు. గ్రామ స్వరాజ్యం దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామాల అభివృద్ధి పరిచేందుకు తమ శక్తి వంచన లేకుండా పనిచేస్తున్నారని గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పంచాయతీ సర్పంచులకు కనీసం నిధులు కేటాయించలేదని ఎన్డీయే కూటమి ప్రభుత్వం వచ్చిన నాటి దగ్గర నుండి పంచాయితీలు బలోపేత దిశగా పనిచేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తు రోజుల్లో తిరువూరు నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పరచడమే తన ధ్యేయమని ఆయన పేర్కొన్నారు. యువతకు విద్య ఉపాధి అవకాశాలను పెంపొందించడానికి తన సొంత నిధులతో కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రతి గ్రామ సచివాలయానికి నేనే స్వయంగా వెళ్లి ఏ ఏ సమస్యలు ఉన్నాయో సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు అందుతున్నాయో ఉద్యోగుల ద్వారా తెలుసుకుంటానని ప్రజా సమస్యల పరిష్కార విషయంలో పార్టీలకతీతంగా పనిచేస్తానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు ఎంతటి వారైనా అడ్డొస్తే సహించేది లేదని హెచ్చరించారు. తిరువూరు పట్టణంలో ఆక్రమణకు గురైన అక్రమ కట్టడాలను కూల్చివేసి పట్టణాన్ని విశాలంగా చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ప్రవేశపెట్టడం వల్ల రైతులు తీవ్ర భయాందోళనకు గురై ఆ ప్రభుత్వాన్ని ఎన్నికల్లో ఓడించారని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇటీవల భారీ వర్షాలకు గంపలగూడెం మండలంలోని కట్టలేరు వాగు ఉధృతికి కొట్టుకుపోయిన రోడ్డును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడం జరిగిందని ఆయన పేర్కొ న్నారు. ప్రజల్లో మార్పుతోనే అభివృద్ధి జరుగుతుంది. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత రేషన్ బియ్యాన్ని ప్రజలు వినియోగించడం లేదని తద్వారా రేషన్ మాఫియా ఆ బియ్యాన్ని అడ్డగోలుగా వేరే ప్రాంతాలకు తరలించి డబ్బులు గడిస్తున్నారని దీని ద్వారా ఎమ్మార్వోలకు డబ్బులు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ అక్రమ రవాణా అరికట్టటానికి అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను అంచెలంచెలుగా అమలు చేయడం జరుగుతుందని దీపావళీ పండుగ సందర్భంగా ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పేర్కొన్నారు. అంతకుముందు దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ అపచారం జరిగింది క్షమించు స్వామి అని వచ్చేనెల అక్టోబర్ 2 తేదీ ఉదయం 9 గంటలకు తిరువూరు పట్టణ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం తిరుపతి వెంకటే శ్వర స్వామి ఆలయం వరకు పశ్చాతాప పాదయాత్ర చేపట్టనున్నట్లు ఆయ న తెలియజేశారు. నేను చేపట్టే పాద యాత్రకు ప్రతి ఒక్కరూ తమ తమ గ్రామాల్లో సంఘీభావం తెలపాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

ఈకార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గద్దె కృష్ణారెడ్డి తిరువూరు ఏఎంసీ మాజీ చైర్మన్ అలవాల రమేష్ రెడ్డి మాజీ ఎంపీపీ వాసం మునియ్య ఎ. కొండూరు గ్రామ సర్పంచ్ వెంపాటి రజిని మాజీ సర్పంచ్ బలుమూరి నాగ పద్మ బి భీమా నాయక్ పీక్లా నాయక్ పిన్నమనేని శ్రీనివాసరావు బి గోపిరాజు ఎం హరిబాబు సాదం నరసింహారావు ఎం గోపి కొత్తపల్లి ఆనంద స్వరూప్ గోగులమూడి ప్రసాదరెడ్డి డిటి రాజ్ కుమార్ ఎస్సై చల్లా కృష్ణ వివిధ శాఖలకు చెందిన అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినీలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.

## చదువుకు పేదరికం ఎప్పుడు అడ్డురాకూడదు

ఎంబిబిఎస్ లో సీటు సాధించిన ఇద్దరు నిరుపేద విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.50,000 వేలు ఆర్థిక సహాయం ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు





**తిరువూరు సెప్టెంబరు 22( ఆంధ్రపత్రిక):** తిరువూరు పట్టణంలోని ఎమ్మెల్యే కొలిక పూడి శ్రీనివాసరావు క్యాంప్ కార్యాలయానికి తిరువూరు మండలానికి చెందిన సరికొండ రాజేంద్ర ఠాగూర్ రాజు,రెడ్డం సుష్మిత అనే ఇద్దరు విద్యార్థులు ఆదివారం కార్యాలయంలో ఒక్కొక్కరికి రూ 50,000 చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ ఇద్దరు విద్యార్థులు ఎంబిబిఎస్ లో సీటు సాధించారు. ఇద్దరు నిరుపేద కుటుంబానికి చెందటంతో ఆర్థికసాయం కోసం ఎమ్మెల్యే కు వారి బాధలను తెలియజేశారు. ఎమ్మెల్యే సమస్యను చెప్పగానే తక్షణమే స్పందించి తమ పిల్లల చదువులకు ఆర్థిక సహాయం అందజేయడం పట్ల ఎమ్మెల్యే కొలిక పూడి శ్రీనివాసరావు కు జీవితాంతం రుణపడి ఉంటామని విద్యార్థుల తల్లిదండ్రులు ధన్యవాదములు తెలియజేశారు.

## డౌన్ డౌన్ రఘు రామ కృష్ణ రాజు అంటున్న బంటుమిల్లి మండలం దళిత సంఘ నాయకులు

ఉండి శాసనసభ్యులు రఘురామ కృష్ణంరాజు దిష్టిబొమ్మ దగ్ధం.



**బంటుమిల్లి,సెప్టెంబర్ 22 (ఆంధ్రపత్రిక):** బంటుమిల్లి మండలం అంబేద్కర్ సెంటర్లో ఆందోళన చేపట్టిన దళితులు ఏలూరుపాడులో భారత రాజ్యాంగ నిర్మాత, రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫ్లెక్సీలు చించి వేసినందుకు ఉండి శాసనసభ్యులు రఘురామకృష్ణం రాజును పార్టీని సస్పె ండ్ చేయాలనిరఘు రాము కృష్ణంరాజు పై ఎస్ టి ఎస్ సి ఎస్టీ అట్రాసి కేసు నమోదు చేయాలని నినాదాలు చేస్తూ అనంతరం రఘురామకృష్ణరాజు ఫోటోలను తగులబెట్టి నిరసన తెలియజేసిన దళిత నాయకులు..

## తిరుమల తిరుపతి ప్రసాదం పవిత్రను కాపాడాలి సిబిఐ ఎంక్వయిరీ చేయించాలి

తెలుగుదేశం పార్టీ జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి రాచకొండ లక్ష్మయ్య



**విజయవాడ , సెప్టెంబర్ 22, (ఆంధ్రపత్రిక) :** తిరుమల తిరుపతి ప్రసాదం పవిత్రను కాపాడాలి సిబిఐ ఎంక్వయిరీ చేయించాలి పత్రికాపూర్వకంగా గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరుతున్నాను 2004 అప్పటి ప్రభుత్వం లోమీకు గుర్తుందా.బావ కళ్లల్లో ఆనందం కోసం పరిటాలను చంపాను అంటూ ఒక ఇంటర్వ్యూ ఇచ్చాడు మొద్దు శీను. వాడు సచ్చాడు. వాడి బావ సచ్చాడు. చైన్ లింకు తెగ్గడుతూ చంపించేశారు. ఇంటర్వ్యూ చేసిన బులుగు టీవీ 9 కాపాడలేదు.టిడిపి ఆఫీసు మీద దాడి కేసులో బెయిలు అప్పీల్ చేసి, రేపో మాపో మళ్లీ కాదంబరి కేసులో బెయిల్ అప్పీల్ చెయ్యనున్న సజ్జల రామక్రిష్ణా రెడ్డి.చాలా కాలం అరువాత బులుగు మీడియాలో కనిపించాడు.జగన్మోహన్ రెడ్డికు 11 సీట్లు వచ్చే వరకు సలహాలు ఇచ్చి ఇచ్చి అలసిపోయి. ధర్మారెడ్డి నీ వై వి సుబ్బారెడ్డినీ కరుణాకర్ రెడ్డి వెంటనే అరెస్టు చేసి సిబిఐ ఎంక్వయిరీ చేయించాలికనిపిస్తే వైకపా వారే ఉమ్మేస్తారని, కొడుకును కూడా ఎక్కడో పంపించేసి.మీడియాకు కనిపించకుండాదోబూచులా డాడు దొంగలా. ఈయన, జగన్ ఉద్దేశం ప్రకారం.రేప్ జరిగితే బయటకు చెప్పకుండా.కంప్లైంట్ ఇవ్వకుండా.ఎవరికన్నా కట్టబెట్టాయాలి.

అత్యాచారం చేసిన వెధవకు శిక్ష కోసం కేసు పెడితే వీరి దృష్టిలో పరువు తక్కువ. అలా తల్లిదండ్రుల మనోభావాలు,దెబ్బతినకుండా రేప్ కు గురైన అమ్మాయి గప్ చుప్ గా వుండాలి.అచ్చం అలాగే వుంది వీరి ఆలోచన. అలా తిరుమలలో వీళ్లు పంచిన కొవ్వు ప్రసాదాల మీద గౌరవం కోసం గప్ చుప్ అవ్వాలి. ఈ దుర్మార్గులు చేసిన యవ్వారాల గురించి మాట్లాడితే గౌరవానికి తక్కువ. వీళ్లు చేసిన అప్రాచ్యపు పనిని దాచి మన్నులోనే ప్రతి భక్తుడూ బాధపడాలి. అలాగే వుంది వీరి బ్లాక్ మెయిల్ రాజకీయాలు గత ప్రభుత్వంలో పోలీసు అధికారులు అడ్డం పెట్టుకొని పరిపాలన చేసిన జగన్మోహన్ రెడ్డి మీకు దమ్ము ధైర్యం ఉంటే ఇది నిర్ధారణ తేల్చాలి అవార్కులు చవాకులు మాట్లాడితే ఖబర్దార్ జాగ్రత్తగా ఉండు జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య హెచ్చరించారు.

## హిందువుల మనోభావాలతో ఆడుకోవద్దని కోడూరు భాజపా హెచ్చరిక



**కోడూరు, సెప్టెంబర్ 22 (ఆంధ్రపత్రిక):** అవనిగడ్డ నియోజకవర్గం కోడూరు మండలం లడ్డు ప్రసాదం పై ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలి బిజెపి నేతలు కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర లడ్డు ప్రసాదం తయారీ కల్తీ కి గురైందని అలాగే పసువుల యొక్క కొవ్వు నూనెగా నెయ్యిగా తయారుచేసి లడ్డులు తయారీలో వినియోగించడం అటువంటి ఆరోపణలు రావటం అత్యంత దుర్మార్గమైన విషయమని,ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని నిజం యావత్ ప్రపంచం ముందు ఆవిష్కరించవలసిన అవసరం ఉందని వచ్చినటువంటి ఈ యొక్క ఆరోపణల దరిమిలా యావత్ ప్రపంచం జనాభా యొక్క మనసులో ఎన్నో అనుమానాలు తలెత్తయని కావున ప్రభుత్వం వెంటనే స్పందించి విచారణ జరిపించి దోషులను కటినంగా శిక్షించి ప్రజల మనసుల్లో ఉన్నటువంటి అలజడిని నిర్మూలించడానికి ముందుకు రావాలని భాజపా నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి అవనిగడ్డ నియోజకవర్గం కో కన్వీనర్ తుంగల వెంకటగిరి మాట్లాడుతూ విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని, గతంలో కూడా అనేకమార్లు హిందూ దేవాలయాలలో ఇటువంటి తరహా ఆరోపణలు అనేకం వచ్చాయని అన్యమతస్తులకు హిందూ దేవాలయాలలో ఉద్యోగాలు ఇవ్వడం ద్వారానే ఇటువంటి ఆరోపణలకు పూతం ఇచ్చిందని దేవాదాయ శాఖను తక్షణమే రద్దుచేసి హిందూ దేవాలయాలలో హిందువులకు మాత్రమే ఉద్యోగాలు ఇచ్చి దేవాలయాల యొక్క ఉనికిని హిందువుల మనోభావాలను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తక్షణమే తగు చర్యలకు ఉపక్రమించాలని భాజపా నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో కోడూరు మండల బిజెపి అధ్యక్షులు వడుగు నాగబాబు ఓబీసీ మోర్చా ఆర్టీ సెల్ కన్వీనర్ కొండవీటి రామకృష్ణ, అవనిగడ్డ నియోజకవర్గం కిసాన్ మోర్చా కౌలు రైతు సంఘం కన్వీనర్ భూపతి సుబ్రమణ్యం,అవనిగడ్డ మండల బిజెపి అధ్యక్షురాలు బి విజయలక్ష్మి,కోడూరు మండల ఉపాధ్యక్షుడు తోట శ్రీనివాసరావు లు పాల్గొన్నారు.

## జడ్పీ హైస్కూల్లో పారిశుద్ధ్యం, మధ్యాహ్న భోజనం అధ్వానం

హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆవేదన



**పెడన ,సెప్టెంబరు 22( ఆంధ్రపత్రిక):** స్థానిక బి జి కే జెడ్పిహెచ్ స్కూల్లో విద్యార్థులకు సరైన త్రాగునీరు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అలాగే మధ్యాహ్న భోజనం అధ్వానంగా ఉందని విద్యార్థులు ఇంటి వద్ద నుండి క్యారేజీలు తెచ్చుకుంటున్నారని, ఆడపిల్లలకు కావలసినటువంటి టాయిలెట్స్ నిర్వహణ పూర్తిగా అధ్వానంగా ఉందని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర సెక్రటరీ బంగారు రాము తెలుపుతూ ఒక వినతి పత్రాన్ని అందించారు. ఈ మేరకు మార్కెట్ యార్డులో గల ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొనటానికి వచ్చిన ఎమ్మెల్యే కాగితకు ఈ వినతి పత్రాన్ని అందించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే వెంటనే ఒక విచారణ చేయాలని అధికారులను ఆదేశించారు.

## సీఎం సహాయ నిధికి రూ.7,92,361 విరాళం అందించిన ఏపీ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్



**పెడన ,సెప్టెంబరు 22( ఆంధ్రపత్రిక):** సీఎం సహాయ నిధికి రూ.7,92,361 విరాళం అందించిన ఏపీ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్.. కృష్ణ జిల్లా శాఖ విజయవాడ వరద బాధితుల సహాయార్థం ఏపీ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (అప్స)కృష్ణాజిల్లా శాఖలోని మచిలీపట్నం, గన్నవరం డివిజన్లకు చెందిన 50 మంది ప్రైవేట్ విద్యా సంస్థల అధినేతలు ఉపాధ్యాయ సిబ్బంది మరియు విద్యార్థులు భాగస్వామ్యంతో సేకరించిన 7,92,361 చెక్కును సీఎం సహాయనిధి పేరిట ఏపీ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్, కృష్ణాజిల్లా అధ్యక్షులు అనుమకొండ గౌరీ ప్రసాద్ కు ఆదివారం స్థానిక విశ్వభారతి హై స్కూల్ నందు జరిగిన జిల్లా సర్వసభ్య సమావేశంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొమ్మారెడ్డి కిషోర్, సి.హెచ్.ఎస్.ఎన్ రాజు, వి సుందరం, V D S ప్రసాద్, సాబుజాన్, బి హనుమంతరావు, జిల్లా కార్యదర్శి అజ్మతుల్లా ఖాన్, కోశాధికారి పూర్ణచంద్రచార్యులు, డివిజన్ అధ్యక్షులు కేవీ జాన్ , కె ప్రభాకర్, కె నాగమోహనరావు,కె దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు . జిల్లా అధ్యక్షులు గౌరీ ప్రసాద్ మాట్లాడుతూ విద్యాసంస్థల అధినేతలందరికీ అభినందనలు తెలియజేస్తూ ఈ చెక్కును బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు కి అందజేయడం జరుగుతుందని తెలియజేశారు.

## వరద బాధితులకుచేయూత

- డీఎస్ఓ పూర్వ విద్యార్థులు, నాద యోగ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో దుస్తుల పంపిణీ





**విజయవాడ , సెప్టెంబర్ 22, (ఆంధ్రపత్రిక) :** విజయవాడ వరద ప్రభావ ప్రాంతమైన సుందరయ్య నగర్, న్యూ రాజరాజేశ్వరి పేట, ఉడా కాలనీ వరద బాధితులకు డీఎస్ఓ పూర్వ విద్యార్థులు, హైదరాబాద్ నాదయోగ సాంస్కృతిక సంస్థ సంయుక్తంగా దుప్పటి, టవలు, చీర, లుంగి ఒక కిట్ గా అందజేశారు. డీఎస్ఓ పూర్వ విద్యార్థి నాయకురాలు గంగాభవాని, నాదయోగ సాంస్కృతిక సంస్థ ఫౌండర్ నాగవర్ధిని మాట్లాడుతూ విజయవాడ వరద బాధితులకు మానవతా దృక్పథంతో తమకు చేతనైనంత సాయం చేయటం సంతోషంగా ఉందని అన్నారు. బాధిత ప్రజలకు స్వచ్ఛంద సంస్థలు వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు మానవతా దృక్పథంతో ఎంతో సాయం అందజేస్తున్నారని, అయినప్పటికీ అది వారి బాధలు తీర్చలేవని, ప్రభుత్వం కూడా అర్హులైన వరద బాధితులందరికీ సాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాదయోగ సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు డాక్టర్ నవీన్ చెట్టి , డీఎస్ఓ పూర్వ విద్యార్థి నాయకులు టి నరసింహారావు, శ్రీనివాస్, నారాయణరెడ్డి, లక్ష్మి, నాదయోగ కార్యదర్శి స్వాతి శ్రీధర్, ఉప కార్యదర్శి ప్రజ్ఞ, సభ్యులు సూకతోటి శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు. తాము చేపట్టిన ఈ చిరు సహాయ కార్యక్రమానికి సహకరించిన మిత్రులు త్రినేత్ర అపార్ట్మెంట్ ప్రెసిడెంట్ గద్దె శ్రీనివాసరావు, బి శ్రీదేవి, శిరీష, సాకేత్, తదితరులు, పాలమాని ప్రసాద్, మద్దిశెట్టి నాగరాజు, లావణ్య, సర్నాల సురేష్, సబ్ ఎడిటర్ శ్రీధర్, కే దుర్గ, పి పద్మ, లక్ష్మి తదితరులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పీజీ వైద్య విద్య మన హక్కు, పోరాటమే మన దిక్కు.

ప్రజా సేవ చేసే వైద్యుల పై ఎందుకు ఇంత వివక్ష.




**పెడన ,సెప్టెంబరు 22( ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుల సంఘం ఆదేశాలు అనుసరించి 3 వ రోజున కృష్ణా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం వద్ద జి ఓ 85 ని రద్దు చేయాలని నినాదాలు చేస్తూ వైద్యులు ర్యాలీ నిర్వహించారు..ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ జి ఓ 85 వల్ల సర్వీసెస్ చేస్తున్న వైద్యులు నష్టపోతున్నారు అని, పీజీ వైద్య విద్య తమ హక్కు అని, తమకు న్యాయం చేయాలంటూ నినాదాలు చేశారు.రేపు చలో విజయవాడ కార్యక్రమం కి హాజరు అవుతున్నట్లు తెలిపారు . కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ సభ్యులు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## మారేడుమిల్లిలో గల్లంతైన మెడికోల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేయాలి

అధికారులకు సమాచార శాఖా మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశం



**నూజివీడు , సెప్టెంబర్, 22, (ఆంధ్రపత్రిక ):** అల్లూరి సీతారామరాజు మన్యం జిల్లా మారేడుమిల్లిలో విహారయాత్రకు వెళ్లిన ఏలూరు ఆశ్రమ వైద్య కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థుల గల్లంతుపై రాష్ట్ర సమాచార పౌర సంబందాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గల్లంతైన విద్యార్థుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేయాలని మంత్రి పార్థసారథి అల్లూరి జిల్లా అధికారులను ఆదేశించారు. ఏలూరు జిల్లా ముసునూరు మండలంలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో పర్యటిస్తున్న మంత్రి పార్థసారథికి విద్యార్థుల గల్లంతు విషయం తెలిసిన వెంటనే ఏలూరు, అల్లూరి జిల్లా కలెక్టర్లను వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు మెరుగైన వైద్య సేవలందించాలని, గల్లంతైన విద్యార్థుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.



## ఇంటింటికి కరపత్రాలు పంపిణి

**పాలసముద్రం,సెప్టెంబర్.22 (ఆంధ్ర పత్రిక)** గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరవనీయులు డాక్టర్ వి యం థామస్ సూచనల మేరకు ఇది మంచి ప్రభుత్వం అనే కరపత్రాలను పాలసముద్రం మండలం ఆముదల పంచాయతీ రేణుకపురం, గొల్ల కండిగ,కొత్త కండిగ, బీసీ కాలనీ,రంగాపురం, ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీడి నెల్లూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి టి. అరుల్ నాథన్ గారు బుజ్జి, హేమాద్రి, రుద్ర ,మరియు సచివాలయ సిబ్బంది రంగనాయకులు కృష్ణమూర్తి, వంశీ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చిత్తూరు జిల్లాలో అందరూ ఎమ్మెల్యేలు ఐక్యతతోనే ఉన్నాం

### ఎమ్మెల్యే డాక్టర్ థామస్

**మనతో ఉంటూ మన పార్టీ వాళ్లే మనకు వెన్నుపోటు వెన్నుపోటు పొడిచే వాళ్ళు ఉన్నారు వాళ్లతో జాగ్రత్త.. పులివర్తి నాని**



**ఎస్ఆర్ పురం సెప్టెంబర్.22 (ఆంధ్రపత్రిక)** చిత్తూరు జిల్లాలో అందరూ ఎమ్మెల్యేలు ఐక్యమత్యంగా ఉన్నాం ఎవరి మధ్య ఎటువంటి విభేదాలు లేవు అని గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అన్నారు కొందరు మనతో ఉండి కోవట్లాగా నాయకులు మధ్య చిచ్చు పెట్టి పెట్టాలని చూస్తుంటారు వాటిని మీరు నమ్మకండి అని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తెలిపారు అలాగే చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ మన పార్టీలో ఉంటూ మనకు వెన్నుపోటు పొడిచే వాళ్ళు ఉంటారు వాళ్లతో జాగ్రత్తగా ఉండాలి అని అన్నారు అలాగే గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తనయుడు డాక్టర్ రాహుల్ జన్మదిన మేము పాల్గొనడం చాలా సంతోషం అని పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ అన్నారు అలాగే ఎమ్మెల్యే తనయుడు డాక్టర్ రాహుల్ నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ నియోజకవర్గ ప్రజలకి మంచి చేయాలని తండ్రి బాటలో తనయుడు నడవాలని ఎమ్మెల్యేలు డాక్టర్ రాహుల్ ను అభినందిస్తూ ఆశీర్వదించారు...

## జగన్ ఇంటిని ముట్టడించిన వికోటకు చెందిన బీజేవైఎమ్ రాష్ట్ర నేత శివ



**వి.కోట సెప్టెంబర్ 22(ఆంధ్రపత్రిక):**ప్రపంచ ప్రసిద్ధిచెందిన కలియుగ దైవం శ్రీవెంకటేశ్వర స్వామి వారి దివ్య ప్రసాదం లడ్డూని అత్యంత దారుణంగా కలుషితం చేసి, యావత్ హిందువుల మనోభావాలను కించపరిచిన మాజీ ముఖ్యమంత్రి జగన్ ఇంటినీ ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు వంశీ ఆధ్వర్యంలో ముట్టడి జరిగింది. ఆదివారం మధ్యాహ్నం విజయవాడలో జరిగిన ఈ కార్యక్రమంలో వికోటకు చెందిన బీజేవైఎమ్ రాష్ట్ర నాయకుడు శివరాజ్ కుమార్(శివ) పాల్గొన్నాడు. ఈ సందర్భంగా వారు జగన్ ఇంటి ముందు హిందూ ద్రోహి జగన్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు.

## పంతం నానాజీ రఘురామకృష్ణం రాజులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి



**నిడదవోలు, సెప్టెంబర్22 (ఆంధ్రపత్రిక)** :కాకినాడ రంగరాయ వైద్య కళాశాల ప్రొఫెసర్ డా. ఉమామహేశ్వరరావు పై దాడికి పాల్పడి దుర్భాషలాడిన కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీపైన ఉండి నియోజకవర్గం ఏలూరుపాడు లో డా. బి. ఆర్ అంబేద్కర్ ఫ్లెక్సీని చించివేసిన ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు పైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను నమోదు చేసి రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు జువ్వల రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నిడదవోలు పట్టణం సుబ్బరాజుపేటలో స్థానిక డా. బి. ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద దళితులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా దళితులపై అనేక దాడులు జరిగాయని అనేకమంది హత్యలకు గురయ్యారని నిందితులను అప్పటి వైసిపి ప్రభుత్వం శిక్షించకుండా యదేచ్ఛగా వదిలి వేయడంతో మొన్న జరిగిన ఎన్నికలలో తగిన మూల్యం చెల్లించుకుందని గుర్తు చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం కూడా పంతంనానాజీ రఘురామకృష్ణంరాజుల వంటి వారిపై చర్యలు తీసుకోకుంటే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు డొంక రమేష్ అంబటి పుల్లారావు గద్దం కుమార్ కొయ్య రామారావు మద్దాల శ్రీను బయ్యే శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఐసీ స్థిరత్వానికి ఏజెంట్లు వ్యవస్థ ఎంతో తోడ్పాటు




**ఎమ్మిగనూరు. సెప్టెంబర్.22 (ఆంధ్రపత్రిక)** ఎల్ఐసీ స్థిరత్వానికి ఏజెంట్లు వ్యవస్థ ఎంతో తోడ్పడుతుందని ఎల్ఐసి యాజమాన్యం ఎన్నో సార్లు కొనియాడారనిలియాపి ఆల్ ఇండియా వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కమిటీ చైర్మన్ నారాయణ రెడ్డి. లియాఫీ జోనల్ ప్రెసిడెంట్ జంపాల కృష్ణారెడ్డి, లియాఫీ కడప డివిజన్ ప్రెసిడెంట్ జయ భారత్ రెడ్డి లు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక కుర్ని కళ్యాణ మండపం నందు ఎమ్మిగనూరు బ్రాంచ్ లియాఫీ మూడు సంవత్సరాలకు ఒకసారి జరిగే సర్వసభ్య సమావేశం లియాఫీ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరుగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్ఐసి ఏజెంట్ల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తూ, యాజమాన్యంతో పోరాటంగా సానుకూలంగా లియాఫీ పోతుందన్నారు. ప్రస్తుతం ఎల్ఐసి మార్కెట్ లో 63% పైగానే ఉందని, 22 శాతం ఎల్ఐసి గ్రోథింగ్ తో ఉండగా, ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలు ఐదు శాతం గ్రోతింగ్ కూడా లేవని అన్నారు. 1991 వ సంవత్సరంలో ఎల్ఐసి ఏజెంట్లకు గ్రూప్ ఇన్సూరెన్స్ పదివేలు ఉండగా నేడు 15 లక్షలు ఉందని, అలాగే మెడికల్ క్లైమ్ పదివేలు ఉండేదని ప్రస్తుతం ఐదు లక్షలకు పోరాటం ద్వారానే తీసుకొచ్చామని, ఏజెంట్లకు 65 సంవత్సరాల తర్వాత గ్రాడ్యుటి ఐదు లక్షలు వారి వ్యాపారం ప్రకారం ఇచ్చేలా సాధించగలిగిందన్నారు. అలాగే ఎల్ఐసి కంపెనీ అభివృద్ధి పథంలో నడవాలంటే ఏజెంట్ నాణ్యమైన బిజినెస్ ఇవ్వాలని పిలుపునిచ్చారు. బ్రాంచ్ లియాఫీ అధ్యక్షులుగా, కార్యదర్శిగా, ఆర్థిక కార్యదర్శిగా పోటీ నెలకొనడంతో ఎన్నిక జరిగింది. ఎన్నికలను జోనల్ డివిజన్ నాయకులు పరిశీలకులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జోనల్ డివిజన్ నాయకులు టి కృష్ణ, నీలప్ప గజేంద్ర రెడ్డి సిద్ధ లింగ రంగస్వామి రమేష్ ఆంధ్రయ పాల్గొన్నారు

నూతన కమిటీ ఎంపిక:

యాఫీ ఎమ్మిగనూరు బ్రాంచ్ అధ్యక్షులుగా పి ప్రభాకర్ రెడ్డి, కార్యదర్శిగా బి జయన్న, ఆర్థిక కార్యదర్శిగా బి వీరేష్ అత్యధిక ఓట్లతో గెలిచారు. ఉపాధ్యక్షులుగా మధుసూదన్ రెడ్డి సుధాకర్ ప్రభాకర్ మహిళా ప్రతినిధులుగా ఇందిరావతమ్మ సునీత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

## పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకలో యువ నేత ఎంజి రెడ్డి

### సునీత చేతుల మీదుగా శ్రీరామ్ జన్మదిన వేడుకలు



**రేణిగుంట, సెప్టెంబర్ 22, (ఆంధ్రపత్రిక)** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి పరిటాల రవీంద్ర (రవి) తనయుడు పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకలను రాప్తాడులో ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదినం వేడుకలకు రేణిగుంట టిడిపి యువ నేత పంచాయతీ వార్డు సభ్యులు ఎంజీ రెడ్డి బృందం హాజరై మాజీ మంత్రి పరిటాల సునీత చేతుల మీదుగా జన్మదిన వేడుకలు ఘనంగా చేపట్టారు. ముందుగా పరిటాల శ్రీరామ్ తల్లి పరిటాల సునీతను కలసి పుష్పగుచ్ఛం అందించి ఆమె చేతుల మీదుగా కేక్ కట్ చేసి పరిటాల శ్రీరామ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పరిటాల సునీత మాట్లాడుతూ.. పరిటాల శ్రీరామ్ తండ్రి పరిటాల రవికి రెండు తెలుగు రాష్ట్రాల్లో నేటికి అభిమానులు ఉన్నారని నేడు ఆయన తనయుడు పరిటాల శ్రీరామ్ జన్మదిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల జిల్లాల నుండి పలువురు అభిమానులు చేరుకొని ఇలా ఘనంగా వేడుకల్లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట టిడిపి యువ నాయకులు బుల్లెట్ రాజు, విశాల్ పాల్గొన్నారు.

## కోరుమామిడిలో ప్రక్కదారి పట్టిన ఉపాధి హామీ పథకం

- లక్షలు కొల్లగొట్టిన ఫీల్డ్ అసిస్టెంట్, మస్తార్లలో ఎక్కువ శాతం బంధువుల స్నేహితుల పేర్లే,
- టెక్నికల్ అసిస్టెంట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్ ఏపీఓ ఎంపీడీవో ల వాటాలు ఎంత?
-గ్రామంలో బహుళ అంతస్తుల భవనాలు పంట పొలాలను కొనుగోలు చేసినట్లు పక్కా సమాచారం,

**నిడదవోలు, సెప్టెంబర్22 (ఆంధ్రపత్రిక)** :గ్రామీణ ప్రాంతాలలో పేదలకు ఉపాధి కల్పించి వారి జీవితాలకు భరోసా కల్పించాలని సంకల్పంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టి వందల కోట్ల రూపాయలు వెచ్చిస్తుంటే అందులో ఉద్యోగులు దొంగ మస్తర్లు వేసేసుకుని గాది క్రింద పందికొక్కుల్లా బొక్కేస్తున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు చూచి చూడనట్లు వదిలేస్తున్నారు. ఈ కేటుగాళ్లకు రాజకీయ నాయకుల అండదండలు కూడా పుష్కలంగా ఉంటున్నాయి. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం కోరుమామిడి గ్రామంలో ఒక వ్యక్తి సుమారు 8 సంవత్సరాలుగా ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్నాడు ఇతను ఒక పేద కుటుంబం నుండి వచ్చిన వ్యక్తి ఇతను నేర్పరితనంతో గ్రామంలో రాజకీయ నాయకులతో సన్నిహితంగా ఉంటూ పై అధికారులతో మంచి సంబంధాలను కొనసాగిస్తూ వారికి ముడుపులు ముట్ట చెబుతూ అనతి కాలంలోనే లక్షల రూపాయలు ప్రభుత్వ ధనాన్ని కొల్లగొట్టినట్లు సమాచారం, పని కల్పించిన కూలీలకు ప్రతిరోజు మస్తర్లు (హాజరు) విధిగా వేయాలి. ఆ మస్తార్లల్లో ఎక్కువ శాతం ఇతని బంధువులు స్నేహితుల పేర్లే నమోదు చేసి వారి ఎకౌంట్లో పడిన వేతనాలను ఇతను వెనకేసుకుంటున్నాడు, ఈ విధంగా లక్షలాది రూపాయలను కొల్లగొట్టి మూడు అంతస్తుల భవనాన్ని నిర్మించగలిగాడు రెండు భవనాలను కొనగలిగాడు అదే విధంగా పంట భూములను కొనుగోలు చేశాడని గ్రామస్తులు చెబుతున్నారు.

ఒక ఫీల్డ్ అసిస్టెంట్ ఇంత కొల్లగొడుతున్న సంబంధిత అధికారులకు మరియు వీరి మీద మండల స్థాయి అధికారి అయిన ఎంపీడీవోకు తెలియడం లేదా అని గ్రామస్తులు వాపోతున్నారు, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ విజిలెన్స్ అధికారులు ఏం చేస్తున్నారని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు, ఇన్ని సంవత్సరాలుగా ఇన్ని లక్షల రూపాయలు పక్కదారి పడుతుంటే అధికారులకు తెలిసి కూడా వదిలేసారా వదిలేస్తే ఇందులో వారి వాటా ఎంత అనేది తేలాల్సి ఉంది. కోరుమామిడి లో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ లో జరుగుచున్న అవకతవకలపై దారిమల్లిన నిధులపై మరింత వివరణాత్మకంగా వార్తలు రేపటినుండి ఆంధ్రపత్రికలో చూడండి.

## శ్రీ కోటసత్తెమ్మ అమ్మవారి "దేవీ నవరాత్రుల" గోడ పత్రికను ఆవిష్కరించిన మంత్రి దుర్గేష్



**నిడదవోలు, సెప్టెంబర్22 (ఆంధ్రపత్రిక)** :తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ కోట సత్తెమ్మ అమ్మవారి దేవి నవరాత్రుల మహోత్సవాల గోడపత్రికను ఆదివారం రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వి. హరి సూర్య ప్రకాష్ వివరాలు తెలియజేస్తూ అమ్మవారి దేవీ నవరాత్రులు అక్టోబర్ 3నుండి12 వ తేదీ వరకు10రోజులపాటు అంగరంగ వైభవంగా జరుగుతాయని అన్నారు. అలాగే ఈ పది రోజులపాటు అమ్మవారికి కుంకుమ పూజలు, సరస్వతీ పూజలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహింపబడునని తెలిపారు. అలాగే పది రోజులపాటు భక్తుల సౌకర్యార్థం అఖండ అన్న సమారాధన ఏర్పాటు చేయడమైనదని అసిస్టెంట్ కమిషనర్ వి. హరి సూర్య ప్రకాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ దేవులపల్లి రవిశంకర్ ఆలయ ప్రధాన అర్చకులు శర్మ తదితరులు పాల్గొన్నారు.

## అన్యమతస్తులను తక్షణమే తొలగించి దేవదాయ శాఖను ప్రక్షాళన చేయాలి

### బిజెపి యువమోర్చా నాయకత్వంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇంటి ముట్టడి



**గుంటూరు, సెప్టెంబర్ 22(ఆంధ్రపత్రిక)** బిజెపి యువజన విభాగం భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు మిట్టా వంశీ కృష్ణ నాయకత్వంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లి ఇంటి ముట్టడి జరిగింది. తిరుమల కల్తీ లడ్డు వివాదం నేపథ్యంలో భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో జగన్ ఇంటి గేట్ ముందు ఆందోళన చేపట్టారు. తిరుమల శ్రీవారి దేవాలయం వద్ద వెంటనే జగన్ మోహన్ రెడ్డి 108 ప్రదక్షిణాలు చేసి, మోకాళ్లపై కూర్చొని లెంపలు వేసుకుని హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది హిందువులను జగన్ మోహన్ రెడ్డి క్షోభకు గురి చేశాడు. ఇప్పటికైనా తిరుపతి లడ్డు విషయంలో తాను చేసిన తప్పిదాల పాపం మొన్నటి ఎన్నికల ఫలితాలలో పండింది. జగన్ మోహన్ రెడ్డి ఇంటికి కాషాయ రంగులు వేసిన బిజెపి యువమోర్చా నాయకులు. సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలని బిజెపి యువమోర్చా నాయకులు డిమాండ్ చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం నందు లడ్డు మరి ఇతర ఆహారాలలో కల్తీ చేశారని ఆందోళన చేశారు. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఇంటి ముందు దిష్టిబొమ్మ దగ్ధం ఆందోళనను అడ్డుకున్న పోలీసులు బీజేపీ నేతలను అదుపులోకి తీసుకుని మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలింపు విషయం తెలుసుకున్న తెలుగుదేశం జనసేన నాయకులు మంగళగిరి పోలీస్ స్టేషన్ కు విచ్చేసి యువ మోర్చా నాయకులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్ర కుమార్ మాట్లాడుతూ తిరుమల తిరుపతి లడ్డు ప్రసాదాన్ని ఏ విధంగా అయితే అపవిత్రం చేశారో రాష్ట్రంలోని అన్ని దేవాలయాలలోని ప్రసాదాన్ని కూడా ఇదే విధంగా అపవిత్రం చేసినట్టుగా అనిపిస్తుందని తక్షణమే అన్ని దేవాలయాల్లోని ప్రసాదాన్ని కూడా ఫుడ్ సేఫ్టీ కంట్రోల్ వారికీ పంపి ఆ ప్రసాదాలను కూడా పరిశీలించి నివేదిక ఇవ్వాలని అన్నారు. హిందూ దేవాలయాల్లో హిందువులు కాకుండా అన్యమతస్తులు ఉంటం వల్లే ఇటువంటి దుర్మార్గాలు జరుగుతున్నాయని అటువంటి అన్యమతస్తులను తక్షణమే విధుల నుంచి తొలగించి దేవాదయా శాఖను ప్రక్షాళన చేయాలని అలాగే తిరుమలలోని లడ్డు ప్రసాదానికి కేటాయించిన నెయ్యి ట్యాంకర్లను ఎవరైతే అధికారులు పరిశీలిస్తారో వారందరి జాబితా సేకరించి తక్షణమే వారందరిని భర్తరఫ్ చేయాలని జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్ర కుమార్ డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్ర కుమార్ బీజేపీ మంగళగిరి అసెంబ్లీ కన్వీనర్ పంచుమర్తి ప్రసాద్ బిజెపి యువమోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవనీత్ కృష్ణారెడ్డి యువమోర్చా గుంటూరు, విజయవాడ బాపట్ల, కాకినాడ జిల్లా అధ్యక్షులు మైల హరికృష్ణ, నరసరాజు, మణికుమార్, పాపారావు యువమోర్చా రాష్ట్ర కార్యదర్శిలు జీవన్ ప్రసాద్, శివ యువమోర్చా కోస్తాంధ్ర జోన్ ఇంచార్జ్ అశోక్ రెడ్డి యువమోర్చా ఐటీ సెల్ స్టేట్ కన్వీనర్ జీవీ రెడ్డి, యువమోర్చా రాష్ట్ర కోశాధికారి కృష్ణ చైతన్య యువమోర్చా సోషల్ మీడియా స్టేట్ కన్వీనర్ రవి మణికాంత్ వాసు తదితరులు పాల్గొన్నారు.

## అపరిశుభ్రం వల్ల విజృంభిస్తున్న వ్యాధులు



**ఎమ్మిగనూరు. సెప్టెంబర్ 22 (ఆంధ్రపత్రిక)** వీధుల్లో పరిసరాల అపరిశుభ్రత వల్ల విజృంభిస్తున్న వ్యాధులు ప్రజలకు అనేక రోగాల బారున పడే ప్రమాదం ఉంది కాబట్టి ప్రతి ఒక్కరూ వీధుల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి మున్సిపల్ డీఈ నీరజ పిలుపునిచ్చారు. ఆదివారం స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో పట్టణంలోని సోమప్ప సర్కిల్ నందు స్వచ్ఛత భాగి దారి కార్యక్రమంలో పురపాలక సంఘం పరిధిలో ఎర్రకోట జడ్పీ హైస్కూల్ విద్యార్థినీ విద్యార్థులు మరియు వారి అధ్యాపకబృందం కలిసి స్వచ్ఛత హి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ డీఈ మాట్లాడుతూ పట్టణంలో విచ్చలవిడిగా తిరుగుతున్న పశువుల వివిధ రకాల ప్లాస్టిక్ వ్యర్థాలను తిని అనేక రోగాల బారిన పడుతున్నాయన్నారు. కావున పశువుల యజమానులు వాటిని తమ ఇంటిలోనే ఉంచుకోవాలని అలాగే వ్యర్థాలను ఆరు బయట వేయరాదని మున్సిపల్ వాహనానికి అందివ్వలన్నారు. ఆరుబయట వీధులలో ఉమ్మి వేయడం వల్ల పరిసరాల్లో అపరిశుభ్రత ఏర్పడుతుందన్నారు. ప్రతి ఇంటి నుండి చెత్త పురపాలక సంఘానికి అందజేయాలనే మంచి సందేశాల, గేయాల ద్వారా నాటకాల ద్వారా నృ త్యాల ద్వారా పుర ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులుగారి , ఏ ఈ మదన్ కుమార్, జయవర్ధన్ ,శానిటరీ మరియు పర్యావరణ సెక్రటరీలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## మొదటి 100 రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వం

### ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్




**అచ్యుతాపురం, సెప్టెంబర్ 22,( ఆంధ్రపత్రిక)** ఎలమంచిలి నియోజకవర్గంలో అచ్యుతాపురం మండలంలో కొండకర్ల గ్రామంలో ఆదివారం నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం. ఈ కార్యక్రమంలో స్థానిక ఎలమంచిలి నియోజవర్గం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సంక్షోభంలోనూ కూడాసంక్షేమం అందించి, అభివృద్ధికి రెక్కలు తొడిగి, మొదటి 100 రోజుల్లోనే 'ఇది మంచి ప్రభుత్వం!'లి అని ప్రజల చేత అనిపించుకుంటోంది కూటమి ప్రభుత్వం అని అన్నారు. ముఖ్యంగా కొండకర్ల ఆవని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామన్నారు. ఆవను రిజర్వ్ పారోస్ట్ చేస్తామన్నారు. ఆవ వైపు కన్నెత్తి చుస్తే తిహార్ జైలకి పంపిస్తానన్నారు.

నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ మెగా డీఎస్సీ లో 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీని చేపట్టడం, పింఛన్లు ఒకేసారి రూ. 1000 పెంచి రూ. 4 వేలు ఇవ్వడం ఒకటైతే మొదటి నెల ఒక్కొక్కరికీ రూ. 7000లు చొప్పున ఒకేరోజు 65.18 లక్షల మందికి ఇంటింటికీ వెళ్లి రూ. 4.408 కోట్లు పంపిణీ చేయడం దేశంలోనే ఒక తిరుగులేని సంక్షేమ చరిత్ర అని, పేదల కోసం రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 5 రూపాయలతోనే ఆకలి తీర్చే 175 అన్న క్యాంటీన్లను పునః ప్రారంభించడం, ప్రజలకు నిద్ర లేకుండా చేసిన "ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్"ను రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించారు అన్నారు. ప్రతి నెలా ఒకటో తారీఖునే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నారు అని రూ. 1674.47 కోట్ల ధాన్యం కొనుగోలు బకాయిలను చెల్లించి అన్నదాతను ఆదుకున్నారు అని, స్థానిక సంస్థలకు రూ. 1452 కోట్లు ఇచ్చి పంచాయతీలకు ప్రాణం పోశారు అన్నారు.

విజయవాడ నగరం వరదలలో విలవిలలాడుతున్నప్పుడు, 10 రోజుల పాటు బస్సులో ఉండి, నిద్రాహారాలు మాని, ప్రజలను ఓ తండ్రిలా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కాపాడుకున్నారు అన్నారు. కూటమి ప్రభుత్వం ఇక మీదట కూడా ప్రజల ఆకాంక్షలకు, అవసరాలకు అనుగుణంగా పనిచేస్తుందని చంద్రబాబు, పవన్ కళ్యాణ్ హామీ ఇస్తున్నారు. సూపర్ సిక్స్ కార్యక్రమంలో భాగంగా దీపావళి నుండి మొదటి గ్యాస్ సిలిండర్ కూడా అందించడానికి ప్రభుత్వం సిద్ధమైందన్నారు. తిరుపతి లడ్డుని కల్తీ చేసి, తిరుపతిని అపవిత్రం చేశారు. ఇది అత్యంత దారుణం అన్నారు. జగన్మోహన్ రెడ్డి కమిషన్లు కక్కుర్తి పడి, ఇదంతా చేశారు అని, పైగా జగన్మోహన్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టి దారుణమైన మాటలు మాట్లాడారు అన్నారు.

జగన్మోహన్ రెడ్డి హయాంలో వ్యవస్థీకృత అవినీతి జరిగిందండడానికి తిరుపతి లడ్డు కల్తీయే నిదర్శనం అన్నారు. జగన్మోహన్ రెడ్డి శిక్షార్హుడు.. ఇటువంటి నీచానికి పాల్పడిన వారిని కచ్చితంగా అరెస్ట్ చేయాలి అన్నారు. హిందూ మనోభావాల్ని కాపాడే దిశగా ప్రతి ఒక్కరు అడుగులు వేయాలని కోరుతున్నాను అన్నారు. యలమంచిలి నియోజకవర్గం లో సోమవారం తిరుపతి స్వామి వారి ప్రసాదం పై బ్రాహ్మణ ప్రముఖ లతో చర్చిస్తామన్నారు. అనంతరం ఇంటింటా కరపత్రాలను పంపిణీ చేసి ప్రభుత్వ సంక్షేమాన్ని వివరించారు. మరియు గత ప్రభుత్వంలో అభివృద్ధి చెయ్యలేదు కానీ ఇప్పుడు ఎలమంచిలి నియోజకవర్గంలో అభివృద్ధి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. మరియు అనంతరం పొలం పిలుస్తుంది పోస్టర్ ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగడ నాగేశ్వరరావు,లాలం భవాని భాస్కర్, రాజాన సన్యాసి నాయుడు, రాజాన రమేష్ కుమార్ మరియు ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు సర్పంచ్ లు, ఎంపీటీసీలు కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దేశంలో ప్రజాస్వామ్యాన్ని, లౌకికవాదాన్ని కాపాడటంలో

# ఏచూరి ఒక స్ఫూర్తి



"అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలోనూ కీలకపాత్ర దేశంలో ప్రజాస్వామ్యాన్ని లౌకికవాదాన్ని నిలబెట్టడంలోనూ, నేడు విజృంభిస్తున్న మతోన్మాదాన్ని అడ్డుకోవడంలోనూ సీతారాం ఏచూరి అలుపెరుగని పోరాటం చేశారని పలువురు వక్తలు పేర్కొన్నారు. సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంతాపసభ ఆదివారం ఉదయం విజయవాడ మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. దీనికి తెలుగుదేశం, వైసిపి, కాంగ్రెస్, అమాద్మీ, విసికెలతోపాటు అన్ని వామపక్ష పార్టీల నాయకులూ హాజరయ్యారు. తొలుత వక్తలను సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై. వెంకటేశ్వరరావు వేదికపైకి ఆహ్వానించగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు సభాధ్యక్షత వహించారు. తొలుత బేబీ, మంత్రి కొలుసు పార్థసారథి సంయుక్తంగా ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సంతాప సూచకంగా ఒక నిముషం మౌనం పాటించారు. ప్రజాశక్తి ప్రచురించిన ప్రత్యేక సంచికను బి.వి.రాఘవులు ఆవిష్కరించారు. కొండూరు వీరయ్య రూపొందించిన సీతారాం ఏచూరి పుస్తకాన్ని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఏం.ఏ.గఫూర్ ఆవిష్కరించారు."

**విజయవాడ, సెప్టెంబర్ 22 (ఆంధ్రపత్రిక) :**





**బహుముఖ ప్రజ్ఞాశాలి**
**సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు ఏం.ఏ. బేబి**

ఏచూరి బహుముఖ ప్రజ్ఞాశాలి అని చిన్న వయస్సులోనే కేంద్ర నాయకత్వంలో ప్రముఖ నాయకుడిగా ఎదిగారని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు ఏం. బే. బేబీ తెలిపారు. మార్క్సిజం, లెనినిజం యొక్క విశిష్టతను ఆయన తెలియజేశారని పేర్కొన్నారు. ప్రజాతంత్ర శక్తులను ఐక్యం చేయడానికి ఇండియా బ్లాక్ ఏర్పాటు చేయడంలో అన్ని పార్టీల వ్యక్తిగత అభిప్రాయాలను స్వీకరిస్తూనే ఏచూరి నిర్వహించిన పాత్రను మర్చిపోలేమని పేర్కొన్నారు.

**పేదల కోసం అహర్నిశలూ పనిచేశారు.**
**రాష్ట్ర సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి, టిడిపి నాయకులు కొలుసు పార్థసారథి**

పేదల కోసం అహర్నిశలూ పోరాడిన వ్యక్తి మరణం బాధాకరమని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి, తెలుగుదేశం నాయకులు కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. తెలుగు వ్యక్తిగా ఉంటడం గర్వకారణమని పేర్కొన్నారు. జెఎన్ యూనివర్శిటీలో కమ్యూనిజాన్ని బలోపేతం చేయడంతోపాటు ప్రజాస్వామ్య విలువల కోసం పనిచేశారని తెలిపారు. ఇందిరాగాంధీ అంటేనే భయపడుతున్న సమయంలో ఆమె పక్కన నిలబడి రాజీనామా చేయాలని కోరిన ధీరుడని తెలిపారు.

**భారత రాజకీయాల్లో తీరని లోటు**
**వైసిపి నాయకులు, మాజీ మంత్రి అంబటి రాంబాబు**

వైసిపి నాయకులు అంబటి రాంబాబు మాట్లాడుతూ కమ్యూనిస్టు ఉద్యమంలో కీలకపాత్ర పోషించారని తెలిపారు. ముఖ్యంగా పేద ప్రజల కోసం నిరంతరం పోరాడుతున్న శక్తిగా దేశవ్యాప్తంగానూ, ప్రపంచవ్యాప్తంగానూ భావించే పార్టీలో నిబద్ధతగా విద్యార్థిదశ నుండి అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారని తెలిపారు. ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో కీలక పాత్ర వహించే స్థాయికి ఏచూరి ఎదిగారని తెలిపారు. నమ్మిన సిద్ధాంతం కోసం జీవితాన్ని అంకితం చేశారని పేర్కొన్నారు. ఆయన మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి, భారత రాజకీయాల్లోనే తీరని లోటని తెలిపారు. పార్లమెంటులో ఏచూరి ప్రవేశపెట్టిన సవరణలు, ఉపన్యాసాల తరువాత పార్లమెంటు ప్రభావితం అయిన అంశాలను గుర్తుచేసుకుంటే ఒక మంచి పార్లమెంటేరియన్ గా చేసిన సేవలు గొప్పవని తెలిపారు.

**ఏచూరి మరణం దేశానికీ నష్టం**
**సిపిఎం పొలిట్బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు**

ఏచూరి మరణం కమ్యూనిస్టు ఉద్యమంతోపాటు, దేశానికి కూడా నష్టమని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి. రాఘవులు పేర్కొన్నారు. విప్లవకారుడు, కమ్యూనిస్టు దేశంలో సిపిఎంను అభివృద్ధి చేసి నిర్మించే కర్తవ్యంలో ముఖ్యపాత్ర వహించారని, క్లిష్ట సమయంలో దూరమయ్యారని వివరించారు. దేశంలో బిజెపి మెజార్టీ తగ్గినా ముఖ్యమైన అంశాలను కొనసాగిస్తోందని తెలిపారు. కీలకమైన ప్రజాస్వామికంగా దేశాన్ని కొనసాగించడం వంటి అంశంపై ఏచూరి అన్ని రాజకీయపక్షాలను ఒకతాటిపైకి తేవడంలో అత్యంత కీలకంగా వ్యవహరించారని పేర్కొన్నారు.

**పేదల ముద్దుబిడ్డ ఏచూరి**
**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు**

సీతారాం ఏచూరి పేదల ముద్దుబిడ్డని సభకు అధ్యక్షత వహించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. జీవించినంత కాలం పేదల సంక్షేమం కోసం కృషి చేశారని, చట్టసభల్లోనూ పోరాడారని పేర్కొన్నారు. భాషా సాంస్కృతిక వైవిధ్యంతోనూ, ప్రజలతోనూ ఆయనకు సంబంధం ఉందని తెలిపారు. అనేక ఉద్యమాల్లో పాల్గన్నారని వివరించారు. రాష్ట్ర విభజన సమయంలో రాష్ట్ర ఐక్యత కోసం గళం విప్పారని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా సీతాఆరం ఏచూరి అందరికీ ఇష్టమైన వ్యక్తిని పేర్కొన్నారు. ఏచూరి మరణంతో గొప్ప రాజనీతిజ్ఞుడు, కమ్యూనిస్టు, రచయిత, ఉపన్యాసకులు, స్నేహశీలిని కోల్పోయామని పేర్కొన్నారు.

**ఏచూరి పోరాటమే మాకు స్ఫూర్తి : వైఎస్ షర్మిల**

ఏచూరి లౌకిక వాది, మానవతావాది, ఉత్తమ పార్లమెంటేరియన్ అని పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల పేర్కొన్నారు. బిజెపి మీద చిరకాలం పోరాటం చేశాడని ఆ పోరాటమే తమకు స్ఫూర్తి అని ఆమె పేర్కొన్నారు. ఏచూరికి కాంగ్రెస్కు విడదీయరాని బంధం ఉందని, 2004లో యుపిఎ ఏర్పాటుకి, ప్రభుత్వం నిలబడటానికి ఎంతోకృషి చేశారన్నారు. యుపిఎలో భాగస్వామ్య పక్షాల మధ్య ఎప్పుడైనా వివాదాలు తలెత్తితే ఏచూరి సర్దుబాటు చేసేవారని వైఎస్ షర్మిల పేర్కొన్నారు. ఇప్పుడున్న ఇండియా బ్లాక్ ఏర్పాటుకు ఆద్యుడు ఏచూరి అని, రాహుల్ గాంధీ కూడా ఏచూరి సలహాలు తీసుకుంటారని తెలిపారు. పదవులు, పైసలు ముఖ్యం కాదని, నమ్మిన సిద్ధాంతం కోసం నిలబడిన గొప్ప వ్యక్తి ఏచూరి సీతారాం పేర్కొన్నారు.

**అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన కమ్యూనిస్టు నేత ఏచూరి**
**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ**

అంతర్జాతీయ స్థాయిలో తనకంటూ ప్రత్యేకంగా గుర్తింపు పొందిన కమ్యూనిస్టు నేత ఏచూరి సీతారాం అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు.

**చిరస్మరణీయుడు**
**రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనరు వడ్డే శోభనాద్రీశ్వరరావు**

ఏచూరి కోట్లాది మంది హృదయాల్లో చిరస్మరణీయుడుగా నిలిచిపోతారని రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనరు వడ్డే శోభనాద్రీశ్వరరావు పేర్కొన్నారు. విలక్షణమైన వ్యక్తని, అందరినీ కలుపుకుని పోయే ఆయన మనస్తత్వం అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపును తెచ్చిందని అన్నారు. యుపిఎ-1లో కామని మినిమమ్ ప్రోగ్రామ్, ఆహార భద్రతా చట్టం, ఆర్ టిఐ లాంటి పలు చట్టాలు కాంగ్రెస్ తీసుకురావడంలో ఏచూరి కీలక పాత్ర పోషించాడన్నారు. తాను ఎంపిగా ఉన్న సమయంలో తరచుగా సూర్జిత్, ఏచూరిను కలుస్తుండేవాడినని వడ్డే శోభనాద్రీశ్వరరావు పేర్కొన్నారు.

సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి హరనాథ్ మాట్లాడుతూ ఏచూరి మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు అని అన్నారు. దేశంలో మతోన్మాద ఫాసిస్టుల శక్తుల పాలనలో అప్రకటిత ఎమర్జెన్సీ రాజ్యమేలుతోందన్నారు. గతంలో యుపిఎ తరహాలో ప్రస్తుతం ఇండియా కూటమి ఆవిర్భావం జరిగిందని చెప్పారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగంపై దాడి జరుగుతున్న నేపధ్యంలో ఏచూరి మరణం తీరని లోటు అన్నారు. సిపిఐ(ఎంఎల్) రాష్ట్ర నాయకులు జాస్తి కిషోర్ బాబు మాట్లాడుతూ ప్రజలందరికీ సేవ చేయడమే అత్యున్నతి వృత్తి అని కారల్ మార్క్ భావించారని అన్నారు. మార్క్స భావనను పుణికిపుచ్చుకొని విద్యార్థి దశ నుంచే అణగారిన వర్గాల ప్రతినిధిగా ఏచూరి ఉ న్నారని చెప్పారు. ఆమాద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ శీరం రమేష్ మాట్లాడుతూ ఏచూరి దేశానికి చేసిన సేవలు మరువలేనివని అన్నారు. కేంద్రంలో మెజార్టీగా ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని మైనార్టీగా నిలిపేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశారని చెప్పారు. ఏచూరి బహుబాషా కోవిధులని, అపార పరిజ్ఞానం ఉన్న వ్యక్తి అని తెలిపారు. సమసమాజ స్థాపన కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అలుపెరగని పోరాటం నిర్వహించారని చెప్పారు. విద్యార్థి నాయకుడిగా ఉద్యమాలు ప్రారంభించి తుది శ్వాస వరకు ప్రజల కోసం పనిచేశారని చెప్పారు. ఏచూరి సిద్ధాంతాన్ని భవిష్యత్ తరాలకు అందించి దేశాన్ని కాపాడుకోవాలని, అదే ఆయనకు ఘనమైన నివాళి అని తెలిపారు. విసికె పార్టీ రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్ మాట్లాడుతూ దేశం సంక్షోభంలో ఉన్న సమయంలో ప్రజల పక్షాన కమ్యూనిస్టుగా గొప్ప పాత్ర నిర్వహించారని చెప్పారు. ప్రజాస్వామ్య శక్తులను ఏకీకరణ చేసి ఏకతాటిపై నడిపించగలిగారని అన్నారు. సరిహద్దు గాంధీలా అన్ని పార్టీలతో మమేకమయ్యారని తెలిపారు. భారతదేశం చాలా గొప్పదని, అలాంటి దేశాన్ని పాడుచేస్తున్నందుకే మోడీకి తాను వ్యతిరేకి అని ఏచూరి మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అన్నారని చెప్పారు. గత ఎన్నికల్లో 400 సీట్లు సాధిస్తామని ప్రగల్భాలు పలికిన బిజెపిని పక్కన కూర్చోపెట్టారని, ఇండియా కూటమి ఏర్పాటులో ఆయన నిర్వహించిన పాత్ర కీలకమన్నారు. దేశ రాజకీయాల దశ, దిశను మార్చిన గొప్ప మేధావి అని కొనియాడారు. ఎంసిపిఐయు నాయకులు కాటం నాగభూషణం మాట్లాడుతూ ఇతర పార్టీలతోనూ ఆయన ఆప్యాయత, స్నేహశీలతతో ఉండేవారని అన్నారు. కామ్రేడ్ అంటే ఎలా ఉ 0డాలో ఆయన పలకరింపులో చూడొచ్చని వివరించారు. దేశంలో మతోన్మాదంతో కూడిన శక్తులు అధికారంలోకి వచ్చాయని, వారు అధికారంలో ఉండే ఫెడరలిజం విచ్ఛిన్నం అవుతుందని ధైర్యంగా చెప్పారని పేర్కొన్నారు. ఐలు జాతీయ అధ్యక్షులు సుంకర రాజేంద్రప్రసాదు మాట్లాడుతూ సీతారాం ఏచూరి ఆయన జీవితకాలం మొత్తం బిజెపికి, మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడారని తెలిపారు. అద్వానీ కూడా ఆయనను ఆలస్యంగా వచ్చారని అన్నారంటే ఆయన ప్రాధాన్యత ఏమిటో అర్థం చేసుకోవాలన్నారు. అనేక గొప్ప చట్టాలను తీసుకురావడంలో సీతారాం ఎలా ఆద్యుడో గుర్తించాలన్నారు. చెత్తచట్టాలకు వ్యతిరేకంగా పోరాడటంలో నూ ఆయన కీలకమని వివరించారు. ప్రజాస్వామానికి అనుగుణంగా సుప్రీం కోర్టులో తీర్పులు వచ్చాయంటే దానివెనుక సీతారాం అన్నారు. ప్రపంచస్థాయిలోనే గొప్పనాయకుడని అన్నారు. ఫార్వార్ బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి జయవర్ధన్ మాట్లాడుతూ ఆయన అడుగుజాడలన్నీ పేద డబుగు బలహీనవర్గాల కోసం పనిచేశారని వివరించారు. ఆర్ఎస్పి రాష్ట్ర కార్యదర్శి జానకిరాములు మాట్లాడుతూ ఏచూరి ఆశయాలు ముందుకు వెళతాయని పేర్కొన్నారు. ఆయన ప్రపంచ దేశాల కమ్యూనిస్టు ఉద్యమానికి దశాదిశలా మారారన్నారు.

## విజయవంతంగా సాంప్రదాయ మత్స్యకారుల

# ఆత్మీయ సభ





**విజయవాడ, సెప్టెంబర్ 22 (ఆంధ్రపత్రిక) :**మాజీ మంత్రివర్యులు, పూర్వ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు ఆధ్వర్యంలో విజయవాడలో ఏర్పాటు చేసిన సాంప్రదాయ మత్స్యకారుల ఆత్మీయ సభ విజయవంతం. రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసి, అలాగే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వేయడానికి గల కారణాలు తెలియజేయడం కొరకు మత్స్యకార సోదర కుల సంఘీయులతో ఆత్మీయు లతో ఈ సమావేశం ఏర్పా టు చేయడం. భయపెడితే భయపడే జాతి కాదు, కొల్లుఅన్యాయంగా నన్ను జైల్లో ఇరికించారు, నేను ఏమి తప్పు చేయలేదు. నేను జైల్లో ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు నా కుటుంబానికి అండగా ఉన్నారు. మోపిదేవి వెంకట రమణ రావు లాంటి సీనియర్ నాయకులు జగన్మోహన్ రెడ్డి వైకిరి నచ్చక తెలుగుదేశం పార్టీలో చేరటం శుభ పరిణామం. మత్స్యకారుల సొసైటీ ఆధ్వర్యంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొల్పుటకు ఆలోచన చేస్తున్నాం. కొల్లు రవీంద్ర ముఖ్య అతిథి కొల్లు రవీంద్ర, ఎక్సైజ్ గనుల శాఖ మాత్యులు మాట్లాడుతూ మోపిదేవి వెంకటరమణ రావు గారిలాంటి ప్రజానాయకుడు టీడీపీ లోకి రావడం శుభ పరిణామం అన్నారు. భయపెడితే భయపడే జాతి కాదని..., అన్యాయంగా జైలలో అక్రమంగా నిర్బంధించిన కూడా పార్టీ తనకి అండగా ఉందని చెప్పారు. మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి, అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుటకు ప్రత్యేక పథకాలు రూపకల్పన చేస్తామని, అవసరమైతే కేంద్ర ప్రభుత్వ నిధులను కూడా ఉపయోగించి మత్స్యకారులకు మరింత ఆర్థిక పరిపుష్టి సాధించేందుకు కృషి చేస్తామని చెప్పారు. మత్స్యకార సొసైటీ ఆధ్వర్యంలో ఫుడ్ ప్రాసెస్ యూనిట్లు నెలకొల్పుటకు ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. మత్స్యకారుల ఐక్యత కొరకు ఇటువంటి ఆత్మీయ సమాసాలు ఏర్పాటు చేయడం అభినందనీయం, స్వాగతనియం అంటూ గతంలో కూడా అనేక మత్స్యకారుల ఐక్యత సమావేశాలు ఏర్పాటు చేసిన విషయం కూడా ఈ సందర్భంగా మంత్రి ప్రస్తావించారు . నేను కలలో కూడా పార్టీ మారతానని ఊహించలేదు. మోపిదేవి. వైయస్ రాజశేఖర్ రెడ్డి వేరు, జగన్మోహన్ రెడ్డి వేరు. జగన్ కోసం జైలుకి కూడా వెళ్లాను. వైసీపీ పార్టీలో తీరని అన్యాయం జరిగింది. నేను గాని మిత్రుడు కొల్లు రవీంద్ర గాని ఎటువంటి కళంకితం లేని ప్రజా నాయకులము. టిడిపి పార్టీలో చేరి జాతికి అండగా నిలబడతాను. మోపిదేవి వెంకట రామారావు గారు మాట్లాడుతూ 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయంలో అనేక ఆటుపోట్లు ఎదుర్కొన్నారని ఎంపీపీ నుంచి ఎంపీ వరకు అంచలంచలుగా కష్టపడి పైకి వచ్చాన్నారు. విలువలతో రాజకీయాల్లో ఉన్నాను, కళంకిత రాజకీయాలు ఎన్నడు చేయలేదని, కేడర్ తోనే తన శ్వాస కేడర్ తోనే తన జీవితం అనుకున్న సమయంలో జగన్మోహన్ రెడ్డి తనకు సీటు నిరాకరించటం మి%శీ%గుడుపడని చర్య, తీవ్ర అవమానానికి గురి గురిచేసిందిని అన్నారు. తనకి సీటు నిరాకరించినా కూడా తనకు అప్పచెప్పిన బాధ్యతలు నిర్వహించి తర్వాతనే పార్టీ కి రాజీనామా చేశానని చెప్పారు. తాను పార్టీ మారతానని కలలో కూడా అనుకోలేదని, పార్టీ మారడానికి అనేక కారణాలు ఉన్నాయని అవి ఈ సందర్భంగా ప్రస్తావించడం సబబు కాదని తెలియజేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి నియతృత్వ పోకడలు నచ్చక సుమారు రెండు సంవత్సరాల రాజ్యసభ పదవికి సమయం ఉన్నా కూడా రాజీనామా చేశాను. నేను ఏ పార్టీలో ఉన్న నా జాతి సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. చంద్రమౌళి బిజెపి రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు, కర్రి పద్మశ్రీ పూర్వ శాసనమండలి సభ్యురాలు, బడుగు శ్రీకాంత్, జల్లా గోపీనాథ్, ఒడుకు గోపి, నరేంద్ర, మల్లాడి రాజు, కొక్కిలిగడ్డ మహేష్, ఆంధ్ర యూనివర్సిటీ ఉద్యోగుల సంఘం మల్లీడు రాంబాబు మరియు జనసేన రాష్ట్ర నాయకురాలు ఘంటసాల వెంకటలక్ష్మి, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సంఘం అధ్యక్షులు బర్రి ప్రసాద్, తెలంగాణ అగ్ని కుల క్షత్రియ సంఘం అధ్యక్షులు టి.వి. రావు, నెయ్యల సంఘం సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాటా గోపి, పట్టపు సంఘం రాష్ట్ర నాయకులు ఆర్. గోవింద్, వాడబలిజ రాష్ట్ర నాయకులు ముత్యాలు, రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు చిలకలపూడి పాపారావు, వడ్డీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సైదు గాయత్రి, రాష్ట్ర నాయకులు పీత శ్రీనివాసరాజు, వన్నెకుల క్షత్రియ సంఘం మాజీ డైరెక్టర్ భరత్ రెడ్డి, తెలంగాణ అగ్ని కుల క్షత్రియ సంఘం అధ్యక్షులు టి.వి. రావు తదితరులు పాల్గొన్నారు. అంచనాలకు మించి సంఘీయులు రావడం పట్ల నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మత్స్యకార కులాల ప్రతినిధులు సుమారు 2000 మంది పైగా హాజరయ్యారు.

## బుడమేరు వరదతో దెబ్బతిన్న ప్రజలకు అమరావతి జేఏసీ సేవలు మరువలేనివి

### రాజధాని ప్రాంతంలో రైతులకు న్యాయం చేయాలి

### అమరావతి ఐక్య కార్యాచరణ సమితి అధ్యక్షులు మాదల శ్రీనివాస్



**గుంటూరు, సెప్టెంబర్ 22 (ఆంధ్రపత్రిక) :** గుంటూరులో అమరావతి ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో జరిగిన మీడియా సమావేశంలో అమరావతి రాజధాని ఐక్య కార్యాచరణ సమితి అధ్యక్షులు మాదల శ్రీనివాసు మాట్లాడుతూ ఇటీవల బుడమేరు వరదతో దెబ్బతిన్న ప్రజలకు అమరావతి జేఏసీ సేవలు మరువలేనివి అని కూటమి ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో అమరావతి రాజధాని రైతులకు బకాయిలు చెల్లించడం సంతోషం అమరావతి కౌలు రైతులు, రైతు బకాయిలపై ముఖ్యమంత్రి, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణను కలసిన వెంటనే 90 శాతం నిధులు విడుదల చేశారు. న్యాయపరమైన చిక్కుల నుండి రైతులకు ఉపశమనం కలిగించాలి అని ఎసైన్డ్ భూముల రైతులు సమస్యలపై ఏపీ ప్రభుత్వం ఆలోచించి న్యాయం చేయాలని కోరారు. అమరావతి త్రాగునీటి, భూగర్భ డ్రైనేజీ నిర్మాణాలపై శాశ్వత పరిష్కారం దిశగా పనిచేయాలని సూచించారు. అమరావతి జీవధార కొండవీటి వాగు పునరుజ్జీవ ప్రాజెక్ట్ నిర్మాణం ద్వారా అమరావతి పరిసర ప్రాంతాలకు త్రాగు ,సాగు నీటి అవసరాలు తీర్చాలా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. సుప్రీంకోర్టు, హైకోర్టులో అమరావతి రాజధానిపై కేసులు పెండింగ్ లో ఉన్నాయి కోర్టులో ఉన్న కేసులను విత్ డ్రా చేసుకోవాలి. అమరావతి రాజధాని విషయంపై కోర్టులో పిటీషన్ లపై అనుకూలంగా చర్యలు తీసుకోవాలని, అధికారులు గత ప్రభుత్వం నీడలనుంచి మారాలని లేనిపక్షంలో అమరావతి అభివృద్ధి కుంటుపడుతుందని హితవుపలికారు. రెవెన్యూ అధికారులు ముఖ్యంగా తమ తీరు మార్చుకోవాలని సూచించారు. మౌలిక సదుపాయాలు ఇతర అంశాల కల్పన పై నిర్దిష్ట కాల పరిమితిని ప్రకటించాలి. అమరావతిలో సీఆర్డీఏ కోసం భవన నిర్మాణం టీడీపీ హయాంలో పూర్తి చేసి సిద్ధంగా ఉందని దసరా పండగ లోపు దానిలోకి కార్యాలయం మార్చాలని అన్నారు. నవంబర్లో అమరావతి ఉద్యమంలో సహకరించిన వారికి అమరావతి జేఏసీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా సన్మానం చేయాలని నిర్ణయించింది. ల్యాండ్ పూలింగ్ లో రైతులు ప్రభుత్వానికి స్వాధీనం చేసిన భూముల్లో అక్రమణలు, నిర్మాణాలు తొలగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. తిరుపతి వెంకన్న లడ్డు తయారీలో జంతువుల కొవ్వు పదార్థాలు కలిగిన నెయ్యి వాడటం దారుణం హిందూ దేవాలయాల పై ప్రభుత్వ అధికారులు పెత్తనం ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. తిరుమల తిరుపతి లడ్డు ప్రసాదం పవిత్రమైందిగా విశ్వాసంతో హిందువులు వుంటారన్నది నిజం. హిందూ ఆలయాలపై హిందూ విశ్వాసులకు మాత్రమే చైర్మన్ గా నియమించాలని సూచించారు. హిందూ సనాతన ధర్మం పేరుతో ప్రభుత్వం నూతనంగా బోర్డ్ ఏర్పాటు చేసి వ్యవస్థను గాడిలో పెట్టాలని కోరారు. ఐక్య కార్యాచరణ సమితి సభ్యులు కళ్ళం రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ అమరావతి ఉద్యంలో గత ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు ముఖ్యమంత్రి దృష్టి పెట్టి పరిష్కరించాలని కోరారు. అమరావతి రాజధానిలో అక్రమ కట్టడాలపై దృష్టి పెట్టి చర్యలు చేపట్టాలి ఇప్పుడు రాజధాని అమరావతి నిర్మాణం కోసం అవసరమైన భూమి రైతుల నుంచి సమీకరించడం పై ఉన్న అనుమానాలను నివృత్తి చేసి తీసుకోవాలని సూచించారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో ఎసైన్డ్ భూములపై సిట్ విచారణ పేరుతో కౌలు ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులు పెట్టారు. జీవో ఎంఎస్ 41పై ముఖ్యమంత్రి అసెంబ్లీలో తీర్మానం చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు. సీఆర్డీఏ నియమాలను అనుగుణంగా డైనమిక్ ప్లాట్స్ అలాట్ చేయాలని, అక్రమంగా భూములు ఆక్రమించిన వారిపై, నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రాజధాని అభివృద్ధి పై రైతులతో,అమరావతి జేఏసీ సభ్యులతో ప్రత్యేక సమీక్షలు నిర్వహించి పనులు ప్రారంభిచాలని కోరారు.

# మీరైనా పట్టించుకోండి కలెక్టర్ గారు!

## జనవాసాల నడుమే డంపింగ్ యార్డు
## చెత్తా చెదారాన్ని తొలగించని పంచాయితీ కార్యదర్శి
## ఎస్సీ కాలనీని వెంటాడుతున్న దుర్గంధం దోమలు



**వేపాడ, సెప్టెంబర్, 22 (ఆంధ్రపత్రిక) :** మండలంలోని బానాది గ్రామంలో ఎస్సీ కాలనీ వద్ద గల డంపింగ్ యార్డుకు సంబంధించి పంచాయతీ కార్యదర్శి మూర్తి ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో దుర్గంధం వెదజల్లడమే కాకుండా దోమల బెడద ఎక్కువై ఎస్సీ కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.జనవాసాల నడుమే డంపింగ్ యార్డు మాదిరిగా చెత్తా చెదారాన్ని పెద్ద,పెద్ద కుట్టలుగా వేసి వేరేచోటకు తరలించక పోవడం, ఎస్సీ కాలనీ వెనుకభాగాన ఉన్న చెరువు గట్టు సీసీ రోడ్డు పైనే మల మూత్ర విసర్జన జరగడం వల్ల ఎస్సీలు తరచూ అనారోగ్యం పాలవుతున్నారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలు జరుగుతున్నప్పటికీ కనీసం పారిశుధ్యం పనులపై గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడం పట్ల సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి.గ్రామ స్థాయిలో ఉన్న పంచాయితీ కార్యదర్శి గాని,మండల స్థాయిలో ఉన్న మండల పంచాయితీ విస్తరణ అధికారి గాని, ఎంపిడిఓ పట్నాయక్ గాని మండల ప్రత్యేక అధికారి లక్ష్మీ నారాయణ గాని ఎందుకు పట్టించుకోవడం లేదో ఎవరికీ అర్థం కావడం లేదు. వీరి సంగతి పక్కన పెడితే జిల్లా కలెక్టర్ గారైనా పట్టించుకుంటే పారిశుధ్యం మెరుగుపడి ప్రజలు కూడా ఆరోగ్యవంతులుగా ఉంటారు.నెల నెలా ప్రభుత్వం నుంచి జీతాలు తీసుకుంటున్న అదికారులు ప్రజారోగ్యాన్ని పట్టించుకోకపోతే స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాల పేరిట సమావేశాలు,గ్రామాల్లో అధికారుల సందర్శనలు ఎందుకో అర్థం కావడం లేదని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఏడు గ్రామాల్లో వైభవంగా పశువుల పండగ
### గుడుల వద్ద బారులు తీరిన భక్తులు పశువులు
### ఆనవాయితీ ప్రకారం ఖర్చులు భరించిన దబ్బిరాజుపేట సర్పంచ్



**వేపాడ, సెప్టెంబర్, 22 (ఆంధ్రపత్రిక) :** మండలంలోని ఏడు గ్రామాల్లో పశువుల పండగలను ఆదివారం వేడుకగా జరిపారు. మండల కేంద్రం వేపాడ, వల్లంపూడి, దబ్బిరాజుపేట, ఆకులసీతంపేట, జగ్గయ్యపేట,జాకేరు,రాయుడుపేట తదితర గ్రామాలలో పశువుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా పండగ మహోత్సవంలను ఘనంగా నిర్వహించారు.ఆయా గ్రామాల్లోని పెద్దలు అమ్మవార్లను వెంటబెట్టుకొని పసలమ్మ గుడులు వద్దకు పశువులను చేర్చి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.దబ్బిరాజుపేట గ్రామంలో ఆనవాయితీ ప్రకారం గ్రామ సర్పంచ్ దండుపాటి ముత్యాలమ్మ పండగ ఖర్చులు భరించగా గ్రామ పెద్దలు వైసీపీ జిల్లా యూత్ జనరల్ సెక్రటరీ దండుపాటి సత్తిబాబు,జొన్నపల్లి రమణ,ఏడువాక దేముడు, చామంతుల గంగాధర్ తదితరుల సారధ్యంలో డప్పు వాయిద్యాలతో గ్రామంలోని భక్తులు అధిక సంఖ్యలో ఊరేగింపుగా తరలివచ్చి అమ్మవారికి పూజలు నిర్వహించారు.అలాగే ఆయా గ్రామాల్లో రైతులు చుట్టాలు బందువులు,ఆడపడుచులు,అల్లుళ్లను పిలుచుకొని అమ్మవారికి మొక్కుబడులు చెల్లించుకొని పిండివంటలు తయారు చేసుకొని ఆనందంగా గడిపారు.

### మాట ఇచ్చి నిలబెట్టుకుంటున్న
## "మంచి ప్రభుత్వం ఇది"



**కె.కోటపాడు, సెప్టెంబర్ 22 (ఆంధ్రపత్రిక) :** మాట ఇచ్చి నెరవేర్చుతున్న ఇది మంచి ప్రభుత్వం అని మండల టీడీపీ నాయకులు, మాజీ సర్పంచ్ దోకల లక్ష్మీనరసింహమూర్తి అన్నారు. 100రోజుల కూటమి పాలనలో అమలు చేసిన వంద అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంను ఆదివారం కె.కోటపాడులో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అయన మాట్లాడుతూ మాడుగుల ఎమ్మెల్యే,రాష్ట్ర మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి మార్గదర్శకంలో కె.కోటపాడు అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఇప్పటి వరకూ ప్రభుత్వం చేసిన పనులను ఈ సందర్భంగా ఆయన గ్రామంలో పలువురుకు వివరించారు. కె.కోటపాడులో సీసీరోడ్లు, వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు రూ.70 లక్షల రూపాయల నిధులను ఎమ్మెల్యే బండారు మంజూరు చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వి.ప్రసాద్, సచివాలయం సిబ్బంది, నాయకులు గండిబోయిన అప్పారావు, శ్రీను, రాజు, సమ్మెంగ అర్జున, నాయుడు, గండిబోయిన శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ స్వచ్ఛ గ్రామానికై కృషిచేయాలి



**కె.కోటపాడు, సెప్టెంబర్ 22 (ఆంధ్రపత్రిక) :** మండలంలోని కె.సంతపాలెం సచివాలయం పరిధిలో ఆదివారం నిర్వహించిన "స్వచ్ఛత హి సేవ", "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమాల్లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్.అప్పలరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన స్వచ్ఛత హి సేవ గురించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వచ్ఛ గ్రామం సాధనకు తమ వంతు బాధ్యత నిర్వర్తించాలన్నారు.అలాగే "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఈ నెల 20నాటికి 100 రోజుల పాలనలో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఎంపీడీఓ అప్పలరాజు ఇంటింటా ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమాల్లో సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బండి ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న వైస్ చైర్మన్ కొత్తపల్లి నాని



**మొగల్తూరు సెప్టెంబర్ 22 (ఆంధ్రపత్రిక) :** పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారిని నరసాపురం మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్తపల్లి భుజంగ రాయుడు (నాని) ఆదివారం ఉదయం దర్శించుకున్నారు. ముత్యాలమ్మ వారికి ఆయన ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈయన వెంట లక్కు బాలాజీ, దొంగ స్వామి తదితరులు ఉన్నారు.

## మలిపూడి వారి మెరకలో ఘనంగా ముగిసిన వినాయక చవితి వేడుకలు



**మొగల్తూరు సెప్టెంబర్ 22 (ఆంధ్రపత్రిక) :** పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం కె.పి.పాలెం సౌత్ గ్రామం మలీపూడి వారి మెరక నందు వేంచేసియున్న శ్రీ వరసిద్ధి వినాయక ఆలయం నందు వినాయక చవితి నవరాత్రి మహోత్సవాలు అత్యంత ఘనముగా ముగిశాయి. ముగింపు సందర్భంగా ఆదివారం ఉదయం శ్రీ వినాయక ఆలయం నందు భారీ అన్నసంతర్పణ కార్యక్రమం వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు గన్నా బత్తుల అర్జున్ రావు, మల్లిపూడి వీర వెంకట సత్యనారాయణ, మలీపూడి బాలకృష్ణ, గుమ్మల్ల బుజ్జి, కొటికలపూడి మూలా స్వామి, ఉంగరాల వెంకటేశ్వరరావు, గుమ్మల్ల శేషగిరి, అడ్డాల తులసిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామం నలుమూలల నుండి భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదమును స్వీకరించారు. కమిటీ సభ్యులు భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన పర్యవేక్షణ నిర్వహించారు. అనంతరం సాయంత్రం 6 గంటలకు కే.పీ.పాలెం నార్త్ గ్రామానికి చెందిన శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర భక్త సమాజం నిర్వహకుడు జవాది కృష్ణ ఆధ్వర్యంలో బృందం సభ్యులు నిర్వహించిన భక్తి గీతాలు పలువురు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

## అడపవలసలో ఘనంగా సిపిఎం పార్టీ శాఖ మహాసభ



**దుంబ్రిగూడ సెప్టెంబర్ 22 (ఆంధ్రపత్రిక) :** మండలం పరిధిగల సాగర పంచాయితీ అడపవలస గ్రామంలో సిపిఎం శాఖ మహాసభ ఘనంగా పార్టీ నాయకులు నిర్వహించారు..మండల సభ్యుడు టీ. సూర్యనారాయణ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది ముందుగా పార్టీ జెండా ఆవిష్కరణ అనంతరం కామ్రేడ్.సీతారాం ఏచూరి చిత్రపటాన్ని పూల్ల మాల్లతో నివ్వా ళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు.వి. ఉమ మహేశ్వరరావు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలోకనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని.పెంచిన అధిక ధరలు నియంత్రణ చేయాలి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటలు గిట్టుబాటు ధరలు కల్పించి పివిటిజి లకుఅంత్యోదయ కార్డులు మంజూరు చేయాలి.కూటమి ప్రభుత్వానికి కోరారు.శాఖ పరిధిలో నెలకొన్న సమస్యలతో కూడిన తీర్మానాలు ప్రవేశ పెట్టారు.నూతన శాఖ కార్యదర్శిగా తామర్ల. నూకరాజును శాఖ సభ్యులుఏ క్యగ్రీవంగ ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్. పోతూ రాజుపి.సత్యనారాయణ. చెడ్డ.మంజులతమార్ల.పూర్ణిమ. టి.పాపారావు.వి.నూకరాజు. చెడ్డ.రామూర్తి.ె ి.రాజేష్.వి.సురేష్ కుమార్ చెడ్డ.రాఘునాథ్. జి.రామన్న. తదితరులు పాల్గొన్నారు.

## "ఈ-శ్రమ్ కార్డ్" ఉంటే కేంద్రప్రభుత్వ సాయంవస్తుంది



**కె.కోటపాడు/చోడవరం, సెప్టెంబర్ 22 (ఆంధ్రపత్రిక):** "ఈ-శ్రమ్" కార్డ్ కలిగిఉన్న అన్నిరంగాల కార్మికులలో ఎవరై నా 2022వ సంవత్సరం మార్చి నెల 31వ తేదీలోగా ప్రమాదంలో మరణించినట్లయితే వారి వివరాలు తెలియచేస్తే కేంద్ర ప్రభుత్వం సాయంగా రెండు లక్షల రూపాయలను మృతుని కు టుంబ సభ్యులు ఖాతాలోకి జమ చేస్తుందని చోడవరం అస్సిస్టెంట్ లేబర్ ఆఫీసర్ (ఎ.ఎల్.ఒ.) పి.సూర్య నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. చోడవరం లేబర్ ఆఫీస్ పరిధి చోడవరం, సబ్బవరం, కె.కోటపాడు, దేవరాపల్లి, వి.మాడుగుల, చీడికాడ, బుచ్చయ్యపేట, రావికమతం మండలాల్లో మృతిచెం దిన కార్మికుల వివరాలు ఈ ఏడాది డిసెంబరు 31లోగా చోడవరం లేబర్ ఆఫీస్ లో తెలియచేయా లన్నారు. "ఈ-శ్రమ్" కార్డ్ కావాలనుకున్న వారు సమీపంలో మీ సేవాకేంద్రం లేదా సచివాలయంలో వివరాలు నమోదు చేసుకోవచ్చని ఆయన తెలిపారు.ఇంకా పూర్తివివరాలు కోసం కార్యాలయంలో పని వేళల్లో సంప్రదించ వచ్చని చోడవరం ఎ.ఎల్.ఒ.సూర్య నారాయణ ఆ ప్రకటనలో తెలిపారు.

### కూటమి ప్రభుత్వం ద్వారా
## ప్రజలకు మంచి పరిపాలన
### ఎమ్మెల్యే నాయకర్



**మొగల్తూరు సెప్టెంబర్ 22 (ఆంధ్రపత్రిక) :** కూటమి ప్రభుత్వంలో మంచి పరిపాలన ప్రజలకు అందించాలని లక్ష్యంతో మన ప్రభుత్వం ముందుకు సాగుతుందని నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. ఆదివారం సాయంత్రం మొగల్తూరు మండలం పేరుపాలెం నార్త్ గ్రామంలో సర్పంచ్ పేరుపాలెం వెంకన్న అధ్యక్షతన జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ ప్రాంతానికి చెందిన సమస్యలను తగిన ప్రాధాన్యతతో అభివృద్ధి పరిచేందుకు తమ శక్తివంతంగా లేకుండా కృషి చేస్తానని తెలిపారు. త్వరలో నరసాపురం నుండి వయా సీతారాంపురం పేరుపాలెం ముత్యాలపల్లి గ్రామాల మీదుగా మచిలీపట్నం ఆర్టీసీ బస్సు సర్వీసులు నడిచే విధంగా కృషి చేస్తున్నట్లు నాయకర్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంయుక్త సహకారంతో ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోంది అనడానికి 100 రోజుల చేపట్టిన అభివృద్ధి పనులు ఇందుకు నిదర్శనమని ఆయన అభివర్ణించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ద్వారా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు తమ శక్తి వంచన లేకుండా పనిచేస్తున్న ప్రభుత్వమని ఆయన తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమానికి హాజరు కాలేని డ్వాక్రా గ్రూపు సభ్యుల పైన సంబంధిత అధికారుల పైన ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ధ్వజమెత్తారు. హాజరుకాలేని అధికారులపై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తానని ఆయన హెచ్చరించారు. తొలుతగా పేరుపాలెం నార్త్ గ్రామ సర్పంచ్ పేరుపాలెం వెంకన్న ఎమ్మెల్యే బొమ్మిడి నాయకరుకు పూలదండ వేసి ఘన స్వాగతం పలికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఇన్చార్జి పొత్తూరి రామరాజు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొవ్వలి రామ్మోహన్ నాయుడు, మండల టిడిపి అధ్యక్షుడు గుబ్బల వీర వెంకట నాగరాజు. బిజెపి స్వచ్ఛ భారత్ కన్వీనర్ మామిడిశెట్టి నరసింహారావు, ఉప సర్పంచ్ చల్లా సత్యనారాయణ(రామరాజు) పంచాయతీ పాలకవర్గ సభ్యులు, మొగల్తూరు మండల ఈవోపీఆర్డి. మేడిద నవీన్ కిరణ్, మొగల్తూరు మండల ఇంచార్జ్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ ముచ్చర్ల నిరంజన్ కృష్ణ, గ్రామ కార్యదర్శి దుర్గాప్రసాద్, ఎన్డీఏ కూటమి నాయకులు టిడిపి బిజెపి జనసేన పార్టీలకు చెందిన నాయకులు,కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### మండల స్థాయి క్రీడా పోటీల్లో
## సత్తాచాటిన సోంపురం విద్యార్థులు
### జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన పలువురు విద్యార్థులు



**వేపాడ, సెప్టెంబర్, 22 (ఆంధ్రపత్రిక) :** మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీల్లో సోంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ సత్తాను చాటుకున్నారని ప్రధానోపాధ్యా యులు బి.పి.ఏ రాజు ఆదివారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల పి.డీ గోవిందరాజు ఆధ్వర్యంలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా 68వ మండల స్థాయి ఎంపికల్లో అండర్ 14బాలురు విభాగంలో యోగాలో వై.రోహిత్, డి.చైతన్య, వి.వివేక్,ఆర్.ఎర్రి నాయుడు ఎంపిక కాగా, కోకోలో సీహెచ్.చక్రి,కె.నవీన్ ఎంపికయ్యారన్నారు.కబడ్డీలో హెచ్.ఫణి భూషణ్, ఎన్.అజయ్ ఎంపిక కాగా 200 మీటర్ల రన్నింగ్ లో హెచ్. ఫణి భూషణ్, కె నవీన్ అలాగే 100 మీటర్ల రన్నింగ్ లో ఎన్.గుణశేఖర్ ఎంపికైనట్లు తెలిపారు. అదేవిధంగా బాలికల విభాగంలో యోగాలో డి. కీర్తన,కబడ్డీలో ఎ.మేఘన ఎంపిక కాగా కోకో పోటీల్లో జె.లక్ష్మి,వి.హారిక ఎంపికైనట్లు తెలిపారు. దీనితో వీరు జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనడానికి అర్హత సాధించినట్లు ఆయన తెలిపారు.ఈ మేరకు వీరిని పాఠశాల అధ్యాపకులతో పాటుగా తల్లిదండ్రులు,గ్రామస్తులు తదితరులు అభినందించారు.

## ప్రమాద బాధితునికి అమ్మాజీ ఆర్థిక సాయం



**కె.కోటపాడు, సెప్టెంబర్ 22 (ఆంధ్రపత్రిక) :** ఇటీవల రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడి విశాఖపట్నం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఇక్కడి రెల్లివీధికి చెందిన సిహెచ్.అప్పారావుకు ఆసుపత్రి వైద్యఖర్చులు నిమిత్తం ఐదువేల రూపాయలను కె.కోటపాడుకు చెందిన బి.జె.పి. నాయకురాలు పైల అమ్మాజీ ఆదివారం ఆర్థిక సాయం చేశారు. హాస్పిటల్ ఉన్న బాధితునికి అందచేయాలని ఇటీవల తెలుగుదేశం పార్టీలో చేరిన రెల్లివీధికి చెందిన నాయకుడు వడ్డాది కోటేశ్వర రావుకు, సర్పంచ్ యర్రంశెట్టి భవానీ భర్త గురయ్యకు నగదును అమ్మాజీ అందచేశారు. బాధల్లో ఉన్న అప్పారావు కు ఆర్థిక సాయం అందించిన అమ్మాజీకి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

### ఈ ఏడాది అఖరుకు
## ఇళ్లనిర్మాణం పూర్తికావాలి
### - హౌసింగ్ ఏఈ డి.టి.నాయుడు



**కె.కోటపాడు, సెప్టెంబర్ 22 (ఆంధ్రపత్రిక) :** ఈ ఏడాది డిసెంబర్ ఆఖరునాటికి లబ్ధిదారులందరూ ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని, లేదంటే నిధులు వెనక్కి వెళ్ళిపో తాయని దీనిపై లబ్ధిదారులను చైతన్య పరచడానికి "మన ఇల్లు-మన గౌరవం" పేరిట ఈ నెల 28వ తేదీన ప్రత్యేక సద స్సులు నిర్వహించనున్నట్లు హౌసింగ్ కార్పొ రేషన్ స్థానిక అస్సిస్టెంట్ ఇంజనీర్ డి.టి. నాయుడు చెప్పారు. ప్రధాన మంత్రి అవాస్ యోజన్ అర్బన్, గ్రామీణ్ పథకంలో 2021-2022 సంవత్సరంలో లే అవుట్లలో 547మంది లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు కాగా పూర్తిచేసిన 267 ఇల్లులకు బిల్లులు చెల్లింపులు అయ్యాయన్నా రు.187 ఇళ్లు బేస్మెంట్, రూఫ్, స్లాబ్ దశల్లో నిర్మాణంలో ఉన్నాయన్నా రు.93ఇళ్ళ నిర్మాణం ఇంకా ప్రారంభం కాలేదన్నారు.1,538 మంది లబ్ధిదారులకు స్వంత స్థలాలలో ఇళ్లు మంజూరు కాగా 512 మంది ఇళ్లు నిర్మించుకోగా బిల్లులు చెల్లింపులు జరిగాయన్నారు. బేస్మెంట్, స్లాబ్ దశల్లో 89 ఇల్లు నిర్మాణంలో ఉన్నాయని, 837ఇళ్లు ఇంకా నిర్మాణం ప్రారంభం కాలేదని తెలిపారు.వీరంతా ఈ సంవత్సరం డిసెంబర్ నెలనాటికి ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలని ఏఈ నాయుడు కోరారు.

## వి.అర్.ఎ.లకు విఅర్ఒలుగా ప్రమోషన్లు ఇవ్వాలి



**కె.కోటపాడు, సెప్టెంబర్ 22 (ఆంధ్రపత్రిక) :** ఇంటర్మీడియట్ చదువు కున్న వీఆర్ఏలకు సి.సి.ఎల్. సర్కిల్ ప్రకారంగా వీఆర్వోలుగా పదోన్నతి కల్పించాలని డి.ఆర్.ఒ. దయానిధికి శనివారం వినతి పత్రం అందచేశామని ఏపీ గ్రామ సేవకుల సంఘం జిల్లా అధ్యక్షుడు కె.రవికుమార్ తెలిపారు. ఐదేళ్ల అనుభవం, ఇంటర్మీడియట్ అర్హత కలిగిన వీఆర్ఏలకు జిల్లాలో ఖాళీగా ఉన్న వి.ఆర్.ఒ.పోస్టుల్లో ప్రమోషన్లతో భర్తీ చేయాలని కోరామన్నారు. అలాగే ఖాళీగా ఉన్న అటెండర్, నైట్ వాచ్మెన్ పోస్టులను కూడా వీఆర్ఏలతో భర్తీ చేయాలని డిఆర్ఒకు అందచేసిన వినతి పత్రంలో కోరామన్నారు. డిఆర్ఒ దయానిధి సానుకూలంగా స్పందించారన్నారు. డిఆర్ఒ గూగుల్ షీట్ ద్వారా ప్రతి తహశీల్దార్ కార్యాలయానికి మెయిల్ పంపిస్తామని ఏఓ శ్రీనివాస్ హామీ ఇచ్చారని చెప్పారు.వినతి పత్రం అందించిన తనతో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్, జిల్లా కోశాధికారి సంతోష్ కుమార్, అనకాపల్లి డివిజన్ అధ్యక్షుడు టి.సింహాచలం, ఎన్.పోలీసు, అర్జున్, శంకర్, కుమారస్వామి వెంకటరమణ, నాతవరం మండలం వీఆర్ఏలు, కశింకోట మండల అధ్యక్షుడు లోవరాజు తదితరులు ఉన్నారని రవికుమార్ తెలిపారు.







గుంటూరు జిల్లా నంబూరులోని శ్రీ దశావతార వేంకటేశ్వర స్వామి వారి దివ్యక్షేత్రంలో ప్రాయశ్చిత్త దీక్షకు శ్రీకారం చూట్టిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

## తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలకి

## ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆహ్వానం

**తిరుమల, సెప్టెంబర్ 22 (ఆంధ్రపత్రిక) :** తిరుమలలో అక్టోబర్ 4 నుండి 12వ తేదీ వరకు జరిగే శ్రీవారి బ్రహ్మోత్సవాలకు విచ్చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును టీటీడీ ఇఓ జె. శ్యామలరావు, అదనపు ఇఓ సిహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి ఆహ్వానించారు. ఆదివారం ఉదయం ఉండ వల్లిలోని ముఖ్యమంత్రి నివాసానికి వచ్చిన టీటీడీ ఇఓ, అదనపు ఇఓ ఆయనకు బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందించారు. ఈ సందర్భంగా శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులలో ఒకరైన వేణుగోపాల దీక్షితులు, వేద పండితులు ముఖ్యమంత్రికి వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం ఆయనకు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందించారు.





ఒంగోలు లోని ఆస్టోనా ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర అధ్యక్షులు దాయనేని ధర్మరావు అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ టూ వీలర్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు, నగర మేయర్ గంగాధ సుజాత మరియు తదితర ఉద్యోగస్తులు, డీలర్లు మరియు పలువురు బైక్ మెకానిక్కులు, నాయకులు, ఉద్యోగస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెంలో మాజీ మంత్రి స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు గారి 17వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావ, యువ నాయకులు దామచర్ల సత్య, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోల బాల వీరాంజనేయ స్వామి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, యర్రగొండపాలెం ఇంచార్జి గూడూరి ఏరిక్షన్ బాబు, నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలు, దర్శి ఇంచార్జి డా.గొట్టిపాటి లక్ష్మి, కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు, మాజీ శాసనసభ్యులు పోతుల రామారావు, నూకసాని బాలాజీ, బీజేపీ నాయకులు శివా రెడ్డి, యోగయ్య యాదవ్, హర్షిని విద్యా సంస్థల చైర్మన్ గోరంట్ల రవి కుమార్, డా.కడియాల లలిత్ సాగర్, పాపా రావు, డా. కందుల గౌతమ్ రెడ్డి మరియు తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



టంగుటూరు మండలం మర్లపాడులో మాజీ మంత్రి స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు గారి 17వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని నందమూరి తారకరామారావు మరియు దామచర్ల ఆంజనేయులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి తదితరులు

# సాగునీటి ప్రాజెక్టులకు పూర్వ వైభవం తీసుకుని వస్తాం

## రాయలసీమ అభివృద్ధికి కృషి చేస్తాం - రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

**నందికొట్కూరు, సెప్టెంబర్ 22, (ఆంధ్రపత్రిక) ;** రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు పూర్వ వైభవం తీసుకుని వచ్చి, రాయలసీమకు సమృద్ధిగా నీళు ్ళ అందించి సస్యశ్యామలం చేస్తామని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి రామానాయుడు అన్నారు, ఆదివారం నందికొట్కూరు మండల పరిధిలోని మల్యాల గ్రామంలోని అందరిని సుజల స్రవంతి ప్రాజెక్టును సందర్శించి కృష్ణమ్మకు జల హారతి ఇచ్చారు, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయ సూర్య మంత్రిని పూల మాలలతో ఆహ్వానించారు, ఈ సందర్భంగాప్రాజెక్టు వివరాలను, పంపింగు స్టేషను, ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్టీఆర్, చంద్రబాబు హయాంలోనే, సాగునీటి ప్రాజెక్టుల పురోగతి కోసం కోట్లాది రూపాయల నిధులను కేటాయించి, రాయలసీమ జిల్లాలకు త్రాగు సాగునీరు అందించామన్నారు, వైయస్సార్ ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టులకు ప్రత్యేకంగా నిధులను కేటాయించకపోవడంతో పాటు ప్రాజెక్టులకు కేటాయించిన నిధులను కూడా పక్కదారి పట్టించారన్నారు, హంద్రీనీవాసుజల స్రవంతి ప్రాజెక్టు ద్వారా ప్రతి ఏడాది కృష్ణ మిగులు జలాలను 50 టీఎంసీలు వాడుకునే అవకాశం ఉన్నప్పటికీ కేవలం 20 టీఎంసీలు మాత్రమే రాయలసీమ జిల్లాలకు నీటి విడుదల చేయడం ద్వారా సాగు తాగు నీటి సమస్యలు ఏర్పడ్డాయి అన్నారు, ప్రధాన కాలువకు సామర్థ్యాన్ని పెంచి నీటి విడుదల చేసుకునే అవకాశం ఉందన్నారు, గత ప్రభుత్వం అవేమీ పట్టించుకోకపోవడంతో రాయలసీమ కరువు సీమగా మారిందన్నారు, హంద్రీనీవా ప్రధాన కాలువ త్వరలోనే,విస్తరించి కాలువ సామర్థ్యాన్ని పెంచి పూర్తిస్థాయి నీటిని వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు, దీంతో రాయలసీమ జిల్లాలకు కృష్ణా జలాల తో, తాగు సాగునీటి ఇబ్బందులు తొలగిపోతాయన్నారు, అందుకోసమే నాలుగు రోజులపాటు రాయలసీమ లోని ప్రాజెక్టులను సందర్శిస్తున్నానని ఆయన తెలిపారు, హంద్రీనీవా ప్రాజెక్టు నుంచి రోజుకు 3950 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాల్సి ఉండగా ప్రధాన కాలువ సామర్థ్యం లేకపోవడంతో కేవలం 1900 క్యూసెక్కులుమాత్రమే నీటిని విడుదలచేసుకుంటున్నామన్నారు, ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టి,ప్రజలకు సమృద్ధిగా సాగునీరు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఆయన తెలిపారు,ఈ కార్యక్రమంలో జల వనరుల శాఖఅధికారులు, టిడిపి నాయకులు సురేంద్ర నాథ్ రెడ్డి, మాజీ ఎంపీపీ వీరం ప్రసాద్ రెడ్డి, టిడిపి నాయకులు, రైతులు పాల్గొన్నారు,



## 'దేవర' చిత్రం ప్రీ రిలీజ్

# ఈవెంట్ రద్దు



జూ.ఎన్టీఆర్ హీరోగా నటించిన 'దేవర' చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్ రద్దు చేశారు. అభిమానులు భారీగా హాజరు కావడం, అందరినీ లోపలికి అనుమతించకపోవడంతో ఉద్రిక్తత నెలకొంది. అభిమానుల తాకిడికి హోటల్ అద్దాలు, ఫర్నిచర్ ధ్వంసం అయ్యాయి. పోలీసులు కూడా కంట్రోల్ చేయలేని పరిస్థితిలో ఈవెంట్‌ను క్యాన్సిల్ చేశారు.తారక్, జాన్వీకపూర్ జంటగా కొరటాల శివ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం ఈ నెల 27న విడుదల కానుంది. నోవోటెల్ వేదికగా ఆదివారం ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించేందుకు భారీ ఎత్తున సిద్ధం చేశారు. అయితే నోవాటెల్ ఆడిటోరియమ్ కెపాసిటీని మించి అభిమానులు వేదికకు చేరుకోవడం, ఈవెంట్‌కు హాజరయ్యేందుకు ప్రయత్నించడంతో తోపులాటతో నోవాలెట్ హోటల్ అద్దాలు ధ్వంసం అయ్యాయి. ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న నోవోటెల్ యాజమాన్యం ఈవెంట్ నిర్వహించడానికి కష్టంగా ఉందంటూ వెనక్కి తగ్గింది. తాము ఈవెంట్ చేయలేమని చివరి నిమిషంలో నోవోటెల్ యాజమాన్యం చేతులెత్తేసింది. హీరో తారక్ ఈవెంట్‌కు వచ్చి ఐదు, పది నిమిషాలు మాట్లాడి వెళ్లిపోతారని ఈవెంట్ ఆర్గనైజర్స్ నోవాటెల్ దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. కంట్రోల్ చేయలేనంత క్రౌడ్ ఉండడంతో హీరో వస్తే అసలు కంట్రోల్ చేయలేం అని హోటల్ సిబ్బంది నిర్మోహమాటంగా చెప్పారు. పోలీసులు రంగంలోకి దిగి పరిస్థితిని కంట్రోల్ చేసే ప్రయత్నం చేశారు. అభిమానుల తాకిడిని కంట్రోల్ చేయడానికి ఈవెంట్ క్యాన్సిల్ చేస్తామని హెచ్చరించినా ఫలితం లేకపోయింది. దీంతో ఇప్పుడు ఈవెంట్‌ను క్యాన్సిల్ చేశారు.



ఆదివారం విజయవాడలో జరిగిన విలేకరుల సమావేశంలో నగర పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్ బాబు రికవరీ సెల్ ఫోన్లను యజమానులకు అందజేశారు.
ఆంధ్రపత్రిక ఫోటోలు: సి. హెచ్.విజయభాస్కర్



ఆదివారం తాడేపల్లిలో జగన్ ఇంటిని ముట్టడించేందుకు బీజేవైయం నేతలు యత్నం, అడ్డుకున్న పోలీసులు.

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh,
and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com